ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

20-8-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 200 పేజీలు: 10+4 వెల: 6.50

6వేల విద్యార్థి వీసాలు రద్దు!

మరో 15 యేళ్లలో చంద్రునిపైకి భారత్ వ్యోమగాములు 5

చంద్రబాబు, కెసిఆర్, జగన్, పవన్, ఎంఐఎంలను కోరుతున్నా..

## తెలుగు ఉపరాష్ట్రపతిని గెలిపిద్దాం



మంగళవారం హైదరాబాద్‌లో మీడియాతో సిఎం రేవంత్. చిత్రంలో డి.సిఎం భట్టి, మంత్రులు పొంగులేటి, ఉత్తమ్‌కుమార్, పిసిసి చీఫ్‌మహేష్ కుమార్‌గౌడ్ తదితరులు

### పివి తర్వాత తెలుగువారికి కీలక పదవి అవకాశం

ఆత్మప్రబోధానుసారం ఓటు వేయాలని ఎంపీలకు పిలుపు

రాజకీయాలకు అతీతంగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలి

మంత్రులతో కలిసి మీడియాతో సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు19:** "చంద్రబాబు, కేసీఆర్, జగన్, పవన్ కల్యాణ్‌లకు విజ్ఞప్తి చేస్తున్నా. ఉప రాష్ట్ర పతి ఎన్నికల్లో తెలుగు వాడిని గెలిపించుకుందాం"అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పీవీ నరసింహారావు తర్వాత తెలుగు వ్యక్తిని కీలక పదవిలో కూర్చోబెట్టే అవకాశం వచ్చిందని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు...ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరారు. మంగళవారం సాయంత్రం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మంత్రులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీయే దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒకవైపు, రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరోవైపు ఉందని ఆయన అన్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటిపైకి వచ్చి ఇండియా కూటమి అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. టీడీపీ, వైసీపీ, బీఆర్ఎస్, మజ్లిస్ సహా అన్ని పార్టీలు జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన నేతలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఆనాడు ప్రధానమంత్రి పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ మద్దతు ఇచ్చారని గుర్తుచేశారు. నంద్యాల ఉప ఎన్నికల్లో పీవీపై పోటీ పెట్టకుండా గెలిపించారని తెలిపారు. తెలుగు వ్యక్తి అత్యున్నత స్థానంలో ఉండాలనే భావనతో ఎన్టీఆర్ సహకరించారని తెలిపారు.ఇప్పుడు మరోసారి తెలుగు >>2

కెసిఆర్ నాకు అపాయింట్‌మెంట్ ఇస్తారో లేదో..: సిఎం రేవంత్ 2

విపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి

## జస్టిస్ సుదర్శన్‌రెడ్డి



ప్రకటించిన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే

తెలంగాణ ప్రముఖుడుగా, న్యాయవేత్తగా సుదర్శన్‌రెడ్డి ప్రఖ్యాతి

ఎన్డీయే అభ్యర్థి ఏకగ్రీవ యత్నాలకు గండికొడుతూ బరిలోకి దిగిన విపక్షం

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి జాతీయ స్థాయిలో విపక్ష కూటమి కీలక నిర్ణయం తీసుకుంది. తమ అభ్యర్థిగా సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేరును ఖరారు చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటన చేశారు. ఇందుకు విపక్ష పార్టీలన్నీ మద్దతు తెలిపాయన్నారు. ఎన్డీయే అభ్యర్థి రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగ ఎన్నుకోవాలని అధికార పక్షం విజ్ఞప్తి చేసిన సమయంలోనే విపక్ష పార్టీలు తమ అభ్యర్థిని ప్రకటించాయి. 'దేశంలోని ప్రఖ్యాత న్యాయనిపుణుల్లో బి.సుదర్శన్‌రెడ్డి ఒకరు. ఆంధ్రప్రదేశ్, గువాహటి హైకోర్టులతో పాటు సుప్రీంకోర్టులో సేవలందించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయంపై స్పష్టమైన అవగాహన కలిగిన వ్యక్తి. ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలని ఇండియా కూటమిలోని పార్టీలన్నీ ఓ అభిప్రాయానికి వచ్చి ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నాయి' అని ఖర్గే పేర్కొన్నారు. ప్రతిపక్షాలన్నీ ఒకే పేరును అంగీకరించడం ఎంతోసంతోషంగా ఉందని,ఇదిప్రజాస్వామ్యానికి అతిపెద్ద విజయమన్నారు.

**ఉస్మానియా వర్సిటీ నుంచి..**

జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకులమైలారం. 1946 జూలైలో జన్మించిన ఆయన 1971లో ఉస్మానియా యూనివర్సిటీలో లా పూర్తి చేశారు. తర్వాత అదే యేడాది డిసెంబరు 27న బార్ కౌన్సిల్‌లో నమోదు చేసుకున్నారు. 1995 మే 2న ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005లో గువాహటి హైకోర్టు సిజెగా పనిచేశారు. 2007-11 మధ్య సుప్రీంకోర్టు జడ్జిగాను సేవలందించిన ఆయన.. >>2

అధికారంలోకి రాగానే

## సిఇసిపై చర్యలు



మంగళవారం గయలో ఓ చిన్నారితో రాహుల్

గయ సభలో రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు

ఓట్లచోరీ కోసమే బీహార్ ప్యాకేజీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఓట్ల చోరీ వ్యవహారంలో సిఇసి జ్ఞానేశ్ కుమార్‌తో పాటు, మరో ఇద్దరు ఎన్నికల కమిషనర్లపై కూడా చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. బిహార్‌లో చేపట్టిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో భాగంగా గయాలో నిర్వహించిన సభలో రాహుల్ ప్రసంగిస్తూ ఇసిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల్లో >>2

కానిస్టేబుల్‌ను ఢీకొన్న రాహుల్ గాంధీ కారు 2



మంగళవారం కేంద్ర మంత్రి జెపినడ్డాకు వినతిపత్రం అందజేస్తున్న తెలంగాణ ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్, రేణుకాచౌదరి తదితరులు

## రాష్ట్రానికి త్వరలో 62వేల మె.ట యూరియా

ఎంపీల బృందానికి కేంద్రమంత్రి నడ్డా హామీ

**హైదరాబాద్,ఆగస్టు 19,ప్రభాతవార్త:** తెలంగాణకు త్వరలో 62వేల మె.ట యూరియా విడుదల చేస్తామని కేంద్ర రసాయన ఎరువుల శాఖ మంత్రి జెపి నడ్డా హామి ఇచ్చినట్లు ఎంపి మల్లురవి, చామల కిరణ్‌కుమార్ రెడ్డిలు తెలిపారు. మంగళవారం కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జెపి నడ్డానుకాంగ్రెస్ ఎంపిల ఫోరమ్ చైర్మన్ డాక్టర్ మల్లు రవి ఆధ్వర్యంలో ఎంపిలు మంత్రిని కలిశారు. వారంలో 62 వేల మెట్రిక్ టన్నులు యూరియా రాష్ట్రానికి ఇస్తానని మంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. అందులో తొలివిడుత 14వేల మెట్రిక్ టన్నులు ఇప్పటికే రాష్ట్రానికి పంపినట్లు మంత్రి చెప్పారని మల్లు,చామల వివరించారు. ఒకట్రెండు రోజుల్లో రాష్ట్రానికి 14వేలు మెట్రిక్ టన్నులు >>2



## ఘోష్ నివేదికను కొట్టేయండి

హైకోర్టులో కెసిఆర్, హరీష్ పిటిషన్లు

ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు19:** కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు మంగళవారం హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్లు హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నాయి. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణార్హత లేదని, ఆ కమిషన్ సమర్పించిన నివేదికను కొట్టివేయాలని వారు కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు.

ఈ మేరకు కేసీఆర్, హరీశ్ రావు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని వారు ఆరోపించారు. ప్రభుత్వానికి ఏది కావాలో కమిషన్ నివేదిక ఆ విధంగా ఉందని వారు పేర్కొన్నారు. కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదికకు ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని, అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను స్వీకరిస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు.

## నీటివనరులు జరభద్రం

వరదల్లో ప్రాజెక్టులకు నష్టం రాకుండా గట్టి చర్యలు

చెరువులు, కుంటలు, కట్టల రక్షణకు కృషిచేయండి

అధికారులకు మంత్రి ఉత్తమ్ ఆదేశం

నేడు ఎల్లంపల్లి, శ్రీరాంసాగర్, మిడ్‌మానేరును సందర్శించనున్న మంత్రి



**హైదరాబాద్,ఆగస్టు 19,ప్రభాతవార్త:** భారీ మధ్య చిన్నతరహా ప్రాజెక్టులకు వరదల కారణంగా ఏలాంటి డ్యామేజ్ జరుగకుండా నివారణకు నీటిపారుదలశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ భారీ నుండి అతి భారీ వర్షాలు కురవడంతో పాటు కృష్ణా, గోదావరి నదుల నీటి ప్రవాహం ఉధృతం అవుతున్న దృష్ట్యా నీటిపారుదల శాఖాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు.వరదల ఉధృతికి ఎక్కడైనా గండ్లు పడితే సత్వరం పూడ్చివేత చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున తాజాగా వస్తున్న నీటి ప్రవాహాలతో రాష్ట్రంలోని నీటి ట్యాన్క్ లు అన్ని నింపాలన్నారు. తద్వారా రైతాంగానికి సంవత్సరం పొడవునా నీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా చేయాలన్నారు.తాజాగా సంభవిస్తున్న వర్షాలతో గోదావరి జలాశయాలు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపద్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం రోజున పెద్దపల్లి జిల్లా ఎల్లంపల్లి ప్రాజెక్టు,నిజామాబాద్ జిల్లా శ్రీరాంసాగర్ ప్రాజెక్టుతో పాటుగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మిడ్ మానేరు ప్రాజెక్టులను సందర్శించి సమీక్షించనున్నట్లు ఆయన తెలిపారు.రాష్ట్రంలో తాజాగా కురుస్తున్న వర్షాలతో రోజు రోజుకు పెరుగుతున్న నీటి ప్రవహాల ఉధృతి నేపద్యంలో మంగళవారం సాయంత్రం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖా ఇంజినీరింగ్ విభాగం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి రాహుల్ బొజ్జా,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,సహాయ కార్యదర్శి కే. శ్రీనివాస్, ఇ. ఎన్.సీలు అంజద్ హుస్సేన్,శ్రీనివాస్, రమేష్ బాబులతో పాటు సి.ఇలు ఎస్.ఇలు పాల్గొన్నారు .ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా బేసిన్ లో నీటి ప్రవాహాలు గణనీయమైన స్థాయికి చేరుకున్నాయని,జూరాలలో 2.18 లక్షల క్యూసెక్కులు,నాగార్జున సాగర్‌లో ఔట్ ఫ్లో 3.95 లక్షల క్యూసెక్కులుగా నమోదు అయిందన్నారు.శ్రీశైలం ప్రాజెక్టులో కిందటెడాది ఇదే రోజుకు 192.97 టి.యం.సీలు ఉండగా ఈ సంవత్సరం ఇదే రోజుకు 198.81 టి.యం.సిల నీరు చేరిందన్నారు.నాగార్జునసాగర్ ప్రాజెక్టులోనూ 312.05 టి.యం.సిల నీటి సామర్థ్యనికి గాను ఇప్పటికే 297.15 టి.యం.సీల నీటి నిల్వలు చేరుకున్నాయన్నారు.మరోవైపు తాజా వర్షాలకు గోదావరి బేసిన్ లో కుడా భారీగా నీటి ప్రవహాలు నమోదు అయినట్లు ఆయన వివరించారు.శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో 90.30 టి.యం.సి నీటి సామర్థ్యానికి గాను 73.37 టి.యం.సిల నీరు చేరిందని అదే >>2

నేటి నుంచి సిపిఐ

## రాష్ట్ర మహాసభలు



ప్రారంభించనున్న పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఆగస్టు 19:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు నేటి(బుధవారం) నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 22 వరకు మూడు రోజులపాటు మహాసభలు జరగనున్నాయి. మహాసభలకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్టు ఆహ్వానసంఘం ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు మేడ్చల్ మల్కాజ్ జిల్లా గాజుల రామారంలోని 'కామ్రేడ్ పోట్లూరి నాగేశ్వరరావునగర్'లో బుధవారం నుంచి 22వవరకు జరగనున్నాయి. 'కామ్రేడ్ ఎన్.బాల మల్లేష్' హాల్‌లో ఉదయం11 గంటలకు రాష్ట్ర మహాసభలను సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా ప్రారంభిస్తారు. మహాసభలకు అతిథులుగా సిపిఐ జాతీయ కార్యదర్శులు డాక్టర్.కె.నారాయణ, సయ్యద్ అజీజ్ పాషా, సౌహార్ద ప్రతినిధులుగా సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పాల్గొననున్నారు. ఉదయం 9 గంటలకు జీడిమెట్ల పోలీసు స్టేషన్ నుంచి మహాసభల ప్రాంగణం వరకు 'రెడ్ ఫ్లాగ్ మార్చ్' నిర్వహించనున్నారు. మూడు రోజుల పాటు జరగనున్న మహాసభల్లో 743 మంది ప్రతినిధులతో పాటు సీనియర్ నాయకులు, ప్రత్యేక ఆహ్వానితులతో కలిపి సుమారు 1000 మంది వరకు పాల్గొనున్నారు. బుధవారం మధ్యాహ్నం 3.15 గంటలకు >>2

విద్యుత్ షాక్‌లతో

## కేబుల్ వైర్లు తొలగింపు

మరో ఇద్దరి మృతితో అత్యవసర చర్యలు: డి.సిఎం భట్టి



విద్యుత్‌శాఖపై సమీక్షలో డి.సిఎం భట్టి

**హైదరాబాద్, అగస్టు 19, ప్రభాతవార్త:** విద్యుత్ స్తంభాలపై ప్రాణాంతకంగా మారిన కేబుల్ వైర్లను వెను వెంటనే యుద్ధ ప్రాతిపదికన రాష్ట్రవ్యాప్తంగా తొలగించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంబంధిత అధికారులను ఆదేశించారు. వరుసగా రెండు రోజుల్లో మూడు విద్యుత్ షాక్ ఘటనల్లో 8 మంది మృత్యువాత పడటంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మంగళవారం భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవీయ కోణంలో ఆలోచించి కేబుల్ వైర్లను తొలగించాలని గత సంవత్సర కాలంగా కేబుల్ ఆపరేటర్లకు పలుమార్లు నోటీసులు ఇచ్చి, అందుకు కావలసిన సమయం ఇచ్చినా స్పందించకపోవడంతో ప్రజల ప్రాణానికి ముప్పు ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది >>2

## వరద ముంపులో ముంబయి

భారీ వర్షాలకు 8 మంది మృతి

14 లక్షల ఎకరాల్లోని పంటలు ధ్వంసం

ఆలస్యంగా నడుస్తున్న 250 విమానాలు



మంగళవారం ముంబయి మహానగరంలో వరద బీభత్సం దృశ్యం

**ముంబయి, ఆగస్టు 19:** దేశ ఆర్థిక రాజధాని ముంబైలో మంగళవారం కూడా భారీ వర్షం కొనసాగుతోంది. కుండపోత వర్షానికి నగరం మొత్తం స్తంభించిపోయింది. రోడ్లన్నీ నదులను తలపిస్తున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాల కారణంగా ఎనిమిది మంది మృత్యువాత పడగా, 14 లక్షల ఎకరాల్లోని పంటలు ధ్వంసమయ్యాయి. 350 మిల్లీమీటర్ల వర్షం నమోదు కాగా, ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు రంగంలో 350 మందిని కాపాడి సురక్షితంగా ప్రాంతాలకు తరించాయి. వర్షం కారణంగా పాఠశాలలు, కళాశాలలకు అధికారులు సెలవు ప్రకటించారు. ప్రభుత్వ కార్యాలయాలకు కూడా సెలవు ఇచ్చారు. కొనసాగుతున్న భారీ వర్షం నేపథ్యంలో ప్రైవేటు సంస్థలు కూడా తమ ఉద్యోగులకు ఇంటి నుంచి పనిచేసే అవకాశం కల్పించాలని సూచించారు. ఆర్థిక రాజధానిలో నిరంతరాయంగా కొనసాగుతున్న కుండపోత వర్షంతో జనజీవనం స్తంభించిపోయింది. విమాన రాకపోకలపై కూడా తీవ్ర ప్రభావం పడింది. ఫ్లైట్ రాడార్ డేటా ప్రకారం.. దాదాపు 250 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ముంబై ఎయిర్‌పోర్ట్‌నుంచి బయల్దేరే దాదాపు 155 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ముంబైకి వచ్చే విమానాలు కూడా ఆలస్యం అవుతున్నాయి. దీంతో పలు ఎయిర్‌లైన్స్ తమ ప్రయాణికులకు ట్రావెల్ అడ్వైజరీలు జారీ చేశాయి. మరోవైపు రైల్వే ట్రాక్‌లపై పెద్ద ఎత్తున నీరు చేరటంతో సెంట్రల్ రైల్వే మార్గంలో పలు రైళ్లు >>2



మంగళవారం ముంబయిలో మోకాలిలోతు నీటిలో ప్రజల అవస్థలు

## వరద ముంపులో ముంబయి

>> ఆలస్యంగా నడుస్తున్నాయి. ఇదిలా ఉండగా.. ముంబై నగరం, శివారు ప్రాంతాల్లో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖవాచ్చరించింది. ఈ మేరకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ అలర్ట్‌తో అధికారులు అప్రమత్తమయ్యారు.

మరోవైపు భారీ వరదలకు రైలు పట్టాలు నీట మునిగిపోవడంతో ముంబయి లోకల్ రైళ్లను రద్దు చేసినట్లు రైల్వే అధికారులు పేర్కొన్నారు. భారీ వర్షాల కారణంగా పాఠశాలలు, కళాశాలలు, పలు ప్రభుత్వ కార్యాలయాలకు రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ప్రైవేట్ ఉద్యోగులకు వర్క్‌ఫ్రం హోం చేసుకోవాలని సూచించింది. అవసరమైతే తప్ప ప్రజలకు బయటకురావద్దని ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ విజ్ఞప్తి చేసింది. గత 24 గంటల్లో నగరంలోని అనేక ప్రాంతాల్లో 200 మి.మీ.కంటే ఎక్కువ వర్షపాతం నమోదైనట్లు భారత వాతావరణశాఖ తెలిపింది. విఖ్రోలి ప్రాంతంలో అత్యధికంగా 255.5 మి.మీ.వర్షపాతం నమోదైనట్లు పేర్కొంది. భారీ వర్షపాతం కారణంగా గంటకు 40,50 కి.మీ.వేగంతో ఈదురుగాలులు వీస్తాయని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.

## నేటి నుంచి సిపిఐ రాష్ట్ర మహాసభలు

>> ప్రతినిధుల సభ ప్రారంభం కానుంది. మధ్యా ప్రతినిధుల సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ కూనంనేని సాంబశివరావు ఎజెండాను, కమిటీలను ప్రతిపాదిసానతరు. అనంతరం సభాఅధ్యక్షవర్గం, స్టీరింగ్ కమిటీ, తీర్మానాల కమిటీ, మినిట్స్ కమిటీ, అర్హతల కమిటీని ఎన్నుకోనున్నారు. గత మహాసభల నుంచి ఇప్పటివరకు మరణించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులకు సంతాపాన్ని తీర్మానాన్ని పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు ప్రవేశపెట్టనున్నారు. అనంతరం ఆహ్వాన సంఘం అధ్యక్షులు ఎండి.యూసుఫ్ స్వాగతోపన్యాసం చేస్తారు. సాయంత్రం 4 గంటలకు ప్రతినిధుల సభను ఉద్దేశించి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా అంతర్జాతీయ, జాతీయ రాజకీయ పరిణామాలపై ప్రసంగించనున్నారు. మహాసభలలో భాగంగా రెండవరోజు గురువారం ఉదయం 9.30 గంటలకు ప్రతినిధుల సభ ప్రారంభమవుతుంది. జాతీయ కార్యదర్శి డాక్టర్.కె.నారాయణ ప్రసంగించనున్నారు. మహాసభలలో భాగంగా మూడవ రోజు శుక్రవారం ఉదయం 9.00 గంటలకు ప్రతినిధుల సభ ప్రారంభం కానుంది. 11.30గంటలకు చర్చలకు కార్యదర్శి సమాధానం ఇస్తారు. మధ్యాహ్నం12.30 గంటలకు నూతన సమితి ఎన్నిక, జాతీయ మహాసభలకు ప్రతినిధులను ఎన్నుకుంటారు. అనంతరం నూతన రాష్ట్ర సమితి సమావేశమై రాష్ట్ర కార్యవర్గం, కార్యదర్శివర్గాన్ని ఎన్నుకోనున్నారు.

## షాక్‌లతో కేబుల్ వైర్లు తొలగింపు

>> లేదని అధికారులు, సిబ్బంది విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను తొలగించే కార్యక్రమంపై దృష్టి పెట్టాలన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా విద్యుత్తు కనెక్షన్లు ఏర్పాటు చేసుకుంటే వెంటనే కఠినంగా స్పందించి వాటిని తొలగించాలని స్పష్టం చేశారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ అధికారులు కేబుల్ వైర్లపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. విద్యుత్ స్తంభాలపై వేలాడుతున్న ఇంటర్నెట్, కేబుల్ వైర్ల తొలగింపును బృందాలు మొదలు పెట్టాయి. దీంతోపలు చోట్ల ఇంటర్నెట్ సేవలకు అంతరాయం ఏర్పడినట్లు నెటిజన్లు ఫిర్యాదులు చేస్తున్నారు. ప్రస్తుతం చాలా మంది వర్క్ ఫ్రమ్ హోమ్ లో పని చేస్తున్నందున ఉన్నపలంగా ఇలా కేబుల్స్ కట్ చేయడం ద్వారా ఇబ్బందులు తలెత్తుతాయని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. అన్ని శాఖలు సమన్వయం చేసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. కాగా విద్యుత్ వైర్లు తగిలి రామాంతపూర్ లో ఆరుగురు మృతి చెందిన ఘటన మరువక ముందే హైదరాబాద్ పాతబస్తీలోని బండ్లగూడ రోడ్డు వద్ద గణేష్ విగ్రహాన్ని మండపానికి తరలిస్తుండగా విద్యుత్ షాక్ తగిలి మరో ఇద్దరు మృతి చెందారు. ఇక అంబర్‌పేటలో వినాయకుడి మండపానికి పందిరి వేస్తుండగా కరెంట్ తీగలను కట్టెతో పైకి లేపుతుండగా షాక్ తగిలి రామ్ చరణ్ అనే వ్యక్తి కిందపడి పోయాడు. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఇలా వరుస విద్యుత్ ప్రమాదాలు జరుగుతుండటంతో ప్రభుత్వం అప్రమత్తమైంది.

## నీటివనరులు జరభద్రం

>> విదంగా సింగూర్ ప్రాజెక్టులోనూ 19.48 టి.యం.సి ల నీటితో నిండిదన్నారు.గత సంవత్సరంతో పోల్చి చూస్తే 14.91 టి.యం.సి ల నీరు పెరిగిందన్నారు.ఇదే వరద ప్రవాహాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్నీ ట్యాన్క్ లలో సమృద్ధిగా నీరు వచ్చి చేరుతుందన్నారు.మొత్తం రాష్ట్రంలో 34,740 ట్యాన్క్ లు ఉండగా 12,023 ట్యాన్క్ లు ఇప్పటికే పూర్తి స్థాయిలో నిండగా 9,100 ట్యాన్క్ లలో 75 నుండి 100 శాతానికి నీరు చేరుకుందన్నారు.సాగునీటి కి సమృద్ధిగా నీరు అందించాలన్న ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా నీటి నిర్వహణ చేపడుతున్నామన్నారు.అదే సమయంలో తాజా వర్షాల ఉధృతికి దెబ్బ తిన్న 177 ట్యాన్కు ,కాలువలు,లిఫ్టు ల పునరుద్ధరణకు 335 కోట్ల రూపాయల అంచానతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు.3,500 చోట్ల తాత్కాలికంగా పునరుద్ధరణ పనులు పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు.శాశ్వతంగా పునరుద్ధరణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. అదే సమయంలో నష్ట నివారణ చర్యలు చేపట్టడంలో ఉపేక్షి స్తే సహించేది లేదని ఆయన అధికారులను హెచ్చరించారు.వానాకాలం పంటకు సమృద్ధిగా సాగు నీరు అందించేందుకు అధికారులు ప్రణాళికా బద్దంగా వ్యవహరించాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా సాగునీటికి 388 టి.యం.సి ల నీటి అవసరం ఉందని గుర్తించామన్నారు.చివరి అంచు వరకు సాగు నీటి సరఫరాకు ఎటువంటి ఆటంకాలు కలుగ కుండా చూడాలని జిల్లా స్థాయి అధికారులకు ఆయన సూచించారు.వానాకాలం తో పాటు యాసంగి పంటలకు సాగు నీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం కలుగ కుండా ఉండేందుకు గాను గోదావరి జలాలను ఆయా రిజర్వాయర్ లలో నిలువ ఉంచేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను సనకూర్చుకోవలన్నారు. కడెం,ఎల్లంపల్లి లతో పాటు శ్రీరాంసాగర్ ప్రాజెక్టులలో సమృద్ధిగా నీటిని నిలువ ఉంచడం ద్వారా సంవత్సరం పొడవునా సాగునీరు అందించేందుకు గాను వాటికి అనుబంధంగా ఉన్న చిన్న నీటిపారుదల ట్యాన్క్ లన్నింటిని నింపాలని ఆయన ఆదేశించారు

## గాంధీ ఆస్పత్రి నుంచి ఖైదీ పరార్

**సికింద్రాబాద్, ఆగష్టు 19 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి నుంచి ఖైదీ పరారైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రెండ్రోజుల క్రితం సోహైల్ అనే ఖైదీని వైద్య పరీక్షల నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తీసుకురాగా అక్కడి నుంచి పరారయ్యాడు. బేగంపేటలో దోపిడీ కేసులో సోహైల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. చర్లపల్లి జైలుకు తరలించే ముందు వైద్య పరీక్షలు నిర్వహించే నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఈ క్రమంలో వాష్ రూమ్ వెంటిలేటర్ నుంచి దూకి సోహైల్ పరారయ్యాడు. పలు కేసుల్లోనూ ఇతడు నిందితుడిగా ఉన్నాడు. కేసు నమోదు చేసుకున్న చిలకలగూడ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

>>2013 మార్చిలో గోవా తొలి లోకాయుక్తగా బాధ్యతలు స్వీకరించారు. వ్యక్తిగత కారణాలతో ఏడు నెలల్లోనే ఆ పదవికి రాజీనామా చేశారు. మరోవైపు ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సిపి రాధాకృష్ణన్‌ను ప్రకటించిన ఎన్డీయే.. ఆ ఎన్నికను ఏకగ్రీవం చేయాలని ప్రయత్నాలు చేసింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ చేసి మద్దతు ఇవ్వాలని కోరినట్లు సమాచారం. అంతకుముందు బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా కూడా రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని విపక్షాలకు విజ్ఞప్తి చేశారు. తాజాగా విపక్షాలు కూడా అభ్యర్థిని ప్రకటించడంతో రాధాకృష్ణన్, జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి మధ్య పోటీ అనివార్యమైంది.

## సంక్షేమ గురుకులంలో 60 మంది విద్యార్థులకు అస్వస్థత

**హైదరాబాద్, అగస్టు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సంక్షేమ గురుకులాల్లో విద్యార్థులు అస్వస్థతకు గరవుతున్నారు. గురుకులాల్లో కలుషిత ఆహారం, పరిసరాల అపరిశుభ్రత వల్ల విద్యార్థులు విష జ్వరాల బారీనపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని సింగూరు గురుకుల పాఠశాలలో 60మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దగ్గు, జలుబు, టైఫాయిడ్ జ్వరాలతో మంచం పట్టారు. పుల్కల్ డాక్టర్ సాయికిరణ్ ఆధ్వర్యంలో వైద్య బృందం విద్యార్థులకు చికిత్సలు అందిస్తున్నారు. అయినా విద్యార్థులకు మూడురోజుల నుంచి జ్వరం తగ్గకపోవడం తో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశామని ప్రిన్సిపాల్ ఆగమయ్య తెలిపారు. జ్వరం తీవ్రత తక్కువగా ఉన్న విద్యార్థులకు క్వారంటైన్‌లో ఉంచి, చికిత్స అందిస్తున్నామని తెలిపారు.

## వారం - వర్జ్యం

20-08-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
ద్వాదశి మ.2.01
పునర్వసు రా.12.29
వర్జ్యం : ఉ.8.23-9.57
దు.ఉ.11.46-12.36
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. మొండి బాకీలు వసూలవుతాయి.

**వృషభం :** ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తిచేస్తారు. బంధువుల నుండి వస్తులాభం.

**మిథునం:** నూతన వ్యక్తులు పరిచయమై చేయూతనందిస్తారు. ఆకస్మిక ధనలాభం.

**కర్కాటకం :** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. వివాహ యత్నాలుఫలిస్తాయి.

**సింహం:** ఉద్యోగంలో అనుకోని చిక్కులు ఎదురవుతాయి. ఆర్థికపరిస్థితి అనుకూలం.

**కన్య :** రాజకీయ, కళారంగాలలోని వారికి విదేశీ పర్యటనలు వుంటాయి. వాహన యోగం.

**తుల :** పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. సోదరుల కలయిక.

**వృశ్చికం:** కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఋణబాధల నుండి విముక్తిని పొందుతారు.

**ధనుస్సు:** దూరప్రాంతాలనుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. పెట్టుబడులకు అనుకూలం.

**మకరం:** భాగస్వామ్యవ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా వుంటుంది.

**కుంభం:** ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ప్రయాణాలు.

**మీనం:** కొన్ని కీలక వ్యవహారాలలో సన్నిహితుల సహాయం అందుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తెలుగు ఉపరాష్ట్రపతిని గెలిపిద్దాం

>> నేతలంతా ఎన్టీఆర్ స్ఫూర్తిగా సహకరించాలని ముఖ్యమంత్రి అన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చారని, న్యాయమూర్తిగా, లోకాయుక్తగా దేశానికి సేవలు అందించారని తెలిపారు.ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ప్రకటించడం తెలుగు ప్రజల, ముఖ్యంగా తెలంగాణ ప్రజల గౌరవాన్ని పెంచిందన్నారు. ఓటు చోరీకి పాల్పడి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన ఎన్డీఏ కూటమి ఒకవైపు, మహాత్ముడి స్ఫూర్తితో రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు పోరాడుతున్న ఇండియా కూటమి మరోవైపు ఉందని పేర్కొన్నారు. సుదర్శన్‌రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత ప్రతీ తెలుగువాడిపై ఉందని,. పీవీ నర్సింహారావు తరువాత ఒక తెలుగువాడిని ఆ స్థాయిలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడం గర్వకారణమన్నారు. రాజకీయాలకు అతీతంగా మనం ఏకం కావాల్సిన సందర్భం ఇది అన్నారు. తెలుగువాడికి దక్కిన గౌరవం ఉపరాష్ట్రపతి అభ్యర్థి ప్రకటన, ఉభయ రాష్ట్రాల్లోని అన్ని పార్టీలకు నేను విజ్ఞప్తి చేస్తున్నా అని చెప్పారు. చంద్రబాబు నాయుడు, కేసీఆర్, పవన్ కళ్యాణ్, కమ్యూనిస్ట్ సోదరులు, ఉభయ రాష్ట్రాల బీజేపీ ఎంపీలు సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నానని చెప్పారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కాదు, ఆయన ఇండియా కూటమి ప్రతిపాదించిన న్యాయనిపుణుడు అని చెప్పారు. ఆయనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదు, ఆయన కులగణ సర్వేపై ఇండిపెండెంట్ ఎక్స్‌పర్ట్ కమిటీ చైర్మన్‌గా పనిచేశారని చెప్పారు. 1991 లో ప్రధాని రేసులో ఉన్న పీవీ నరసింహారావు నంద్యాల ఎంపీగా పోటీ చేసినపుడు.. ఆనాడు ఎన్టీఆర్ ఆయనపై పోటీ పెట్టకుండా మద్దతు పలికి రాజకీయ విజ్ఞతను ప్రదర్శించారని గుర్తు చేశారు. నేడు ఒక తెలుగువాడు ఉపరాష్ట్రపతి అయ్యే అవకాశం వచ్చిన నేపథ్యంలో రాజకీయ పార్టీలు విజ్ఞత ప్రదర్శించాలి మనమంతా ఏకమై ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని చెప్పారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి గెలుపునకు చంద్రబాబు, కేసీఆర్, పవన్ కళ్యాణ్, జగన్ కృషిచేయాలని కోరారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఏ పార్టీతో సంబంధం, అనుబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రాజ్యాంగ పరిరక్షకుడిగా వ్యవహరిస్తారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఓబీసీ రిజర్వేషన్ల కోసం జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఎంతో కృషి చేశారని చెప్పుకొచ్చారు. బీసీ బిల్లు ఆమోదం పొందాలంటే న్యాయకోవిదుడు కీలక పదవిలో ఉండాలని సూచించారు. రాధాకృష్ణన్ గెలిస్తే.. బీసీలకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదని తెలిపారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని నొక్కిచెప్పారు. ఆత్మప్రబోధానుసారం ఓటు వేయాలని ఎంపీలందరికీ విజ్ఞప్తి చేశారు. ఇది తెలంగాణ వర్సెస్ తమిళనాడు కాదని వెల్లడించారు. రాజ్యాంగాన్ని రక్షించేవారికి, రాజ్యాంగాన్ని గౌరవించనివారికి జరిగే పోరాటమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి 42 లోక్‌సభ సభ్యులు, 18 మంది రాజ్య సభ్యులు ఉన్నారని, వీరంతా కలిసి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఓటు వేయాలని కోరారు. ఈనెల 21న జస్టిస్ సుదర్శన్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి వెళ్తానని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.



మంగళవారం న్యూఢిల్లీలోని యమునా బజార్ ముంపు ప్రాంతాల్లో పర్యటించిన సిఎం రేఖాగుప్తా

## కానిస్టేబుల్‌ను ఢీకొన్న రాహుల్ గాంధీ కారు

**పాట్నా, ఆగష్టు 19:** కేంద్రంతో ఎన్నికల సంఘం కుమ్మక్కయి ఓట్ల చోరీ పాల్పడిందంటూ కొన్ని రోజులుగా విమర్శలు గుప్పిస్తున్న ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ.. బీహార్‌లో ఓట్ అధికార్ యాత్ర చేపట్టారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో బీహార్‌లో 65 లక్షల ఓట్ల తొలగింపును వ్యతిరేకిస్తూ రాహుల్.. ఓట్ అధికార్ యాత్ర చేపట్టారు. అయితే ఈ యాత్ర ప్రస్తుతం ఆ రాష్ట్రంలోని నవాడా జిల్లాలో కొనసాగుతోంది. రాహుల్‌గాంధీ, ఆర్జేడి నేత తేజస్వియాదవ్ ప్రయాణిస్తున్న వాహనం ఢీకొని ఓ పోలీసు కానిస్టేబుల్ గాయపడ్డారు. ర్యాలీలో జనాన్ని నియంత్రిస్తున్న సమయంలో ఓ కానిస్టేబుల్ కాలు కారుకింద చిక్కుకుపోయింది. వెంటనే భద్రతా సిబ్బంది అప్రమత్తం కావడంతో పెదప్రమాదం తప్పింది. దీనిపై బిజెపి విమర్శలు గుప్పిస్తున్నది. కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలైతే రాహుల్ కనీసం అతన్ని కారు కిందకు దిగి పలకరించలేదని విమర్శలు గుప్పించింది. ఈ ప్రమాద విడియోను షేర్ చేస్తూ రాహుల్‌పై విరుచుకుపడింది.

గత 40 గంటలుగా రాహుల్ బీహార్‌లో చేస్తున్న యాత్రలో ఒక్క నిజం మాట్లాడలేదని బిజెపి ధ్వజమెత్తింది. ఎలక్షన్ కమిషన్‌పై లేనిపోని ఆరోపణలు చేస్తున్న రాహుల్.. ఓట్ చోరీ అంశానికి సంబంధించి ఆధారాలు చూపెట్టాలని డిమాండ్ చేసింది. ప్రజల విశ్వాసాన్ని రాహుల్ గాయపరుస్తున్నారని మండిపడింది. ఒక విషయాన్ని నిజమని నమ్మాలంటే ఆధారాలు ఉండాలి కదా అని బిజెపి రాష్ట్ర శాఖ ప్రశ్నించింది.

## అధికారంలోకి రాగానే సిఇసిపై చర్యలు

>> ఓట్ల అవకతవకల వ్యవహారం వెలుగుచూసినప్పటికీ, ఎలక్షన్ కమిషన్ తనను అఫిడవిట్ దాఖలు చేయాలని కోరుతోందని రాహుల్ విమర్శించారు. కొద్ది సమయం ఇస్తే, ప్రతి అసెంబ్లీ, లోక్‌సభ స్థానంలో ఇసి లోపాలను ప్రజల ముందు ఉంచుతామని, అప్పుడు వారే ఎన్నికల సంఘాన్ని అఫిడవిట్ ఇవ్వాలని అడుగుతారని రాహుల్ అన్నారు.

**ఎస్ఐఆర్ ఓట్ల చోరీకి ఒక కొత్త రూపం!**

'ప్రధాని మోదీ స్పెషల్ ప్యాకేజీ గురించి మాట్లాడినట్లే, ఈసీ కూడా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరిట బిహార్ కోసం ప్రత్యేక ప్యాకేజీ తీసుకొచ్చింది. ఓట్ల దొంగతనానికి ఇదొక కొత్త రూపం. అయితే, బిహార్ ప్రజలు ఈ మోసాన్ని జరగనివ్వరు. అయితే ఒక్క విషయం కచ్చితంగా గుర్తుంచుకోండి. కేంద్రంలో, బిహార్‌లో కచ్చితంగా ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడే రోజు వస్తుంది. అప్పుడు సిఇసితో సహా ఎలక్షన్ కమిషనర్లపై చర్యలు తీసుకుంటాం' అని రాహుల్‌గాంధీ హెచ్చరించారు. అయితే ఆ సమయంలో భోరున వర్షం పడుతున్నప్పటికీ రాహుల్ తన ప్రసంగాన్ని కొనసాగించారు. మరోవైపు 'ఎన్నికల కమిషనర్లు బిజెపి సభ్యత్వం తీసుకున్నారని, ఆ పార్టీ కోసం పనిచేస్తున్నారు' అని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ఆరోపించారు.అంతకుముందు, ఔరంగాబాద్ జిల్లాలో ఓట్లు కోల్పోయామని చెప్పిన పౌరులతో రాహుల్ గాంధీ భేటీ అయ్యారు. దీనికి సంబంధించిన వీడియోను ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. 'గత 45 ఎన్నికల్లో ఓటు వేసిన వారి ఓట్లను కూడా చోరీ చేశారు. ఇదేమని ఎన్నికల సిబ్బందిని ప్రశ్నిస్తే, పైనుంచి ఆదేశాలు వచ్చాయని చెబుతున్నారు. మేము పేదల హక్కుల కోసం పోరాడుతున్నాం. కచ్చితంగా ఓట్ల చోరీకి అడ్డుకట్ట వేస్తాం' అని రాహుల్ పేర్కొన్నారు. అయితే ఈ వ్యవహారంపై బీహార్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కూడా స్పందించారు. ఓట్లు కోల్పోయామని చెబుతున్న వ్యక్తులు, తమ వివరాలు అందజేయాలని, అప్పుడు వారి సమస్యను పరిష్కరిస్తామని ఆయన స్పష్టం చేశారు. అంతకుముందు, ఎస్ఐఆర్ విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఖండించారు. ఈసీకి అధికార, విపక్ష పార్టీలు అనే భేదభావాలు ఉండవని, అన్ని పార్టీలను సమానంగా చూస్తుందని స్పష్టం చేశారు. ఓటు చోరీ పేరుతో కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈసీ లాంటి రాజ్యాంగ సంస్థలను అవమానించడం సరికాదన్నారు. 'ఓట్ల చోరీ' ఆరోపణలు చేస్తున్న రాహుల్ గాంధీ వారం రోజుల్లోపు అఫిడవిట్ సమర్పించాలని కోరారు. లేనిపక్షంలో వాటిని నిరాధారమైన ఆరోపణలుగా పరిగణిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## సౌర కుటుంబంలో మరో అద్భుతం... భూమికి సూర్యుడికి మధ్య పెరగనున్న దూరం

### నాలుగు రోజుల పాటు చల్లబడనున్న భూమి

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** సౌర కుటుంబంలో మరో అద్భుతం ఆవిష్కృతం కానుంది. రాబోయే నాలుగు రోజుల పాటు భూమికి సూ ర్యుడికి మధ్య దూరం ఒక్కసారిగా పెరిగిపోనుంది. దీని కారణంగా భూమిపై వాతావరణం చల్లబడనుందని నాసా, అంతరిక్ష శాస్త్రవేతలు చెబుతునా న్నరు. దీనివల్ల ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో వాతావరణంలో మార్పులు సంభవించి చల్లగా మారుతుందని వారంటున్నారు. సౌర కుటుంబం లో నాలుగైదు రోజుల పాటు ఏర్పడనున్న ఈ మార్పులను అఫెలియన్‌గా పిలుస్తారు. సాధారణంగా భూమికి, సూర్యుడికి మధ్య దూరం తొమ్మిది కోట్ల కిలో మీటర్ల వరకు వుంటుంది. కానీ అఫెలియన్ సమయంలో ఈ దూరం 15 కోట్ల 20 లక్షల కిలోమీటర్ల దూరం వరకు పెరుగుతుందని శా స్త్రవేత్తలు తెలిపారు. భూమికి, సూర్యుడికి మధ్య దూరం 66 శాతం పెరగడం వల్ల భూమికి సూర్యుడి నుంచి వచ్చే వేడి చాలా వరకు తగ్గుతుందని వారంటున్నా రు. ఈ కారణంగా భూమి చల్లబడుతుందని శాస్త్రవేత్తలు అంటున్నారు. అయితే ఇదే సమయంలో అనారోగ్య సమస్యలు వున్నవారికి కొన్ని ఇబ్బందులు తలెత్తే ప్రమాదం కూడా వుందని వారంటున్నారు. అస్తమా, జలుబు, గొంతునొప్పి, జ్వరం, దగ్గు శ్వాస తీసుకోవడంలో ఇబ్బం దులు పడే వారు జాగ్రత్తగా వుండాలని వారంటున్నారు. ఈ క్రమంలో విద్యుత్ వినియోగం కూడా భారీగా తగ్గే వీలుంది.

## కెసిఆర్ నాకు అపాయింట్‌మెంట్ ఇస్తారో లేదో..

### శాంపిల్ స్కీమ్‌లు నేను పెట్టను, ప్రతి హామీని నెరవేర్చాం

### మీడియా ప్రతినిధులతో సిఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు19:** బీసీ రిజర్వేషన్ బిల్లుపై సుప్రీంకోర్టు తీర్పుకోసం ఎదురు చూస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బిల్లులు రాష్ట్రపతి దగ్గర పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు. మంగళవారం సాయంత్రం తన నివాసంలో మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం 90రోజుల్లో రాష్ట్రపతి బీసీ రిజర్వేషన్ బిల్లు పూర్తిచేయాలని చెప్పుకొచ్చారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఇంకా ఆలస్యమైతే పార్టీ పరంగా ఇద్దామని అందరినీ కోరి ఎన్నికలకు వెళ్లడమే తమ ముందున్న ప్రత్యామ్నాయమని వెల్లడించారు. ఈ నెల 23వ తేదీన జరిగే పీఏసీలో దీనిపై నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ఉపరాష్ట్రపతికి మద్దతు కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలుస్తారా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా అధిష్ఠానం ఏం ఆదేశిస్తే అదే చేస్తానని తెలిపారు. కేసీఆర్ అపాయింట్‌మెంట్ ఇస్తారో లేదో.. ఆయనకు తన మొఖం చూడటం ఇష్టం ఉందో లేదోనని సరదాగా వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఆసుపత్రిలో చేరినప్పుడు తానే వెళ్లి పరామర్శించానని గుర్తుచేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా రాజ్యాంగ పరిరక్షణ కోసం ఇండియా కూటమి ఎంపిక చేసిందని చెప్పుకొచ్చారు. ఇందులో తన నిర్ణయం ఏం లేదని.. ఇండియా కూటమి నిర్ణయమని స్పష్టం చేశారు. తాను రెగ్యులర్‌గా ఆయనను కలుస్తానని ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. తాను జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్‌కు వెళ్తానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాలు కొనసాగుతున్నందున లోక్‌సభ, రాజ్యసభ సభ్యులే ఓటర్లు అయినందున వారిని అక్కడే కలిసి అన్ని పార్టీల వారిని మద్దతు కావాలని అడిగే అవకాశం ఉంటుందన్నారు. అర్హులందరికీ రేషన్‌కార్డులు,ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని అన్నారు. పథకం గ్రౌండ్ వరక వెళ్లేలా నిత్యం సమీక్షలు చేస్తున్నామని చెప్పారు. ప్రజలను మభ్యపెట్టేందుకు తాను శాంపిల్ స్కీమ్‌లు పెట్టను అని స్పష్టం చేశారు. ఏదైతే అమలుకు సాధ్యం అవుతుందో అలాంటి హామీలే తాము ఇస్తామని,. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని అన్నారు. అధిష్ఠానం ఆదేశిస్తే స్వయంగా కెసిఆర్‌ను కలిసి మద్దతు కోరడానికి కూడా వెనుకాడబోనని అన్నారు.

## రాష్ట్రానికి త్వరలో 62వేల మె.ట యూరియా

>> యూరియా వస్తుందని వారు తెలిపారు. మిగితా 48 వేల మెట్రిక్ టన్నులు యూరియా వినాయకచవితి పండుగ వరకు ఇస్తామన్నారని ఎంపిలు తెలిపారు. వారం రోజులుగా యూరియా కోసం ఎంపిలు పోరాటం చేయడంతో కేంద్రం దిగివచ్చిందని వారు చెప్పారు. రైతులకు యూరియా సకాలంలో అందించాలని పార్లమెంట్ లో వాయిదా తీర్మాణం కూడా ప్రతిదించామని గుర్తుచేశారు. యూరియా కోసం సిఎం రేవంత్ రెడ్డి , మంత్రి తుమ్మల నేరుగా మంత్రి నడ్డాను కలిశారు ఎంపిలము పలుమార్లు మంత్రి నడ్డాను కలిశామని గుర్తుచేసుకున్నారు. మేము పలుమార్లు మంత్రిని కలవడం వల్లనే యూరియా ఇచ్చేందుకు కేంద్రం ముందుకొచ్చిందని ఎంపిలు అన్నారు.

**కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ సంఘీభావం:**

తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న యూరియా సమస్యను పరిష్కరించాలంటూ పార్లమెంట్ ఆవరణలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎంపిలు మంగళవారం ఆందోళనకు దిగారు. వారితోపాటు కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకగాంధీ నిరసనలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులపై వివక్ష చూపిస్తోందని ఆరోపించారు. తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన యూరియాను సరఫరా చేయకుండా తెలంగాణ రైతాంగాన్ని ఇబ్బంది పెడుతున్నారని ఎంపీలు మండిపడ్డారు. యూరియాను బిజెపి పాలిత రాష్ట్రాలకు దారి మళ్లిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది.

## మహిళా భద్రతపై కేంద్రం ప్రత్యేక దృష్టి

### రూ.2,840 కోట్లతో ప్రత్యేక సౌకర్యాలు

### మెట్రో నగరాల్లో 33వేల సిసిటివిలు, పింక్ టాయిలెట్లు, కౌన్సెలింగ్ సెంటర్ల ఏర్పాటు

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** ఢిల్లీ, ముంబై, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు సహా ఎనిమిది నగరాల్లో సేఫ్ సిటీ ప్రాజెక్టు కింద మహిళల భద్రత కోసం పలు సౌకర్యాలను కల్పిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఈ ప్రాజెక్టు కింద ఆయా రాష్ట్రాల్లో 33 వేల సిసిటివిల ఏర్పాటుతోపాటు పింక్ టాయిలెట్లు, మహిళా పెట్రోల్ యూనిట్లు, కౌన్సిలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అందుకోసం నిర్భయ నిధి కింద రూ.2,840 కోట్లను ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాది మార్చి నాటికి ఆయా సౌకర్యాలన్నింటినీ కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. మంగళవారం న్యూఢిల్లీలోని నార్త్ బ్లాక్ లో మహిళా భద్రతా విభాగం అధికారులతో సమావేశమయ్యారు. క్రిమినల్ న్యాయవ్యవస్థలోని అన్ని ప్రధాన విభాగాలను (పోలీస్, జైలు, ఫోరెన్సిక్, ప్రాసిక్యూషన్, కోర్టులు) ఒకే డిజిటల్ వేదికపైకి తీసుకువచ్చి సమగ్ర సమాచార మార్పిడి జరగడానికి రూపొందించిన సమగ్ర వ్యవస్థ ఇంటర్ ఆపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ 2.0 తోపాటు, ఫోరెన్సిక్ సామర్థ్యాల ఆధునికీకరణ, నేషనల్ ఫోరెన్సిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎన్ హాన్స్‌మెంట్ స్కీమ్, జైళ్ల ఆధునికీకరణ, సేఫ్ సిటీ ప్రాజెక్టులు, మహిళల భద్రత కింద అంబ్రెల్లా స్కీమ్, మహిళా సహాయక డెస్కులు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ వ్యవస్థల పనితీరు, కార్యక్రమాల అమలులో ఎదురవుతున్న ఇబ్బందులు, సాధించిన విజయాలను అడిగి తెలుసుకున్నారు. దేశవ్యాప్తంగా మహిళల భద్రత, సురక్షిత వాతావరణం కోసం అమలు చేస్తున్న పథకాలను, రూపొందించిన ప్రణాళికలను వివరిస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.మహిళా భద్రత చర్యల్లో భాగంగా మెట్రో నగరాల్లో సిసిటివిలు, పింక్ టాయిలెట్లు, కౌన్సెలింగ్ సెంటర్ల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల కోసం అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థలను ఏర్పాటు చేయడంతోపాటు ఏఐ, వాట్సాప్, చాటా బాట్ మొదలైన మల్టీ చానల్ సపోర్టు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహిళల కోసం ప్రత్యేకంగా జాతీయ అత్యవసర నంబర్ 112 ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# మాజీ ఎంపి రంజిత్ రెడ్డి కంపెనీ డిఎస్ఆర్‌లో ఐటి సోదాలు

## హైదరాబాద్, బెంగళూరులో 27 చోట్ల ఉదయం నుంచి రాత్రి వరకు తనిఖీలు

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** మాజీ ఎంపి గడ్డం రంజిత్ రెడ్డికి చెందిన కంపెనీ డిఎస్ఆర్ గ్రూప్‌పై ఆదాయపు పన్ను శాఖ అధికారులు మంగళవారం నాడు సోదాలు నిర్వహించారు. హైదరాబాద్‌తో పాటు బెంగళూరులో ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు 27 చోట్ల కొనసాగిన ఈ సోదాల్లో పెద్ద ఎత్తున పత్రాలను, కొంతమేర నగదును ఐటి అధికారులు జప్తు చేశారని తెలుస్తోంది. డిఎస్ఆర్ గ్రూప్ పన్ను ఎగవేతకు సంబంధించి రంజిత్ రెడ్డితో పాటు ఆయన కంపెనీలపై ఈ దాడులు జరుగుతున్నట్లు సమాచారం. రంజిత్ రెడ్డి ఇంతకు ముందు చేవెళ్ల ఎంపిగా పనిచేయగా ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో వున్నారు. ఆయన కంపెనీ డిఎస్ఆర్ దేశంలోని ప్రముఖ నిర్మాణ రంగంలో ఒకటిగా వుంది. ఈ కంపెనీకి అనుబంధంగా డిఎస్ఆర్ ఇన్‌ఫ్రా ఫిర్స్ట్ స్పేసెస్ పేరిట మరో కంపెనీ కూడా వుంది. బడా ప్రాజెక్టుల నిర్మాణంలో డిఎస్ఆర్ కంపెనీకి పేరుంది. ఈ క్రమంలో రియల్ ఎస్టేట్ రంగంలో నగదు పెద్ద ఎత్తున డిఎస్ఆర్ కంపెనీ చలామణి చేస్తుంటుంది. కార్మికుల వేతనాలతో పాటు వస్తువుల కొనుగోలు కోసం వీటిని వాడుతుంటుందని అధికారులు చెబుతున్నారు. డిఎస్ఆర్ కంపెనీ ఇటీవల నిర్మించిన స్కై వన్, వరల్డ్ వెంచర్స్‌కు సంబంధించిన అమ్మకాలలో తేడా లు వున్నట్లు ఐటి అధికారులు గుర్తించారని సమాచారం. ఈ రెండు వెంచర్లలో చదరపు గజాన్ని 12 వేల రూపాయల నుంచి 13 వేల రూపాయలకు విక్రయించి కేవలం ఏడు వేల రూపాయలకు విక్రయించినట్లు డిఎస్ఆర్ కంపెనీ లెక్కల్లో చూపించిన ఐటి అధికారులు గుర్తించారు. ఈ సమయంలో కొనుగోలుదారుల నుంచి తీసుకున్న డబ్బుల్లో బ్లాక్ మనీ వున్నట్లు ఐటి అధికారులు గుర్తించారని సమాచారం. దీంతో పాటు గడచిన ఐదేళ్ల కాలంలో రంజిత్ రెడ్డి చెల్లించిన పన్నుల విషయంలోనూ తేడాలు వున్నట్లు ఐటి అధికారులు గుర్తించినట్లు తెలిసింది. గత ఎన్నికల్లో ఆయన ఎంపిగా పోటీచేసిన సమయంలో తన ఆస్తి విలువ 435 కోట్ల రూపాయలుగా రంజిత్ రెడ్డి అఫిడవిట్‌ను సమర్పించారు. ఈ అఫిడవిట్‌లో తనకు వున్న డిఎస్ఆర్, డిఎస్ఆర్ ఇన్‌ఫ్రా ఫిర్స్ట్ స్పేసెస్ కంపెనీల గురించి రంజిత్ రెడ్డి వివరాలు అందించారు. కాగా ఐటి అధికారులు డిఎస్ఆర్ కంపెనీ డైరక్టర్లు దేవిరెడ్డి, సుధాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సీతకు, సత్యనారాయణ రెడ్డిలతో పాటు ఇతరుల ఇళ్ల కార్యాలయాలలోనూ సోదాలు నిర్వహించారు. సోదాల సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని డిఎస్ఆర్ ప్రధాన కార్యాలయంతో పాటు బెంగళూరు నగరంలోని పలుచోట్ల గల కంపెనీ కార్యాలయాలు, డైరక్టర్ల ఇళ్ల కార్యాలయాలలో కీలక డాక్యుమెంట్లను ఐటి అధికారులు జప్తు చేసినట్లు తెలిసింది. సోదాల సందర్భంగా సిఆర్‌పిఎఫ్ పోలీసులు ఐటి అధికారులకు భద్రతగా వున్నారు.

# వివేకా హత్య కేసులో సుప్రీం కోర్టులో వాదనలు

## కడప ఎంపి అవినాష్ రెడ్డి సూత్రధారిగా వాదించిన డిఫెన్స్ న్యాయవాది

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపి దివంగత మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సుప్రీం కోర్టులో మరోమారు వాదనలు కొనసాగాయి. జస్టిస్ ఎం.ఎం సుందరేష్, జస్టిస్ ఎన్‌కె సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈకేసును విచారించింది. మంగళ వారం జరిగిన వాదనలో వివేకా తనయ డాక్టర్ సునీతా తరఫున వాదించిన న్యాయవాది సిద్ధార్ద్ లూథ్రా ఈ కేసులో కడప ఎంపి అవినాష్ రెడ్డిపై సంచలన ఆరోపణ లు చేశారు. వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డి కీలక నిందితుడని ఆయన వాదించారు. ఈ కేసులో ముందస్తు బెయిల్‌పై వున్న అవినాష్ రెడ్డి సాక్షులను బెదిరిస్తున్నా రని, వెంటనే ఆయన బెయిల్‌ను రద్దు చేయాలని సుప్రీం కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ కేసులో నిందితులుగా వున్న వారికి బెయిల్ ఇవ్వడం వల్ల వారంతా సాక్షులను బెదిరిస్తూ కేసు విచారణను ప్రభావితం చేస్తున్నారని లూథ్రా వివరించారు. ఆ తరువాత ఈ కేసులో నిందితులుగా వున్న వివేకా తనయ సునీత రెడ్డి ఆమె భర్త రాజశేఖర్ రెడ్డితో పాటు దర్యాప్తు అధికారిగా వున్న సిబిఐ ఎస్‌పి రాంసింగ్‌పై తప్పుడు కేసులను నిందితులు బనాయించారని లూథ్రా ఆరోపించారు. వివేకా హత్య కేసులో సుప్రీం కోర్టు గడువు విధించడం వల్లే తన విచారణను వేగంగా పూర్తి చే సినట్లు సిబిఐ చెబుతోందని, ఈ కేసులో అనేక అంశాలపై మరింత లోతుగా విచారణ జరపాల్సిన అవసరం వుందని ఆయన సుప్రీం కోర్టుకు విన్న వించారు. ఈ కేసులో అప్రూవర్‌గా మారిన ప్రధాన నిందితుడు దస్తగిరి జైల్లో వున్న సమయంలో మరో నిందితుడు శివశంకర్ రెడ్డి తనయుడు చైతన్య రెడ్డి మెడికల్ క్యాంప్ పేరిట జైలుకు వెళ్లి తమకు అనుకూలంగా వుండకుంటే ఫిర్యాది పరిణామాలు వుంటాయని బెదిరింపులకు పాల్పడ్డారని లూథ్రా తెలిపారు. కాగా దీనిపై సిబిఐ తరఫున వాదించిన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదిస్తూ వివేకా హత్య కేసులో అన్ని వివరాలు వె లుగులోకి వచ్చాయని, నిందితులను అనవసరంగా జైల్లో వుంచడం సరికాదని, ఈ క్రమంలోనే వారి బెయిల్‌కు అభ్యంతరం చెప్పలేదని అన్నారు. ఈ కేసులో నిందితులు సాక్షులను చెరిపేశారని, ఆధారాలు లేకుండా చేశారని ఆయన తెలిపారు. ఇవన్నీ విచారణలో బయట పడ్డాయని ఆయన తెలిపా రు. ఇరువర్గాల వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం సిబిఐకి కీలక ఆదేశాలు ఇచ్చింది. నిందితులను మరోసారి కస్టడీలోకి తీసుకుని విచారించాల్సిన అవసరం వుందా...? లేదో...? చెప్పాలని సిబిఐని కోరింది. ఇదే సమయంలో వివేకా తనయ సునీత రెడ్డి, ఆమె భర్త రాజశేఖర్ రెడ్డి, సిబిఐ ఎస్ పి రాంసింగ్‌పై దాఖలైన కేసులను కొట్టేస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇది చట్టాన్ని దుర్వినియోగం చేయడమేనని ఈ సందర్భంగా ధర్మా సనం వ్యాఖ్యానించింది. ఈ కేసులో ఎనిమిది మంది నిందితుల బెయిల్‌ను రద్దు చేసే విషయమై వెంటనే ఒక నిర్ణయం తీసుకోవాలని సిబిఐని ఆదే శించింది. దీనిపై తదుపరి విచారణను వచ్చే నెల తొమ్మిదవ తేదీకి వాయిదా వేసింది.

# యువతి పేరిట చాటింగ్..యువకుడికి రూ.1.80 లక్షల టోకరా

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్ల ఆగడాలు ఆగడం లేదు. రోజుకో తరహాలో మోసాలకు పాల్పడుతూ అమాయకులను నిండా ముంచుతూనే వున్నారు. ఇదే తరహాలో నగరంలోని మొహదీపట్నంకు చెందిన ఓ యువకుడిని సైబర్ నేరగాళ్లు అమ్మాయి పేరిట చాటింగ్ నిర్వహిం చి లక్షా 80 వేల రూపాయలను కాజేశారు. మొదట ఫ్రెండ్ రిక్వెస్ట్ పేరిట సైబర్ నేరగాళ్లు ఆ యువ కుడితో చాటింగ్ చేశారు. దీనికి బాధిత యువ కుడు స్పందించడంతో సైబర్ నేరగాళ్లు మరింత రెచ్చి పోయారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం అర్థరాత్రి సమయంలో అమ్మాయి ఫోటోతో వున్న సైబర్ నేర గాళ్లు బాధిత యువకుడికి ఫోన్ చేసి నగ్న వీడియో కాల్ చేయాలని కోరారు. దీంతో బాధిత యువ కుడు ఇలాగే చేయగా ఈ ఫోటోను సైబర్ నేరగాళ్లు తమ ఫోన్‌లో వుంచుకున్నారు. దీని తరువాత తమకు వెంటనే 1.80 లక్షల రూపాయలను ఇవ్వకుంటే నగ్న ఫో టోను సోషల్ మీడియా లో వుంచుతామని బెదిరించారు. దీంతో బాధిత యువకుడు చేసేదిలేక నేరగాళ్లు చెప్పినట్లే చేశాడు. అయినా సరే సైబర్ నేరగాళ్లు మరింత డబ్బులు డిమాండ్ చేయడంతో బాధితయువకుడు దీనిపై సైబర్ క్రైంపోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న సైబర్ క్రైం పోలీసులు విచారణ చేబట్టారు.

# రామంతాపూర్ విద్యుత్ షాక్ ఘటనపై హెచ్ఆర్‌సీ సీరియస్

## సుమోటోగా కేసు స్వీకరించిన హెచ్ఆర్‌సీ

## సెప్టెంబర్ 22లోగా నివేదిక అందించాలని ఆదేశం

**హైదరాబాద్, ఆగస్టు 19,ప్రభాతవార్త:** రామంతాపూర్‌లో శ్రీకృష్ణాజ న్మాష్టమి సందర్భంగా నిర్వహించిన శోభయాత్రలో రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు మృతిచెందిన ఘటనపై హెచ్ ఆర్‌సీ(హ్యూమన్ రైట్స్ కమిషన్) సీరియస్‌అయింది. పత్రిక కథ నాలఆధారంగా సుమోటోగాకేసును స్వీకరించింది. విద్యుదాఘాతంతో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషా దకరమని హెచ్ఆర్‌సీ దిగ్భ్రాంతివ్యక్తంచేసింది. ఈ దుర్ఘటనకు కారణం, అధికారుల నిర్లక్ష్యం, తక్షణ పరిష్కార చర్యలు, బాధిత కుటుంబాలకు పరిహారం, భద్రతా చర్యలపై సెప్టెంబర్ 22వ తేదీ లోపు సమగ్ర నివేదిక సమర్పించాలని టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీకి ఆదేశాలు జారీచేసింది. ఈ మేరకు హెచ్ఆర్‌సీ చైర్మన్ జస్టిస్‌షమీమ్ అక్తర్ పత్రికలో వచ్చినకథనాల ఆధారంగా ప్రమాదాన్ని సుమోటోగా స్వీకరించి విచారణకు ఆదేశించినట్లు తెలిపారు.

# తెలంగాణకు యూరియాను అడ్డుకుంటున్న మోడీ : రేవంత్ రెడ్డి

## మోడీ భజనలో తెలంగాణ కేంద్ర మంత్రులు బిజీ అని విమర్శ

## పార్లమెంట్‌లో బిఆర్ఎస్ ఎంపీలు పత్తా లేకుండా పోయారు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు19:** తెలంగాణ రైతాంగం విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఆరోపించారు. రాష్ట్రానికి అవసరమైన యూరియా సరఫరాను ప్రధాని మోదీ ఉద్దేశపూర్వకంగానే అడ్డుకుంటున్నారని, ఇది తెలంగాణపై ఆయనకున్న వివక్షకు నిదర్శనమని విమర్శించారు. మంగళవారం ఆయన ట్విట్టర్ వేదికగా స్పందించారు. రాష్ట్ర రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, సరిపడా యూరియాను పంపించాలని లేఖలు, విజ్ఞప్తుల రూపంలో ఎన్నిసార్లు కోరినా కేంద్రం నుంచి స్పందన రావడం లేదని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఈ మొండి వైఖరిని తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంటులో గట్టిగా ఎండగట్టారని ఆయన ప్రశంసించారు. ఈ విషయంలో తెలంగాణ ఎంపీలకు మద్దతుగా నిలిచి, రైతుల పక్షాన గొంతు విప్పిన ఎంపీ ప్రియాంక గాంధీకి ఆయన ఎక్స్ వేదికగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రం నుంచి కేంద్రంలో మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లపైనా రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాష్ట్ర రైతాంగానికి అండగా నిలవాల్సి న వారు, తమ బాధ్యతను మరిచి కేవలం మోదీ భజనకే పరిమితమయ్యారని దుయ్యబట్టారు. మరోవైపు, బీఆర్ఎస్ ఎంపీల తీరుపైనా ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "గల్లీలో లొల్లి చేసే బీఆర్ఎస్ నేతలు, ఢిల్లీలో రైతుల సమస్యలపై మోదీని ప్రశ్నించడానికి ఎందుకు ముందుకు రావడం లేదు? మోదీ అంటే భయమా లేక భక్తా?" అని సీఎం ప్రశ్నించారు. రైతుల కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాల్సి న సమయంలో పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలు కనిపించకుండా పోయారని ఆయన ఎద్దేవా చేశారు.

# డీఎస్ చౌహాన్, హరిచందనపై బిఆర్ఎస్ ఫిర్యాదు

## కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తున్నారని ఆరోపణ

## కేంద్రమంత్రి జితేంద్ర ప్రసాద్‌కు వినతిపత్రం అందించిన నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు19:** తెలంగాణలో అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ వివాదం సివిల్ సర్వెంట్ల చుట్టూ తిరుగుతోంది. రాష్ట్రానికి చెందిన ఇద్దరు సీనియర్ అధికారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ బీఆర్ఎస్ నేతలు కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలో కేంద్ర సిబ్బంది, ప్రజా వ్యవహారాల శాఖ మంత్రి జితేంద్ర ప్రసాద్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. వివరాల్లోకి వెళితే... ఐఏఎస్ అధికారిణి దాసరి హరిచందన, ఐపీఎస్ అధికారి డీఎస్ చౌహాన్ అధికార కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా పనిచేస్తున్నారని బీఆర్ఎస్ ఆరోపించింది. ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నారని తమ ఫిర్యాదులో పేర్కొంది. అధికారులు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాల్సి ఉన్నప్పటికీ, అందుకు భిన్నంగా ప్రవర్తిస్తున్నారని బీఆర్ఎస్ నేతలు ఆక్షేపించారు. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతలు కె. సురేశ్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర నేతృత్వంలోని బృందం కేంద్రమంత్రిని కలిసింది. ఈ బృందంలో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఉన్నారు. ఆ ఇద్దరు అధికారులపై ఆల్ ఇండియా సర్వీస్ ప్రవర్తనా నియమావళి ప్రకారం తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# రైతుల ఆదాయం పెంపునకు గ్రోత్ ఇంజన్‌గా ఉద్యాన పంటలు

## వ్యవసాయ మంత్రి తుమ్మల



**హైదరాబాద్, అగస్టు 19, ప్రభాతవార్త:** రైతుల ఆదాయం పెరగడానికి ఉద్యానపంటలు ఒక గ్రోత్ ఇంజన్ గా నిలుస్తున్నాయని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. శాస్త్రవేత్తలు, రైతులు హార్టికల్చర్ పంటలపై పరిశోధనలను విస్తృతం చేసి, సూచనలు సలహాలు అందించాలన్నారు. హార్టికల్చర్ యూనివర్సిటీలో మం గళవారం జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ దేశంలోనే అన్ని సౌకర్యాలతో హార్టికల్చర్ యూనివర్సిటీని ఏర్పాటు చేయ డానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. అన్ని రంగాల కంటే వ్యవసాయరంగానికే అత్యంత ప్రాధాన్యం ఉందన్నారు. భవిష్యత్తు అంతా వ్యవసాయానిదేనని స్పష్టం చేశారు. హార్టికల్చర్ పంటలను అభివృద్ధి చేస్తే, అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం 2.65 లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయిల్ పథకాన్ని అమలు చేయడంలో రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలోఉందన్నారు. రానున్న నాలుగేళ్లలో రాష్ట్రంలో పామాయిల్ పంటను 10 లక్షల ఎకరాలకు విస్తరింప చేస్తామని వెల్లడించారు. కాగా హార్టికల్చర్ విద్యార్థులు ప్రావిణ్యాన్ని పెంచుకుంటే సాఫ్ట్ వేర్ ఉద్యోగుల కన్నా ఎక్కువ అవకాశాలు ఉన్నాయని చెప్పారు. హార్టికల్చర్ విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉటుందని, మొత్తం కోర్సు లో సగానికి కన్నా ఎక్కువ రోజులు పోలాల్లోఉండి, వ్యవసాయంలో ప్రావీణ్యం సంపాదించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చాన్స్‌లర్ రాజిరెడ్డి, వ్యవసాయకమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, వ్యవసాయశాఖ సెక్రటరి రఘునందన్‌రావు తదిత రులు పాల్గొన్నారు.

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**OA No. 482 OF 2025**

**BETWEEN:**
**M/s. YES Bank Ltd.** ....Applicant
Vs
**M/s. Sarala Clearing Agency & Anr.** ....Defendants

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To
**1. M/s. Sarala Clearing Agency,** Represented by its Proprietor, Mrs.Goud Shilpa Korpol, 9-7-156/2, Maruthi Nagar, Champapet, Ranga Reddy, Ranga Reddy, Hyderabad-500059.
**2. Mr.Kalal Venu Prakash Goud,** S/o. Mr. Korpol Parmanandam, Plot No.113, Road No.4, Pathu Nagar, Near Community Hall, Balapur X Road, RCI Road, Badangpet, Kanchanbagh, K.V. Rangareddy, Hyderabad-500058. ....DEFENDANTS

Please take the summons in the above **O.A.No. 482 OF 2025** filed by the Applicant for Recovery of **Rs.38,45,696.24/- (Rupees Thirty Eight Lakh Forty Five Thousand Six Hundred Ninety Six And Twenty Four Paise Only)** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA" Telugu News paper** and posted the matter on **18/09/2025.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under; (i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original Application; (iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties; (iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **18/09/2025 at 10.30 A.M at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001**, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this **14th day of August, 2025.**

**(By order of the Tribunal)**
**Sd/- Registrar**
**Debts Recovery Tribunal-II, Hyderabad**

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**OA No. 471 OF 2025**

**BETWEEN:**
**M/s. YES Bank Ltd.** ....Applicant
Vs
**Mr. Gatla Sridhar & Ors.** ....Defendants

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To
**1. Mr. Gatla Sridhar,** H.No. 3-56/5/1, Sudapally, Pegadapalli Mandal, Aravelli, Karimnagar, Telangana-505302.
**Also At: Mr. Gatla Sridhar,** Plot No. 163, Street No.1, Renuka Yellamma Temple Colony, Choudharyguda, Narapally, Hyderabad-500088.
**Also At: Mr. Gatla Sridhar,** House No-2-19, Medipally, Medchal-Malkajgiri, Ranga Reddy, Telangana-500047.
**2. Mrs. Gatla Vijaya,** H.No. 3-56/5/1, Sudapally, Pegadapalli Mandal, Aravelli, Karimnagar, Telangana-505302.
**Also At: Mrs.Gatla Vijaya,** Plot No. 163, Street No.1, Renuka Yellamma Temple Colony, Choudharyguda, Narapally, Hyderabad-500088.
**Mrs.Gatla Vijaya,** House No-2-19, Medipally, Medchal-Malkajgiri, Ranga Reddy, Telangana-500047.
**3. Mr. Perumandla Bharthru Hari,** House No-3/144/37/74, Bandlaguda (Jagir), Rangareddy, Telangana-500086.
**4. Mr. Lunavath Vishnu,** H No-2-9/17B, West Part, Aadarsh Nagar Colony, Hayathnagar, Munaganoor, Ranga Reddy, Telangana-501511.
**5. M/s Earanti Superannuation Fund,** Represented by its Trustee, Ms. Earanati Kiranmayee, Plot No-22, House No-2/22/145, Margadarshi, Rangareddy, Telangana-500035.
**6. M/s Earanti Superannuation Fund,** Represented by its Trustee, Mr. Srikanth Earanati, Plot No-22, House No-2/22/145, Margadarshi, Rangareddy, Telangana-500035.
**7. Mr. S Ashok Kumar,** Plot No-31 to 34, Janapriya Colony, SLNS Residency, Saroornagar, Ranga Reddy, Telangana-500035. ....DEFENDANTS

Please take the summons in the above **O.A.No. 471 of 2025** filed by the Applicant for Recovery of **Rs.1,01,39,351.84/- (Rupees One Crore One Lakh Thirty Nine Thousand Three Hundred Fifty One And Eighty Four Paise Only)** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA" Telugu Newspaper** and posted the matter on **18/09/2025.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under; (i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original Application; (iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties; (iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **18/09/2025 at 10.30 A.M at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001**, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this **14th day of August, 2025.**

**(By order of the Tribunal)**
**Sd/- Registrar**
**Debts Recovery Tribunal-II, Hyderabad**

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - II,**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**OA No. 480 OF 2025**

**BETWEEN:**
**M/s. YES Bank Ltd.** ....Applicant
And
**Mr. Chintalapati Ravi Sekhar** ....Defendants

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To
**Mr. Chintalapati Ravi Sekhar**
S/o. Brahamanandam, Aged about: 61 years, Occ: Business R/o. H. No. 1-1-256/64, Street No.3, Chikkadpally, Hyderabad - 500020
**Also at: Mr. Chintalapati Ravi Kumar**
C/o. Interior Works H. No. 1-1-256/64, Street No.3, Chikkadpally, Hyderabad - 500020 ....Defendant/s

Please take the summons in the above **O.A. No. 480/2025** filed by the applicant for recovery of money of **Rs.22,70,992.09/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** daily newspaper and posted the matter to **18/09/2025.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under; (i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original Application; (iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties; (iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **18/09/2025** at **10.30 A.M** at **Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001**, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this day **18th of August, 2025.**

**(By order of the Court)**
**Signature of the Officer Authorised to issue Summons**

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - II,**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**OA No. 481 OF 2025**

**BETWEEN:**
**M/s. YES Bank Ltd.** ....Applicant
And
**Mr. Koduri Ashok & Anr** ....Defendants

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To
**1. Mr. Koduri Ashok,** S/o. Pentaiah Aged about 42 years, Occ: Business R/o. H. No. 8-2-80/105, Plot No. 105, Mallikarjuna Nagar Colony, L B Nagar, Hyderabad-500 074.
**2. Mrs. Koduri Vara Lakshmi** W/o. Ashok Aged about 36 years, Occ: Housewife R/o. H. No. 8-2-80/105, Plot No. 105, Mallikarjuna Nagar Colony, L B Nagar, Hyderabad - 500 074. ....Defendant/s

Please take the summons in the above **O.A. No. 481/2025** filed by the applicant for recovery of money of **Rs.26,13,931.38/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** daily newspaper and posted the matter to **18/09/2025.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under; (i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original Application; (iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties; (iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **18/09/2025** at **10.30 A.M** at **Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001**, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this day **18th of August, 2025.**

**(By order of the Court)**
**Signature of the Officer Authorised to issue Summons**

**FORM NO.14 [See Regulation 33(2)]**
**OFFICE OF THE RECOVERY OFFICER - I/II**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 1)**
**3rd Floor, Triveni Complex, Abids, Hyderabad-500 001.**

**DEMAND NOTICE**

**NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.**

**RC/50/2025** **07-08-2025**

**Bank of Baroda**
**Versus**
**Mrs. Ragula Kavitha**

To,
**(CD-1) Mrs. Ragula Kavitha, W/o. Mr. Ragula Venkatesh,** Aged 48 Years, Flat No.508, 5th Floor, BNR Apartments, Pillar No.123, Attapur Road, Behind Westside Show Room, Hyderabad, Telangana -500 048.
**(CD-2) Mr. Ragula Venkatesh, S/o Sri R. Yadaiah,** Aged, Major, Flat No.508, 5th Floor, BNR Apartments, Pillar No.123, Attapur Road, Behind Westside Show Room, Hyderabad, Telangana -500 048.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **Debts Recovery Tribunal, Hyderabad (DRT 1)** in **OA No.: 319/2024** an amount of **Rs.57,02,812.60 (Rupees Fifty Seven Lakhs Two Thousand Eight Hundred Twelve and Paise Sixty Only)** along with pendentelite and future interest @ 10.80 % Simple Interest Yearly w.e.f **21-08-2024** till realization and costs of **Rs. 1,13,200/- (Rupees One Lakh Thirteen Thousands Two Hundred Only)** has become due against you (Jointly and Severally/ Fully/Limited).

**2.** You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

**3.** You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

**4.** You are hereby ordered to appear before the undersigned on **04-09-2025 at 10:30 a.m.** for further proceedings.

**5.** In addition to the sum aforesaid, you will also be liable to pay: (a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate/ execution proceedings. (b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: **07-08-2025.**

**Sd/- Recovery Officer,**
**Debts Recovery Tribunal, Hyderabad (DRT 1)**

**BEFORE THE HONE'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**O. A. No. 331 of 2025**

**BETWEEN**
**HDFC Bank Limited** ...Applicant
And
**Mr. Kachana Kirankumar Reddy** ...Defendant

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
**Mr. Kachana Kirankuma Reddy,** S/o. K. Venkata Konda Reddy, H. No. 28 759/LA, NGOS Colony, Opp Municipal School, Kurnool, Andhra Pradesh-518501. **Also at:** M/s. Jade Golbal Software Private Limited, Q City, Nanakramguda, B-Block, 4th Floor, Hyderabad, Telangana - 500032. ...Defendant

Please take the summons in the above **O.A. No. 331/2025** filed by the Applicant for recovery of money of **Rs. 20,55,587.42/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vaartha" Telugu Daily,** and posted the matter to **29-08-2025.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;

i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **29.08.2025 at 10.30 a.m.** at Debts Recovery Tribunal--II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this the **08th day of August 2025.**

(By order of the Tribunal)
**Registrar**
**Debts Recovery Tribunal - II**
**Hyderabad**

తెలంగాణ ప్రభుత్వం
**ఇబ్రహీంపట్నం మునిసిపాలిటీ కార్యాలయం, రంగారెడ్డి జిల్లా**
**కొటేషన్ ప్రకటన**

**No.E1/129/IBPMC/2025-26** **తేది: 19.08.2025**

ఇబ్రహీంపట్నం మునిసిపాలిటీకు MGF క్రింద "ట్రాక్టర్-కం-డోజర్ ఫిట్ డిగ్గర్, నీటి సరఫరా సామగ్రి" ఫ్లోమీటర్, వైర్‌లెస్ వాటర్ లెవెల్ లాగ్గర్, స్ప్రేయర్‌లు మరియు మొత్తం పారిశుధ్య సామగ్రి, వాహనాల సర్వీసింగ్ మరియు మరమ్మతులు, మొక్కలు ప్లాంటేషన్‌లు మరియు పంపిణీ, రవాణా ఛార్జీలు, టెంట్ హౌస్ సామగ్రి, సౌండ్ సిస్టమ్ ఐటమ్‌లు, లైటింగ్, ప్రకటన ఫ్లెక్సీలు, మరియు కార్యాలయ నిర్వహణ, స్టేషనరీ ఐటమ్‌లు మొదలవి వగైరాలు" సరఫరా మరియు అందజేతకు ఆసక్తిగల సంస్థలు/వ్యవస్థలు/ పేరొందిన ఏజెన్సీలు, నమోదిత కాంట్రాక్టరుల నుండి సీల్డ్ కొటేషన్‌లు కోరబడుతున్నవి. ఏజెన్సీలు కొటేషన్‌లను సంబంధిత డాక్యుమెంట్స్‌తో 23.08.2025న మ.3.00గం. వరకు లేదా ముందు, దాఖలు చేయవలెను. తదుపరి వివరాల కొరకు మునిసిపల్ కమిషనర్ (7386704867)/ మునిసిపల్ ఇంజనీర్ (9963613622) కార్యాలయ వేళలలో దయచేసి సంప్రదించవలెను.

సం/-. కమిషనర్, ఇబ్రహీంపట్నం మునిసిపాలిటీ.

**DIPR.NO. 6711-PP/CL/ADVT/1/2025-26 తేదీ: 19.08.2025**

**SALE PROCLAMATION-CUM-E-Auction**
**GOVERNMENT OF INDIA, MINISTRY OF FINANCE,**
**DEPARTMENT OF FINANCIAL SERVICES**
**DEBTS RECOVERY TRIBUNAL-2 - AT HYDERABAD**
**1st Floor, Triveni Complex, Abids, HYDERABAD-500001. Ph: 040-24756467.**

**RP No. 1110 of 2018** **Date: 18.08.2025**

**PROCLAMATION OF SALE UNDER RULES 38,52(2) OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961 READ WITH THE RECOVERY OF DEBTS DUE TO BANKS AND FINANCIAL INSTITUTIONS ACT, 1993.**

**(CH 1)** **Bank of India, Bachupally Branch, Hyderabad.** ...Certificate Holder
**(CD 1)** **M/s Rudvin Labs Private Limited,** Rep by its Managing Directors, Sri **Vikram Pillarisetty,** H.No.8-2-601/A/3/4, Plot No.221/A, Panchavathi Colony, Road No.10, Banjara Hills, Hyderabad-500034.
**(CD 2)** **Sri. Vikram Pillarisetty, S/o P.Madan Mohan Rao,** Managing Director of **M/s Rudvin Labs Pvt Ltd.,** Flat No.303, 3rd Floor, Plot Nos.550 & 551, Friends Avenue Apartments, Ravindra Co-operative Housing Society, Guttala Begumpet, Madhapur, Hyderabad-500048.
**(CD 3)** **Mrs. Pillarisetti Aravinda, W/o Dr. P.Vikram,** Managing Director of **M/s Rudvin Labs Pvt Ltd.,** Flat No.303, 3rd Floor, Plot No's: 550 & 551, Friends Avenue Apartments, Ravindra Co-operative Housing Society, Guttala Begumpet, Madhapur, Hyderabad-500048.
**(CD 4)** **Sri. M.Purnachander, S/o M.Bal Reddy,** R/o H.No.7-1-246/2/8/5, Renuka Nagar, Balkampet, Hyderabad-500038. ...Certificate Debtors

**WHEREAS a Recovery Certificate bearing RP No. 1110/2018 dated 12.09.2018 was issued by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal-II, Hyderabad, under Sec.19(22) of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993.**

WHEREAS the undersigned initiated recovery proceedings in **RP No.1110/2018** for recovery of **Rs.13,03,78,766.94 (Rupees Thirteen Crores Three Lakh Seventy Eight Thousand Seven Hundred Sixty Six and Paise Ninety Four Only)** with interest, costs, etc specified in the Recovery Certificate aforesaid and the Second and Third Schedules to the Income tax Act, 1961, from the Certificate Debtors.

And whereas the undersigned has ordered the sale of the mortgaged/attached property mentioned in the schedule annexed hereto in satisfaction of Recovery Certificate.

And whereas on the **25.09.2025** (the date fixed for sale), there will be due there under a sum of **Rs.13,03,78,766.94 (Rupees Thirteen Crores Three Lakh Seventy Eight Thousand Seven Hundred Sixty Six and Paise Ninety Four Only)** [Decree Amount] plus interest and cost payable as per **Recovery Certificate issued by Hon'ble Presiding Officer, DRT** (less amount already recovered, if any) from M/s Rudvin Labs Private Limited & Others.

NOTICE is hereby given that in the absence of any order of postponement, the said property shall be sold on 25.09.2025 by e-auction and the bidding shall take place through **"Online Electronic Bidding"** through the website Praveen. **Thevar@auctiontiger.net** by the Service Provider **"M/s e-Procurement Technologies Limited-Auction Tiger", & Contact No: 9722778828, Mail id: telangana@auctiontiger.net** .

For more details contact **T.Jagannadham S/o T.Narayana Rao, Chief Manager, Bank of India, Asset Recovery Branch, 10-1-119/2, 3rd Floor, PTI Building, A.c.Guards, Hyderabad, Mobile No. 8978236311, assetrecoverybranch.telangana@bankofindia.co.in** for query, Inspection of Schedule Property, perusal of copies of the title deeds and latest Encumbrance Certificate to exercise due diligence and satisfy themselves about title of the property under Auction Sale.

**TERMS AND CONDITIONS**

1. The sale will be of the immovable property as mentioned in the schedule.
2. The reserve price below which the properties shall not be sold is **Rs.4,25,00,000/-**
3. The properties will be put for auction on 25.09.2025 from 11:00AM to 11:30AM.
4. No Officer or other person, having any duty to perform in connection with this sale shall however, either directly or indirectly bid for, acquire or attempt to acquire any interest in the property sold. The sale shall be subject to the conditions prescribed in the Second Schedule to the Income Tax Act, 1961, and the income tax certificate proceedings Rules 1962, the rules made there under.
5. Bidders are advised to go through the website Praveen. Thevar@auctiontiger.net for detailed terms and conditions of auction sale, procedure and application form etc... before submitting their Bids for taking part in the e-auction sale proceedings.
6. The particulars specified in the annexed schedule have been stated to the best of the information of the undersigned but the undersigned shall not be answerable for any error, mis-statement or omission in this proclamation.
7. The highest bidder shall be declared to be the purchaser of the property provided always that he is legally qualified to bid and provided further that the amount bid by him is not less than the reserve price. It shall be in the discretion of the undersigned to decline acceptance of the highest bid when the price offered appears so clearly inadequate so as to make it inadvisable to do so.
8. The EMD to the extent of 10% reserve price shall be deposited by the bidder by **23.09.2025** either by RTGS/NEFT/Funds Transfer to credit of **Account No.863090200000033 Name of the Account: INWARD OUTWARD Remittance Account and IFSC Code: BKID0008630 or by Demand Draft/Pay Order in favour of "Registrar", DRT-2, Hyderabad".**
9. The successful bidder shall have to pay 25% of the purchase consideration after adjustment of 10% EMD on being knocked down by next day i.e by 3.00 PM in the said account as per details mentioned in Para 8 above. If the next day is Holiday or Sunday, then on next working day. Balance 75% of the purchase consideration is to be remitted within 15 days from the date of auction.
10. In addition to the above, the purchaser shall also deposit poundage fee with **Registrar, DRT-2 Hyderabad @ 2% up to Rs. 1000/-** and @ 1% of the excess of the said amount of **Rs.1000/- through DD in favour of "Registrar DRT-2 Hyderabad".**
11. In case of default of payment within the prescribed period, the deposit, after defraying the expenses of the sale, may, if the undersigned thinks fit, shall be forfeited to the Government and the defaulting purchaser shall forfeit all claims to the property or to any part of the sum for which it may subsequently be sold. The property shall be resold, after the issue of fresh proclamation of sale.
12. Purchaser bidding for the property shall ensure to abide by the prevailing applicable laws. The property is being sold on: **"As is where is" and "As is what is" condition.** The bidders should make their own enquiries regarding ownership, encumbrances, charges or statutory dues such as taxes etc.. with respect to the property. It shall be deemed that the bidders have done their own due diligence before submitting the bids.
13. The property is being sold on **"As is where is & As is what is basis".**
14. The undersigned reserves the right to accept or reject any or all bids if found unreasonable or postpone the auction at any time without assigning any reason

**SPECIFICATION OF PROPERTY**

All that the piece and parcel of H.No.7-1-328 to 334 & 334/1/2 admeasuring 269.37sq.yds or 255.19sq.mts (existing land area is admeasuring 224.49 sq.yards after deducting 44.88 sq.yards for road widening) consisting of cellar, ground, first, second, third and fourth floors, with a plinth area of 7500sq.ft situated at Balkampet, Hyderabad, Telangana in the name of defendant No.4 by Virtue of Regd.WILL and Regd. Release Deed No.4466/1981 and **bounded by: North:** House of Sivaiah, **South:** Remaining portion of premises No.7-1-328 to 334 and 334/1/2, **East:** 20 ft Wide Road, **West:** Asphlath Road.

**DETAILS OF AUCTION**

| Date of Auction | Last of Bid Submission | Time of Auction | Reserve Price | 10% EMD Amount | Bid Increment Amount |
|---|---|---|---|---|---|
| 25-09-2025 | 23-09-2025 | 11:00 AM to 11:30 AM | 4,25,00,000/- | 42,50,000/- | 1,00,000/- |

Given under my hand & seal of this Tribunal at on this **18th day of August 2025.**

**Sd/- (PRASANT KANKRANIA)**
**RECOVERY OFFICER**
**DEBT RECOVERY TRIBUNAL-2, HYDERABAD-500001.**

అందరికీ మంచిగా ఉండాలనుకోవడం
అవకాశవాదమే తప్ప ఆచరణీయం కాదు.

-రామకృష్ణ పరమహంస

# సయోధ్య కుదిరేనా?


రష్యా ఉక్రెయిన్ యుద్ధం ఆగాలంటే పుతిన్ మెడతపేచీ పెడ్తున్నాడని నిన్న మొన్నటివరకు అన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పుతిన్‌తోభేటీ అయ్యాక ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ దిగిరాక తప్పదని హెచ్చరిస్తున్నారు. ట్రంప్‌యూటర్న్ తీసుకున్నట్లుంది. అంతకుముందు 'పుతిన్ తన మాట వినడం లేదని అక్కసు కొద్దీ జెలెన్‌స్కీని ఉదరగొట్టి పుతిన్ మీద యుద్ధానికి ఆయుధాలు సమకూరిస్తే యుద్ధానికి వెళ్లగలవా? అనే ధోరణిలో మాట్లాడారు. అప్పుడు రెచ్చగొట్టి ఇప్పుడు సముదాయించే మాటలు మాట్లాడడం ట్రంప్‌కే చెల్లింది. ఆయన చేష్టలకు అర్థాలుండవు. కానీ ఆయన ఎప్పుడూ ఒక మాట మీద నిలబడే మనిషి కాదన్నది అర్థమవుతుంది. అలస్కాలో ట్రంప్, పుతిన్‌ల మధ్య భేటీ శాంతి ఒప్పందాలపై ఎలాంటి కీలక నిర్ణయాలు లేకుండానే ముగిసింది. ఉక్రెయిన్, రష్యాలు నేరుగా శాంతి ఒప్పందం చేసుకోవడమే యుద్ధాన్ని ముగించేందుకు మేలైన మార్గాలని తన సొంత 'ట్రూత్' సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలు సారాంశం. ఒకరినొకరు స్తుతించుకునే వ్యాఖ్యానాలు ఈ భేటీ ప్రధాన ఆకర్షణ. 2022లో అమెరికా అధ్యక్షునిగా ట్రంప్ ఉంటే ఉక్రెయిన్ యుద్ధమే జరిగి ఉండేదికాదని పుతిన్ ట్రంప్‌ను కీర్తించారు. వారిద్దరి తాజా భేటీ ఉక్రెయిన్, రష్యా యుద్ధానికి తెరపడుతుందని, ఆశించిన ఉక్రెయిన్ ప్రజలకు రాజకీయనేతలకు నిరుత్సాహమే మిగిలింది. రష్యా విషయంలో ట్రంప్ జోక్యానికి ఏమాత్రం అవకాశమివ్వని పుతిన్ చాణక్యం బాగా బోధపడింది. కాగా మరోసారి చర్చలకు అవకాశముందని పుతిన్ ప్రకటన ఆశాజనకంగానే ఉంది. దీనిని బట్టి ఉక్రెయిన్, రష్యాలు ఏదో ఓ రోజు శాంతి ఒప్పందానికి సిద్ధమవుతాయని అనుకోవచ్చు. రష్యా ఆక్రమించుకున్న తమ భూభాగాల నుంచి వైదొలగాలని అనడంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఎంతో తెలివిగా చాకచక్యంగా చూసారు. రష్యా 12ఏళ్ల నాడు క్రిమియాను ఉక్రెయిన్ నుంచి స్వాధీనం చేసుకుందన్న విషయం అందరికీ తెలిసిందే. ఇదో జీడిపాకం వ్యవహారం. అయితే తాజాగా జెలెన్‌స్కీతో ట్రంప్‌ను కలిసివెళ్లాకఅన్ని అభయాలూ ఇచ్చి కూడా క్రిమియా గురించి నోరెత్తరాదని సూచించినట్లు తెలిసింది. ఇలాంటి అంశాల్లో జెలెన్‌స్కీ వైపు నుంచి సకారాత్మక అంగీకార ధోరణి ప్రకటిస్తేనే ముందుకు కదిలే అవకాశం ఉండొచ్చు. ఉక్రెయిన్ తన డిమాండ్లను వదులుకోవల్సిందేనని హితవు చెప్పిన ట్రంప్ రష్యా ఉక్రెయిన్‌ను అడుగుతున్న మరికొన్ని భూభాగాల విషయంలో ఎలా వ్యవహరించాలో ప్రస్తావించలేదు. మూడున్నరేళ్లుగా కొనసాగుతున్న యుద్ధానికి రేపోమాపో ముగింపు పలికే సమయం ఆసన్నమైందనే భావన అందరిలోనూ ఉంది. కానీ ఫలితం నిష్క్రియ. గతంలో ఫిబ్రవరిలో ట్రంప్, జెలెన్‌స్కీల భేటీలో వాగ్వాదం తప్ప జెలెన్‌స్కీ వద్దట్రంప్ ప్రతిపాదనలేవీ చెల్లలేదు. తర్వాత ఇన్నాళ్లకు భేటీ జరిగింది. గత భేటీలో ట్రంప్,జెలెన్‌స్కీ మధ్య పొత్తు పొసుగకపోవడంతో ఈసారి ఐరోపా దేశాల అగ్రనేతలు కూడా భాగస్వాములైనారు. అయితే ఉక్రెయిన్‌కు అమెరికా దళాలు, ఐరోపా దేశాలు బాసటగా వెన్నంటి ఉంటాయని ముక్తకంఠంతో జెలెన్‌స్కీకి భరోసా ఇచ్చారు. ఆఇరుదేశాల మధ్య శాంతి కోసం తమవంతు సాయం ఉంటుందని సంకేతాలు ఇచ్చారు. బలమైన సైన్యం ఆయుధాలు, శిక్షణ, నిఘా వ్యవస్థలు, తనకు తోడుగా నిలిస్తే చాలునని జెలెన్‌స్కీ సంతోషించాలి. ఇన్ని ప్రయోజనాలు జరుగుతున్నా పుతిన్ కేవలం కాల్పుల విరమణకు సిద్ధంగా లేరు. ఈ భేటీ జరుగుతున్న సమయంలోనే ఉక్రెయిన్‌పై రష్యా దాడులు జరిపి ఏడుగురిని పొట్టనపెట్టుకొంది. దానినే ఆసరాగా చేసుకొని ఉక్రెయిన్ అధ్యక్షుడు రష్యా దుశ్చర్యలను ట్రంప్ తదితర నేతల దృష్టికి తెచ్చారు. ఈ ఇరు దేశాల మధ్య శాంతి కోసం ఎన్నోదేశాల అధ్యక్షులు హాజరవడం అరుదైన విషయం. ట్రంప్‌తో భేటీ జరిగాకరష్యా అధ్యక్షుడు పుతిన్ సోమవారం భారత ప్రధాని మోడీతో ఫోన్‌లో మాట్లాడారు. దౌత్యం, శాంతి మార్గాల ద్వారా దేశాల శ్రేయస్సు కోసం ఒప్పందాలు చేసుకోవాలని పుతిన్‌కు మోడీ సూచించారు. ఎన్ని భరోసాలున్నా, ఎన్ని ప్రతిపాదనలున్నా పూచిక పుల్లంత భూభాగాన్ని కూడా వదులుకునేందుకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సిద్ధంగా లేరు. అయినా తాను ట్రంప్‌తో కలిసి పుతిన్‌తో త్రైపాక్షిక సమావేశం ద్వారానే యుద్ధ శాంతి జరుగగలదని జెలెన్‌స్కీ ఆశాభావం వ్యక్తం చేయడం కొసమెరుపు. భేటీ సవ్యంగా జరిగితే యుద్ధాన్ని ముగించేందుకు సహేతుకమైన అవకాశాలుంటాయని ట్రంప్ ఆశాభావం. పుతిన్‌కు కూడా దౌత్య, శాంతి మార్గాల ద్వారా శాంతి ఒప్పందాలు చేసుకోవడం మేలని భారత ప్రధాని నరేంద్రమోడీ హితబోధలు పనిచేయగలవు. వారి భేటీ సుగమం కావాలి. మూడున్నరేళ్లుగా యుద్ధంలో మునిగిన రష్యా ఉక్రెయిన్‌ల మధ్య శాంతి సమకూరాలని ఆకాంక్షలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. యుద్ధకాంక్ష ఉన్న చోట శాంతికి ఎన్ని దారులున్నా వారి ఆకాంక్షలు తీరే వరకు యుద్ధం ఆపేందుకు ఏఅవకాశాలు సానుకూలంగా కనిపించవన్నసూత్రం రష్యా, ఉక్రెయిన్‌ల యుద్ధానికి వర్తిస్తుంది. ఉక్రెయిన్‌కు నాటో కూటమి తరహాలో అమెరికా ఐరోపా దేశాలు రక్షణ భరోసా ఇచ్చినా తనకేమీ అభ్యంతరం లేదంటూ పుతిన్ ఫ్రీ హ్యాండ్ ఇవ్వడమే అమెరికా ఐరోపా సమాఖ్య చేయజూస్తున్న సయోధ్యకు మార్గమయ్యేందుకు కీలకం కానుంది. నాటోలో ఉక్రెయిన్ చేరకూడదన్న షరతును పుతిన్‌దాదాపు వదులుకున్నందున రష్యా,ఉక్రెయిన్‌లమధ్య శాంతి కుదిరేందుకు ఏ ఇతర అభ్యంతరాలు అడ్డుకావు.

మన ప్రవర్తనలో ముందుగా మార్పువస్తే, సహజంగానే ప్రపంచంలోనూ మార్పు వస్తుంది.



షేక్ స్పియర్

మిత భోజనం వల్ల ఆరోగ్యం, ఆయుష్షు, బలం, సుఖం, మంచితనం అనే ఆరు గుణాలు లభిస్తాయి.



అరిస్టాటిల్

# ఫిరాయింపులు ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ

**చట్టంలో ఉన్న లొసుగులు, లోపాలు, మినహా యింపులతో పార్టీలు మారుతున్న శాసనసభ్యులు తప్పించు కోగలుగుతున్నారు కానీ నైతికత ఒకటి ఉంటుంది ఆ నైతిక ప్రమాణాలను పాటిస్తే ఒక పార్టీ బీఫామ్‌పై గెలిచి మరొక పార్టీలోకి ఫిరాయించిన శాసనసభ్యుడు రాజీనామా చేయాలి. అలాగే సభాపతులు కేవలం చట్టం ప్రమాణికంగానే కాకుం డా కళ్లముందే పార్టీ మారిన వాస్తవాలు కనపడుతున్నాయి కాబట్టి పార్టీ మారిన శాసనసభ్యులను అనర్హులుగా ప్రకటించాలి. పార్టీలో నాయకులు సిద్ధాంతాల ప్రతిపదికను కాకుం డా అవకాశాలు అధికారం ప్రాతిపదికన పనిచేస్తున్నంతకాలం వలసలు ఫిరాయింపులు కొనసాగుతూనే ఉంటాయి. ఎలాంటి మినహాయింపులు లేకుండా పిరాయింపుల నిరోధక చట్టాన్ని కఠినంగా అమలు చేసినప్పుడే ఫిరాయింపులను నిరోధిం చగలుగుతారు. ప్రజాస్వామిక విలువలను కాపాడటానికి పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం మరింత పదును తేలాల్సిన అవసరం ఉంది.**



డాక్టర్ తిరునహరి శేషు

తెలంగాణ రాష్ట్రంలో 2023 శాసనసభ ఎన్నికల తరువాత పార్టీ మారిన 10మంది శాసన సభ్యుల అనర్హత పిటిషన్లపైమూడు నెలల లోపు నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ధర్మాసనం సూచనల నేపథ్యంలో పార్టీ ఫిరాయింపులు, ఫిరాయింపుదారులపై అనర్హత వేటు మరొక మారు రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిపోయింది. ఒకనాడు సిద్ధాంతాలు, భావజాల ప్రాతిపదికన పార్టీలు నాయకులు రాజకీయాలు చేస్తే నేడు మాత్రం అధికారం, అవకాశాల కోసమే నాయకులు రాజకీయాలుచేస్తున్నట్లుగా కనిపిస్తుంది. రాత్రికి రాత్రే కండువాలు మారుస్తూ పార్టీలు ఫిరాయిస్తున్న నాయకులతో రాజకీయ విలువలు మరింత దిగజారిపోతున్నాయి. ఒకనాడు హర్యానా, పంజాబ్ ఈశాన్య రాష్ట్రాలకి పరిమితమైన ఆయారాం, గయారామ్‌ల సంస్కృతి నేడు దేశవ్యాప్తంగా ఫిరాయింపు రాజకీయాలు పరాకాష్టకు చేరుకున్నాయి. రాష్ట్ర విభజన తరువాతతెలుగు రాష్ట్రాలలో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం అవకాశవాద అధికారదాహ రాజకీయాలకు ఫిరాయింపులకి కేంద్రంగా మారిపోయిందనే చెప్పాలి. 2014 తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల తరువాత కాంగ్రెస్, తెలుగుదేశం, బహుజన సమాజ్ పార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, సిపిఐ పార్టీలకు చెందిన 29 మంది శాసనసభ్యులు పార్టీ మారితే 2018 శాసనసభ ఎన్నికల తరువాత కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలకి చెందిన 14 మంది శాసనసభ్యులు అలాగే 2023 శాసనసభ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీకి చెందిన పది మంది శాసన సభ్యులు అంటే మొత్తం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన తర్వాత 53 మంది శాసనసభ్యులు పార్టీ ఫిరాయింపులకు పాల్పడినారు. కానీ విచిత్రం ఏంటంటే ఇప్పటివరకు పార్టీ ఫిరాయించిన ఏ ఒక్క శాసనసభ్యుడు పై అనర్హత వేటు పడలేదు. ఈ దశాబ్ద కాలంలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన పార్టీ ఫిరాయింపులు రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చేయనే చెప్పాలి. నాటి అధికార బిఆర్ఎస్ నేటి అధికార కాంగ్రెస్ పార్టీలు రెండూ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించాయనే అపఖ్యాతిని మూటగట్టుకున్నాయి. నాటి ప్రభుత్వంలో కీలకమైన ఉపముఖ్యమంత్రిగా వ్యవహరించిన వ్యక్తి పార్టీ ఫిరాయించటం నాటి శాసనసభ స్పీకర్ నేటి పార్టీ ఫిరాయింపుదారుడుగా ఉండటం కూడా తెలంగాణ రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపులు పరాకాష్టకు చేరాయనే భావన వ్యక్తం అవుతుంది. వివాదాస్పదమవుతున్న స్పీకర్లు చట్టపరంగా పార్టీ ఫిరాయించిన శాసనసభ్యులపై చర్యలు తీసుకునే విషయంలో స్పీకర్లు కాలయాపన చేస్తున్నారనే అభిప్రాయాలు కలుగుతున్నాయి. అనేక రాష్ట్రాలలో స్పీకర్లు వ్యవహరిస్తున్న తీరు పై వాదానికి బలం చేకూర్చుతుంది. నిర్ణయాలు తీసుకోవటంలో స్పీకర్లు ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క విధానాన్ని అనుసరిస్తున్నారనే విమర్శలు కూడా వస్తున్నాయి. 2023లో హిమాచల్‌ప్రదేశ్‌లో అధికార కాంగ్రెస్ పార్టీ నుండి ఆరుగురు శాసనసభ్యులు బిజెపిలోకి ఫిరాయిస్తే ఆ రాష్ట్ర శాసనసభ స్పీకర్ పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారంగా పార్టీఫిరాయించిన ఆరుగురు శాసనసభ్యులను అర్హులుగా ప్రకటించారు. కానీ అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నుండి అధికార కాంగ్రెస్ పార్టీలోకి 10 మంది శాసన సభ్యులు ఫిరాయిస్తే ఇప్పటివరకు వారిపై చర్యలు తీసుకోకపోవడం వివాదాస్పదమవుతున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004 శాసనసభ ఎన్నికల తరువాత టిఆర్ఎస్ పార్టీకి చెందిన పదిమంది శాసనసభ్యులు నాటి అధికార కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయిస్తే అనర్హత వేటు వేయకుండా తీవ్ర



జాప్యం చేసి శాసనసభ కాల పరిమితి ముగియటానికి కొద్ది నెలల ముందు పార్టీఫిరాయించిన వారిపై వేటువేసిన ఉదంతంతో పాటు ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో కూడా పార్టీ ఫిరాయించిన ఎనిమిది మంది శాసనసభ్యులపై కూడా అదే విధంగా వేటు వేసినారు. అనేక రాష్ట్రాలలో శాసనసభ స్పీకర్లు చట్ట నిబంధనల మేరకు ఫిరాయించిన శాసనసభ్యులపై చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలతో పాటు నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదనే ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి. చట్టం వచ్చినా ఆగని ఫిరాయింపులు పార్టీ ఫిరాయింపులకి అడ్డుకట్ట వేయాలనే తలంపుతో 1985లో 52వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం చేసి పదో షెడ్యూల్‌లో చేర్చినారు. ప్రారంభంలో చట్టం బలంగా పని చేసిందని చెప్పాలి. చట్టాన్ని మరింత బలోపేతం చేయటం కోసం 2003లో 91 వ రాజ్యాంగ సవరణ ద్వారా పదో షెడ్యూల్‌కి సవరణలు చేశారు కానీ చట్టంలో ఉన్న మినహాయింపులను అడ్డంపెట్టుకొని ఫిరాయింపులను కొనసాగిస్తూనే ఉన్నారు. ఫిరాయింపుల నిరోధక చట్టం వచ్చినతర్వాత ఫిరాయింపులు వ్యక్తిగత ఫిరాయింపుల స్థాయినుండి సామూహిక ఫిరాయింపుల స్థాయికి దారితీసిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సభ్యుని ఫిరాయింపుపై నిర్ణయం తీసుకునే అధికారం కేవలం సభాపతి స్పీకర్‌కి ఇవ్వటం ప్రధాన లోపంగా కనిపిస్తుంది. 2/3 వ వంతు సభ్యులు పార్టీ మారినప్పుడు చట్టంవర్తించకుండా మినహాయించటం కూడా సామూహిక ఫిరాయింపులను ప్రోత్సహించే నిబంధనగా మారిపోయింది. చట్టం వచ్చిన తర్వాత ఫిరాయింపులు ఆగలేదు కానీ ఫిరాయింపులరూపం మారిందనే చెప్పాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన ఈదశాబ్ద కాలంలో పార్టీలు ఫిరాయించిన ఏ ఒక్క శాసనసభ్యుడి పైనైనా వేటుపడిన దాఖలాలు లేవు. గతంలో పార్టీ మారిన శాసనసభ్యులు ఫిరాయింపుల నిరోధక చట్టానికి దొరకకుండా ముక్కుమడిగా పార్టీలు మారి అనర్హత వేటు నుండి తప్పించుకున్నారు. గత రెండు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ లెజిస్టేటివ్ పార్టీ బిఆర్ఎస్‌లో విలీనం కావడంతో ఫిరాయింపుల నిరోధక చట్ట పరిధిలోకి రాకుండా అనర్హత వేటునుండి తప్పించుకున్నారు కానీ ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ నుండి ఫిరాయించిన పదిమంది శాసనసభ్యులు ఫిరాయింపుల నిరోధక చట్ట పరిధిలోకి వస్తారు. 2023శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నుండి 39 మంది శాసనసభ్యులు విజయం సాధించారు. చట్టం ప్రకారంగా బిఆర్ఎస్ పార్టీ నుండి 26 మంది శాసనసభ్యులు పార్టీ ఫిరాయిస్తేనే వేటుపడకుండా తప్పించుకోగలుగుతారు కానీ పదిమంది శాసనసభ్యులుపార్టీ మారటం వలన వారిపై చట్ట ప్రకారంగా వేటుపడాలి. కానీ నిర్ణయాలు తీసుకునే అధికారం సభాపతిగా స్పీకర్‌కి ఉండటం వలన పార్టీ మారిన శాసనసభ్యులు ఇంతకాలం వేటు నుండి తప్పించుకోగలిగారు. పార్టీ మారిన పదిమంది శాసనసభ్యుల పైన వేటువేయాలని బిఆర్ఎస్ పార్టీ చట్టసభలను న్యాయస్థానాలలో పోరాటం చేస్తుంది. రాజ్యాంగం ప్రకారంగా కోర్టులకి ఉన్న పరిధి దృష్ట్యా స్పీకర్ తీసుకునే నిర్ణయాలలో కోర్టులు జోక్యం చేసుకోలేవు కాబట్టి సుప్రీంకోర్టు తెలంగాణ శాసనసభ స్పీకర్‌కి పార్టీ ఫిరాయించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది శాసనసభ్యులపైమూడు నెలల లోపు నిర్ణయం తీసుకోవాలని ఒక సూచన మాత్రమే చేసినది. కాబట్టి ఆ పది మంది శాసనసభ్యుల వివరణ మరొకసారి స్పీకర్ కోరి ఏదైనా నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. పార్టీ మారిన శాసనసభ్యులను అనర్హులుగా ప్రకటించే అధికారం చట్ట ప్రకారంగా కోర్టులకు లేదు కాబట్టి తుది నిర్ణయం స్పీకర్ మాత్రమే తీసుకోగలుగుతారు. పార్టీ ఫిరాయించిన శాసనసభ్యులపై వేటు పడటానికి ఒక్క అవకాశమే ఉంటే వేటునుండి తప్పించుకోవటానికి అనేక మార్గాలున్నాయి. చట్టంలో ఉన్న లొసుగులు, లోపాలు, మినహాయింపులతో పార్టీలు మారుతున్న శాసనసభ్యులు తప్పించుకోగలుగుతున్నారు కానీ నైతికత ఒకటి ఉంటుంది ఆ నైతిక ప్రమాణాలను పాటిస్తే ఒక పార్టీ బీఫామ్‌పై గెలిచి మరొక పార్టీలోకి ఫిరాయించిన శాసనసభ్యుడు రాజీనామాచేయాలి. అలాగే సభాపతులు కేవలం చట్టం ప్రమాణికంగానే కాకుండా కళ్లముందే పార్టీ మారిన వాస్తవాలు కనపడుతున్నాయి కాబట్టి పార్టీ మారిన శాసనసభ్యులను అనర్హులుగా ప్రకటించాలి. పార్టీలో నాయకులు సిద్ధాంతాల ప్రతిపదికను కాకుండా అవకాశాలు అధికారం ప్రాతిపదికన పనిచేస్తున్నంతకాలం వలసలు ఫిరాయింపులు కొనసాగుతూనే ఉంటాయి. ఎలాంటి మినహాయింపులు లేకుండా పిరాయింపుల నిరోధక చట్టాన్ని కఠినంగా అమలు చేసినప్పుడే ఫిరాయింపులను నిరోధించగలుగుతారు. ప్రజాస్వామిక విలువలను కాపాడటానికి పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం మరింత పదును తేలాల్సిన అవసరం ఉంది. ●

# పునరుత్పాదక ఇంధనాలే రేపటి శక్తికి నిధులు!

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జన్మదినం రోజున భారత ప్రభుత్వ పునరుత్పాదక శక్తి మంత్రిత్వశాఖ 2004 నుంచి ప్రతి ఏటా నిర్వహిస్తున్న జాతీయ పునరుత్పాదక శక్తి దినోత్సవం లేదా నేషనల్ రెన్యువబుల్ ఎనర్జీ డే పాటించడం జరుగుతున్నది. పునరుత్పాదక లేదా తరగని శక్తి వనరులను విరివిగా వాడుకోవడం, అవగాహన కలిపించడం, ప్రయోజనాలను వివరించడం, తరిగే శిలాజ ఇంధనాల వినియోగాన్ని క్రమంగా తగ్గించడం, పునరుత్పాదక శక్తిని సులభంగా ఉత్పత్తి చేయడం, పునరుత్పాదక శక్తి అభివృద్ధికి తగిన సాంకేతిక పరిజ్ఞానాలను మెరుగుపరచడం లాంటి అంశాలను సామాన్య జనాలకు వివరించడానికి ఈ వేదికలు ఉపయోగపడుతున్నాయి. 2025 జాతీయ పునరుత్పాదక శక్తి దినోత్సవం సందర్భంగా పోటీతత్వంతో తరగని ఇంధనాలను ఉత్పత్తి చేయడం, సమిష్టిగా శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడంతో పాటు వాతావరణ సమతుల్యతకు కృషి చేయడానికి నేటి ప్రభుత్వమే కాకుండా పౌర సమాజం కూడా నిరంతర కృషిని కొనసాగించాలి. సహజ వనరుల నుండి ఎంత కాలం వాడినా, ఎంత పరిమాణం ఉత్పత్తి చేసినా తరగని ఇంధన వనరుల ద్వారా ఉత్పత్తి చేసే శక్తిని పునరుత్పాదక లేదా తరగని శక్తి అని అంటాం. సూర్యరశ్మి (సౌర శక్తి), గాలి (పవన శక్తి), సముద్రం (అలల శక్తి), నదులు లేదా జలాశయాలు (జల విద్యుత్తు శక్తి), నీటి బుగ్గలు (భూ ఉష్ణశక్తి), బయోమాస్ (జీవ ఇంధనాలు) వంటి సహజ తరగని శక్తి వనరుల నుంచి ఉత్పన్నం చేస్తున్న శక్తిని పునరుత్పాదక లేదా తరగని శక్తి లేదా సాంప్రదాయేతర శక్తి" అని అర్థం చేసుకోవాలి. అనాదిగా మనం వాడుతున్న సాంప్రదాయ వనరులైన బొగ్గు, డీజిల్, పెట్రోల్, కిరోసిన్, వంట గ్యాస్ లాంటి వనరులను శిలాజ ఇంధనాలు లేదా సాంప్రదాయ తరిగే ఇంధనాలుగా పిలుస్తున్నాం. ఇవి ప్రకృతిలో పరిమితంగా ఉంటాయి. వీటిని వాడిన కొద్దీ క్రమంగా తగ్గుతాయి. కొంత కాలం తర్వాత ఈ వనరులు పూర్తిగా అయిపోవచ్చు. ఇలాంటి భూమి నుంచి లభించే శిలాజ ఇంధనాలను వాడినపుడు కార్బన్ ఉద్గారాలు విడుదల అవడం వల్ల భూతాపంతో పాటు పర్యావరణ కాలుష్య సమస్య కూడా ఉత్పన్నం అవుతున్నది. పునరుత్పాదక శక్తి వినియోగం ఫలితంగా వాతావరణ కాలుష్యం తగ్గడం, కార్బన్ ఉద్గారాలు తగ్గడంతో భూతాపం అదుపులో ఉండడం, నిరంతరం అందుబాటు ఉంటూ సుస్థిరాభివృద్ధికి దోహదపడడం, ఉద్యోగ ఉపాధులు కల్పించడం లాంటి పలు ప్రయోజనాలు కలుగుతాయి. నేటివరకుభారత దేశంలో ఉత్పత్తి అవుతున్న 452 గీగా వాట్ల విద్యుచ్ఛక్తిలో దాదాపు 46 శాతం (191 గీగా వాట్లు) పునరుత్పాదక శక్తి వినియోగపడుతున్నది. నేడు దేశవ్యాప్తంగా 203 గీగావాట్ల విద్యుత్తు తరగని ఇంధన వనరుల నుంచి ఉత్పత్తి అవుతుండగా, 2030 నాటికి 500 గీగా వాట్ల సామర్థ్యానికి పెంచాలని ప్రభుత్వం ప్రణాళికలు వేస్తున్నది. ప్రపంచ దేశాల్లో అధికంగా పునరుత్పాదక శక్తి ఉత్పత్తి చేస్తున్న దేశాల జాబితాలో (అమెరికా, చైనా, బ్రెజిల్ తర్వాత) భారత్‌కు 4వ స్థానం లభించడం హర్షదాయకం. ●

# ప్రజావాక్కు



### నీతి లేని చదువు జీతాల చేటు

రక్తి లేని యాట రాత్రి నిద్దుర చేటు, భక్తి లేని పూజ పత్రి చేటు, నీతిలేని చదువు జీతాల చేటురా అని తెలుగుబాల శతకంలో కరుణశ్రీ చెప్పినట్లు నీతి లేని చదువులే ఎక్కువౌతున్నాయి. సార్వత్రిక విద్యలు, ఒకే సంవత్సరంలో రెండు సంవత్సరాల ఇంటర్, ఒకే ఏడాదిలో మూడు సంవత్సరాల డిగ్రీ,రెండు సంవత్సరాల పి.జి.కోర్స్ చదవకుండానే సర్టిఫికేట్,డబ్బులకుడాక్టరేట్ పట్టాలతో? ప్రమోషన్ల కోసంపరపతిని, ధనాన్ని వినియోగించి మీది మీదికి ఉన్నతోద్యోగులుగా కీలకమైన స్థానాల్లో స్థిరపడి, మాతృ సంస్థలకు చేయవలసిన పనుల నైపుణ్యం కొరవడి, దానిని కప్పిపుచ్చుకోవడానికి, వారి ఉన్నతోద్యోగ ఆధిక్యాన్ని ప్రదర్శించుకోవడానికి సంస్థలోని ఇతర నిజాయితీగా పని చేసిన ఉద్యోగుల చెడ్డచేస్తూ గొప్పవారిగా చెలామణీ అవుతుంటారు. వీరు వచ్చిన మార్గం అక్రమం కావున ఫ్రాడ్ పాలకులుగా మారుతారు.

- డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

### మోసపోతున్న భక్తులు

ప్రపంచంలో అతి పెద్ద వైభవ ప్రాచుర్యం కల్గిన దేవుడు తిరుపతి నారాయణుడు. దాని పరిపాలన పరిధి కూడా అంతే. ధనంతో ప్రమేయం లేకుండా ఏ ఏర్పాట్లు అయినా సులువుగా చేయొచ్చు. గానీ భక్తులదర్శనానికి దేవస్థానం వసతిగానీ ప్రత్యేకదర్శన టిక్కెట్లు గానీఆన్లైన్‌లో భక్తులకు మోసగించి నకిలీ ఫేస్బుక్ లేక ఇంటర్నెట్‌లో చదువుకున్న వారినిసైతందగా చేస్తున్నారు. ఇక్కడ భక్తుల అతితోందర, అజ్ఞానం ఉండొచ్చు. గానీ వారికి ఆవెబ్సైట్లు, వగైరా ఎలా పొందుచున్నారు ఆశ్చర్యం తప్పదు. ఎన్ని సూచనలు ఇచ్చినా, దేవస్థానం నిఘా వ్యవస్థ తగిన చర్యలు చేయాలి. ఏ సడలింపు లేకుండా వారి ఆగడాలను అరికట్టాలి.

- బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

### విపత్తులను ముందే గుర్తించాలి

ప్రపంచంలో వచ్చేసమస్యలను విపత్తులనుగుర్తించి ప్రభుత్వాలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటేఆస్తి, ప్రాణనష్టాలు జరిగే అవకాశంఉంది. ముఖ్యంగా తుఫానులు, భూకంపాలు, సునామీలు,ప్రకృతి ప్రళయాలు, కాలుష్యం, కార్చిచ్చులు, లావాలు, తదితర విపత్తులనుండి బయటపడేందుకు ప్రజలను అప్రమత్తం చేయాలి. ప్రభుత్వాలు ముందస్తు చర్యలు తీసుకోవాలి.

- డి. చాంద్ బాషా, కర్నూలు

### సమస్యకు పరిష్కారం చూపాలి

ఆగస్టు 15వ తారీకున ట్రంప్‌కు పుతిన్‌కు మధ్య అమెరికాలోని అలాస్కా రాష్ట్రంలో ఉక్రెయిన్ రష్యాల మధ్య యుద్ధ పరిసమాప్తికోసం జరిగినచర్చలు ఫలప్రదమయ్యాయని ఇద్దరు మహా నేతలు చెప్పుకున్నారు. కాని యుద్ధం ఆపడానికి రష్యా అధినేత పూర్తిగా సమ్మతించినట్టు లేదు. ఉక్రెయిన్ అధినేత జలెన్ స్కీ లేకుండాసంధి ఏలాసాధ్యం? యుద్ధాలు చేసుకుంటున్న దేశాలు స్వయంగా ఒప్పందాలు చేసుకుంటేనే కదా సమస్యలు సమసిపోయేది. ఉక్రెయిన్‌లోఆపారంగా లభించే భూగర్భసంపద అమెరికాకు కావాలి. అందుకోసం యుద్ధం ఆపాలి. ఈ యుద్ధంలో ఇరు దేశాలకు చెందిన వేలాది మంది సైనికులు, అమాయక పౌరులు ప్రాణాలు పోతున్నాయి. ఆస్తులు, ఆయుధాలు, ఆర్థిక వ్యవస్థ నాశనమోతున్నాయి. జలెన్ స్కీ కోరుతున్నట్లు భారత ప్రధాని నరేంద్ర మోడీ కూడా చర్చల్లో పాల్గొంటేనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందేమోననిపిస్తోంది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### సవాలు విసురుతున్న ప్రకృతి విపత్తు

మేఘ విస్ఫోటనం అనేది వాతావరణశాస్త్రంలో అత్యంత విధ్వంసకరమైన ప్రకృతి విలయ ఘటనల్లో ఒకటి. ఇది తక్కువ కాలవ్యవధిలో, స్వల్పవిస్తీర్ణంలో అసాధారణ వర్షపాతం కురిసే పరిస్థితి. శాస్త్రీయంగా, 1015చ.కి.మీ.పరిధిలో గంట వ్యవధిలో 10 సెం.మీ. కంటే ఎక్కువ వర్షం పడితే దానిని మేఘ విస్ఫోటనంగా నిర్వచిస్తారు. సాధారణ వర్షం క్రమంగా కురుస్తుంది. అయితే మేఘ విస్ఫోటనంలో నీరు ఒక్కసారిగా కురవడం వల్ల నాశనం విపరీతమవుతుంది. పర్వత ప్రాంతాలు, లోయలు, పర్యావరణ సున్నిత భూభాగాల్లో ఇవిఎక్కువగా చోటుచేసుకునే ప్రాంతాలు. ఒరోగ్రాఫిక్ లిఫ్టింగ్, కాన్వెక్టివ్ అస్థిరత్వం, మాన్సూన్ ప్రభావం, గ్లోబల్ వార్మింగ్, వాతావరణ సంఘర్షణ వంటి కారకాలు దీనికి ప్రాథమిక శక్తులుగా నిలుస్తాయి.

- వెంకట రమణ గిలకత్తుల, హైదరాబాద్

### ఓట్ల చోరీ

నిత్య జీవితంలో ప్రజాస్వామికరణ ప్రజాస్వామ్యం అనే మాటను విరివిగా వాడుతుంటాము. ఆ ప్రజాస్వామికరణ నిలబడడానికి పౌరులకు అధికారణ 324 ద్వారా రాజ్యాంగ రూపకర్తలు ఇచ్చారుకదా. మరి ఎందుకు పౌరులు బ్రతికుండగానే చంపివేస్తున్నారు అనేది ఒక అంశం. ఇకపోతే కర్ణాటకలోని ఒక నియోజక వర్గంలోనే ఒక లక్ష ఓట్ల దాకా ఓట్ల చోరీ జరిగింది.

-భారత అవినాష్, జనగామ

మన వి | ఎడిట్ పేజీకి..


ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# కొత్త చరిత్ర లిఖించే సామర్థ్యం యువతకే


డి జె మోహన రావు

భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా కలిగిన దేశం. తాజా నివేదికల ప్రకారం, మన దేశం మొత్తం జనాభాలో 15 నుండి 29ఏళ్ల వయస్సుగల యువ జనాభా 42కోట్ల మంది ఉన్నారు. వీరు మొత్తం జనాభాలో సుమారు 29శాతం ఉన్నారు. భారతదేశ భవిష్యత్తుకు యువతే మూల స్తంభాలు. వారి కలలు, ఆశయాలు, శక్తి దేశాభివృద్ధికి చోదక శక్తులు. నేటి యువత కేవలం రేపటి నాయకులు మాత్రమే కాదు, నేటి మార్పులకూ నాయకులు. సాంకేతికతను, సృజనాత్మకతను ఉపయోగించి దేశాన్ని సరికొత్త శిఖరాలకు చేరుస్తున్నారు. కష్టాలకు వెరవని ధైర్యం, సరికొత్త ఆలోచనలతో ముందుకు సాగే పట్టుదల, సమాజంలో మార్పు తీసుకురావాలన్న తపన ఇవే భారత యువతకు ఉన్న ముఖ్య లక్షణాలు. అవకాశాలను అందిపుచ్చుకుంటూ, సవాళ్లను ఎదుర్కొంటూ, భారత యువత కొత్త చరిత్రను లిఖిస్తోంది. వారి శక్తి, సామర్థ్యం దేశ ప్రగతికి కొత్త దిశానిర్దేశం చేస్తాయి. ప్రస్తుత యువత వివిధ దేశాల యువతతో కలిసి వాతావరణ మార్పు, టెర్రరిజం, ఆర్థిక అసమానతలు వంటి అంతర్జాతీయ సమస్యలపై పని చేస్తున్నారు. ఐక్యరాజ్యసమితి యూత్ ఫోరం వంటి అంతర్జాతీయ వేదికలపై మాతృదేశ గళాన్నివినిపిస్తున్నారు. సాంకేతికతను ఉపయోగించి యువ పారిశ్రామికవేత్తలు కొత్త స్టార్టప్‌లను స్థాపించి, సామాజిక సమస్యలకు వినూత్న పరిష్కారాలను అందిస్తున్నారు. ఈ సానుకూల అంశాలతో పాటు, తమ కలలు, ఆకాంక్షలను నెరవేర్చుకోవడానికి యువత కొన్ని సవాళ్లను కూడా ఎదుర్కొంటున్నారు. ఈ సవాళ్లు కేవలం వ్యక్తిగత సమస్యలు కాదు. భారతీయ విద్యా వ్యవస్థ సిద్ధాంతపరమైన జ్ఞానానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది. కానీ పరిశ్రమలకు అవసరమైన ఆచరణాత్మక నైపుణ్యాలను అందించడంలోవిఫలమవుతోంది. దీని ఫలితంగా, ఉన్నత విద్య పూర్తి చేసిన యువతలో కూడా నిరుద్యోగ రేటు ఎక్కువగా ఉంది. పట్టభద్రులలో నిరుద్యోగ రేటు 29.1 గా ఉందని అంతర్జాతీయ కార్మిక సంస్థ భారతదేశ ఉపాధి నివేదిక 2024 తెలిపింది. ఇది వారి నైపుణ్యాలకు, ఉద్యోగ మార్కెట్ అవసరాలకు మధ్య ఉన్న అంతరాన్ని స్పష్టంగా సూచిస్తోంది. ఉద్యోగ లేమి, ఆర్థిక అనిశ్చితి, సామాజిక ఒత్తిళ్లు, పోటీ వాతావరణం వంటివి యువతపై తీవ్రమైన మానసిక ఒత్తిడిని పెంచుతున్నాయి. జాతీయ నేర గణాంక సంస్థ గణాంకాల ప్రకారం, దేశంలో రోజుకు సుమారు 30మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఇది యువతలో పెరుగుతున్న మానసిక ఆరోగ్య సమస్యలకు, తగిన మద్దతు వ్యవస్థ లేకపోవడానికి స్పష్టమైన నిదర్శనం. భారతదేశం డిజిటల్ విప్లవంలో దూసుకుపోతున్నప్పటికీ, గ్రామీణ, పట్టణ యువత మధ్య డిజిటల్ విభజన ఇంకా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ కనెక్టివిటీ, స్మార్ట్‌ఫోన్ల లభ్యత తక్కువగా ఉన్నాయి. ఇది వారికి ఆన్‌లైన్ విద్య, ఉద్యోగ అవకాశాలు, సమా



చారం అందుబాటులోకి రాకుండా అడ్డుకుంటోంది. 2023లో సెంటర్ ఫర్ డిజిటల్ ఫైనాన్షియల్ ఇంక్లూజన్ విడుదల చేసిన నివేదిక ప్రకారం, గ్రామీణ యువతలో కేవలం 35 మందికి మాత్రమే ఇంటర్నెట్ సౌకర్యం అందుబాటులో ఉంది. యువత జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ, రాజకీయ నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో వారి భాగస్వామ్యం తక్కువగా ఉంది. రాజకీయ రంగంలో మార్పులు తీసుకురావాలన్న ఆసక్తి ఉన్నప్పటికీ, అందుకు తగిన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం లభించడం లేదు. దీనివల్ల విధానాల రూపకల్పన, అమలులో తమ గళాన్ని వినిపించలేకపోతున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రాజెక్టుల వంటి వాటిలో అవినీతి కారణంగా యువత నిరాశకు గురవుతున్నారు. మెరిట్ ఉన్నప్పటికీ, సరైన అవకాశాలు లభించకపోవడం వారిలో అసంతృప్తిని పెంచుతోంది. పారదర్శకత లోపించడంవల్ల ప్రభుత్వ వ్యవస్థలపై వారికి నమ్మకం సన్నగిల్లుతోంది. మహిళా యువత ఇంకా అనేక రంగాల్లో అసమానతలను ఎదుర్కొంటున్నారు. విద్య, ఉద్యోగ అవకాశాలు, సమాజంలో గుర్తింపు వంటి విషయాల్లో వారికి పురుషులతో సమాన అవకాశాలు లభించడం లేదు. ఇది దేశ అభివృద్ధికి ఒకపెద్ద అడ్డంకిగా ఉంది. నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడానికి, పాఠ్య ప్రణాళికలో మార్పులు తీసుకురావాలి. భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా విద్యా వ్యవస్థను సంస్కరించాలి. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఆచరణాత్మక శిక్షణ, ఇంటర్న్‌షిప్‌లను తప్పనిసరి చేయాలి. స్కిల్ ఇండియా మిషన్ వంటి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలి. విద్యా సంస్థలు, కార్యాలయాల్లో మానసిక ఆరోగ్య కౌన్సిలింగ్, అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి. యువతకు సహాయం అందించే హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేసి, వాటి గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో హైస్పీడ్ ఇంటర్నెట్ సదుపాయాన్ని విస్తరించాలి. డిజిటల్ అక్షరాస్యతను పెంచేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో కార్యక్రమాలను చేపట్టాలి. ఉపాధి అవకాశాలను కల్పించడానికి స్టార్టప్‌లను, చిన్న మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించాలి. వీటికి అవసరమైన ఆర్థిక వనరులు, సరళమైన రుణ విధానాలను అందుబాటులోకి తీసుకురావాలి. పాఠశాలలు, కళాశాలల్లో రాజకీయ వ్యవస్థ, పౌర బాధ్యతలపై అవగాహన కల్పించాలి. యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించడానికి యువ పార్లమెంట్‌లు, డిబేట్‌ల వంటి కార్యక్రమాలను నిర్వహించాలి. రాజకీయ నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో యువత భాగస్వామ్యాన్ని పెంచాలి. పంచాయతీల నుండి పార్లమెంట్ వరకు యువతకు మరింత ప్రాతినిధ్యం కల్పించాలి. ప్రభుత్వ వ్యవస్థల్లో పారదర్శకతను పెంచడానికి డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించాలి. ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు, ప్రాజెక్టుల కేటాయింపుల్లో పారదర్శకతను కచ్చితంగా పాటించాలి. అవినీతికి వ్యతిరేకంగా పోరాడే యువ సంస్థలకు మద్దతు ఇవ్వాలి. పాఠశాలల నుంచే లింగ సమానత్వం గురించి బోధించాలి. మహిళా యువతకు విద్య, ఉపాధిలో సమాన అవకాశాలు కల్పించాలి. ఉద్యోగాల్లో లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించే చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. రేపటి భారతదేశానికి పునాదులు వేయగల యువత భవిష్యత్తుకు సంబంధించిన సవాళ్ళను పరిష్కరించడం ద్వారా, మన దేశంలోని యువత శక్తిని పూర్తిగా వినియోగించుకోవచ్చు. ఇది దేశాన్ని సుస్థిర అభివృద్ధి లక్ష్యాల దిశగా వేగంగా నడిపిస్తుంది. ●

# 6 వేల విద్యార్థి వీసాలు రద్దు!



## అమెరికా ప్రభుత్వం తాజా నిర్ణయం

### నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు: ట్రంప్

**వాషింగ్టన్, ఆగస్టు 19:** అమెరికాలో నిబంధనలు ఉల్లంఘించిన విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకొంటున్నారు. తాజాగా 6,000 మంది అంతర్జాతీయ విద్యార్థుల వీసాలను రద్దు చేసినట్లు బిబిసి రిపోర్టులో పేర్కొంది. అమెరికా విదేశాంగ శాఖ ఈ విషయాన్ని వెల్లడించినట్లు తెలిపింది. 4,000 మంది దేశ చట్టాలు ఉల్లంఘించడం, దాడులు, మత్తులో డ్రైవింగ్, దోపిడీలకు పాల్పడటం వంటివి చేసినట్లు తెలుస్తోంది. అమెరికా చట్టాల్లోని ఐఎన్ఎ 3బి కింద ఉగ్రవాదానికి పాల్పడిన దాదాపు 300 మంది కూడా ఈ జాబితాలో ఉన్నారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభంలో ఈ వీసాల రద్దు వ్యవహారం వెలుగులోని రావడం గమనార్హం.

ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించాక దేశంలో ఉన్నత విద్యా వ్యవస్థను పునర్ వ్యవస్థీకరించే పనిలో పడ్డారు. ప్రధాన విశ్వవిద్యాయాలను లక్ష్యంగా చేసుకొని తీవ్రస్థాయిలో పాలసీల మార్పులు చేపట్టారు. ఇవి అంతర్జాతీయ విద్యార్థులపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. తొలుత జనవరిలో యాంటీ సెమిటిజిమ్‌ను (యూదులపై వ్యతిరేకత) అరికట్టేలా బిల్లును పాస్‌చేశారు. అంతర్జాతీయ విద్యార్థులు పాలస్తీనాకు మద్దతుగా ఆందోళనలు చేపడితే ఈ ఆదేశాల ప్రకారం వారిని దేశ బహిష్కరణ చేయవచ్చు.

విదేశీ విద్యార్థులకు కొత్త ఇంటర్వ్యూల షెడ్యూల్‌ను నిలిపివేస్తూ జూన్‌లో ట్రంప్ కార్యవర్గం నిర్ణయం తీసుకొంది. అనంతరం సోషల్ మీడియా వెట్టింగ్‌ను కఠినతరం చేశారు. ఫారెన్ స్టూడెంట్స్ కచ్చితంగా వారి సామాజిక మాధ్యమ ఖాతాలు బహిర్గతం చేయాలని ఆదేశించారు. విద్యార్థుల పోస్టులు, కామెంట్లు, లైక్‌లను అమెరికా అధికారులు పరిశీలించి.. వారు జాతీయ భద్రతకు ముప్పు కాదు అని భావిస్తే మాత్రమే వీసా ప్రక్రియలో ముందుకువెళతారు. ఇక కీలక విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలకు కేటాయించిన నిధుల్లో కోత విధించారు. క్యాంపస్‌ల్లో పాలస్తీనా అనుకూల ఆందోళనల్లో పాల్గొన్న చాలామంది విదేశీ విద్యార్థులను అరెస్టు చేయించారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ విద్యార్థులను నియమించుకోకుండా బ్లాక్ చేశారు. ఈ క్రమంలో ట్రంప్ కార్యవర్గం, విశ్వవిద్యాలయం మధ్య న్యాయపోరాటం మొదలైంది.

గతేడాది గణాంకాల ప్రకారం.. దాదాపు 10 లక్షల మందికిపైగా అంతర్జాతీయ విద్యార్థులు అమెరికాలో చదువుతున్నారు. వారి నుంచి దాదాపు 43.8 బిలియన్ డాలర్లు అమెరికాకు లభించాయని ఎన్ఎఫ్ఎస్ఎ అసోసియేషన్ వెల్లడించింది. దేశంలోని మొత్తం విద్యార్థుల్లో వీరు 6 శాతం వరకు ఉంటారు.



## యుఎస్-ద.కొరియా సైనిక విన్యాసాలు

### ఉత్తర కొరియా నియంత కిమ్ కన్నెర్ర

**ప్యాంగ్‌యాంగ్, ఆగస్టు 19:** అమెరికా, దక్షిణ కొరియా సైనిక విన్యాసాలపై ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ మళ్లీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తమ అణ్వాయుధ దళాన్ని విస్తృతం చేస్తానని వ్యాఖ్యానించారు. అణ్వాయుధ సామర్థ్యం కలిగిన అధునాతన యుద్ధనౌకను పరిశీలించిన కిమ్. ప్రత్యర్థుల సైనిక విన్యాసాలు శత్రుత్వాన్ని పెంచేవేనని అన్నారు. అమెరికా, ద.కొరియా చేపడుతున్న సైనిక కసరత్తులను దండయాత్రకు సన్నాహాలుగా వాదిస్తున్న కిమ్.. తన సైనిక, అణ్వాయుధ కార్యక్రమాలను సమర్థించుకుంటున్నారు. ఈ క్రమంలోనే అణుసామర్థ్యం కలిగిన చో హ్యోన్ అనే యుద్ధనౌకను తాజాగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యర్థుల సైనిక కసరత్తులు శత్రుత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని, యుద్ధాన్ని ప్రేరేపించేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవి మునుపటి కంటే ఎక్కువ ఉద్రిక్తతలు పెంచేవిగా ఉన్నాయని, వాటికి దీటుగా ప్రతిస్పందించేందుకు తాము కూడా సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. 'ఉ. కొరియా చుట్టూ భద్రతా పరిస్థితులు రోజురోజుకు మరింత ఉద్రిక్తంగా మారుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఇప్పటికే ఉన్న సైనిక, అణు సామర్థ్యాలను వేగంగా మరింత విస్తరించుకోవాల్సిన అవసరం ఉంది' అని కిమ్ పేర్కొన్నట్లు ఉత్తరకొరియా అధికార వార్తా సంస్థ కెసిఎన్ఎ వెల్లడించింది. ఉత్తర కొరియా నుంచి పొంచి వున్న ముప్పును ఎదుర్కొనేందుకు సన్నద్ధమవుతున్న అమెరికా, దక్షిణ కొరియా బలగాలు.. వార్షిక సైనిక విన్యాసాలను భారీ స్థాయిలో నిర్వహిస్తున్నాయి. 11 రోజులపాటు కొనసాగే ఈకసరత్తుల్లో సియోల్‌కు చెందిన 18 వేల మందితో సహా మొత్తం 21వేల మంది సైనికులు పాల్గొంటున్నారు. క్షేత్రస్థాయి శిక్షణ, కంప్యూటర్ సిమ్యులేటెడ్ కమాండ్ పోస్టుతో పాటు ఆయుధ పరీక్షలు కూడా నిర్వహించనున్నారు.

## కాంగోలో ఊచకోత

### 52 మందిని నరికేసిన రెబల్స్

**కిన్‌షాస, ఆగస్టు 19:** ఆఫ్రికా దేశమైన కాంగోలో ఇస్లామిక్ స్టేట్ మద్దతు కలిగిన తిరుగుబాటుదారులు రెచ్చిపోయారు. కత్తులు, గొడ్డళ్లతో 52 మందిని నరికి చంపారు. ఈ విషయాన్ని స్థానిక అధికారులు తెలిపారు. కాంగో దళాల చేతిలో ఓటమి పాలవడంతో రగిలిపోయిన అలైట్ డెమోక్రటిక్ ఫోర్సెస్ (ఎడిఎఫ్) సభ్యులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని అక్కడి అధికారి తెలిపారు. బెని, లుబెరో ప్రాంతాల్లోని పౌరులపై ఎడిఎఫ్ తిరుగుబాటుదారులు దాడికి పాల్పడినట్లు వెల్లడించారు. నిద్రపోతున్న ప్రజలను లేపి.. తాళ్లతో చేతులు కట్టి కత్తులు, గొడ్డళ్లతో అతికిరాతకంగా నరికి చంపారన్నారు. మెలియా గ్రామంలోనే దాదాపు 30 మంది ప్రాణాలు తీశారన్నారు. ఎనిమిది మంది మహిళలు, ఇద్దరు చిన్నారులతోసహా మొత్తం 52 మంది ప్రాణాలు కోల్పోయినట్లు వివరించారు. ఇళ్లకు కూడా నిప్పంటించారని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఇటీవల ఓ కాథ్యలిక్ చర్చి ప్రాంగణంలో తిరుగుబాటుదారులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 38 మంది ప్రాణాలుకోల్పోయారు. ఇస్లామిక్ స్టేట్‌తో ముడిపడి ఉన్న తిరుగుబాటు సంస్థ ఎడిఎఫ్. ఈ సంస్థ ఉగాండా, డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. పౌరులే లక్ష్యంగా కొన్నేళ్లుగా దాడులకు పాల్పడుతోంది. 2013నుంచి ఇప్పటి వరకు దాదాపు ఆరు వేల మందికిపైగా బలిగొన్నట్లు నివేదికలుఉన్నాయి. ఎడిఎఫ్‌పై అమెరికా, ఐరాస భద్రతామండలిలు ఆంక్షలు విధించాయి.

## అభిప్రాయం చెప్తాం.. తీర్పు ఇవ్వం

### తమిళనాడు కేసుపై స్పష్టం చేసిన సిజెఐ



**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** తమిళనాడు కేసుపై తమ బెంచ్ అభిప్రాయం వెల్లడిస్తుందే కానీ తీర్పు ఇవ్వదని సుప్రీంకోర్టు సిజెఐ బిఆర్ గవాయ్ పేర్కొన్నారు. రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులను రాష్ట్రపతి నిర్దిష్ట గడువులోగా తేల్చాలని కోర్టులు నిర్దేశించవచ్చా అన్న అంశంపై సుప్రీంకోర్టు విచారణ ప్రారంభించింది. తొలుత ఈ పిటిషన్‌ను విచారణకు చేపట్టడంపై ఉన్న అర్హతలను వింటామని చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా బిఆర్ గవాయ్ వెల్లడించారు. దీనిపై సీనియర్ న్యాయవాది కెకె వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ అంశంలో చాలా విషయాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200ను చూడాలని పేర్కొన్నారు. పంజాబ్, తమిళనాడు, తెలంగాణ కేసుల్లో వీలైనంత త్వరగా అన్న పదంవల్ల జాప్యం చోటుచేసుకొందన్నారు. తమిళనాడు కేసు వల్ల ఇప్పుడుగడువు విధించారని వెల్లడించారు. దీనిపై సిజెఐ స్పందిస్తూ స్వయంగా రాష్ట్రపతి దీనిపై రిఫరెన్స్ అడిగారు. దీనిలో మీకున్న సమస్య ఏమిటని ఆయన ప్రశ్నించారు. మరోవైపు అటార్నీ జనరల్ వెంకటరమణి స్పందిస్తూ తాము రాజ్యాంగ ధర్మాసనం పరిశీలన కోరతున్నామని చెప్పారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ వాదనలు కూడా విన్న సిజెఐ గవాయ్ స్పందిస్తూ తాము కేవలం అభిప్రాయాలు మాత్రమే చెబుతామని తమిళనాడు కేసుపై తీర్పు మాత్రం ఇవ్వమని పేర్కొన్నారు. మరో న్యాయమూర్తి జస్టిస్ పిఎస్ నరసింహా కూడా తమబెంచ్ కేవలం అభిప్రాయం మాత్రమే వెల్లడిస్తుందని, అది తమిళనాడు కేసు జడ్జిమెంట్‌పై ఎలాంటి ప్రభావం చూపదని పేర్కొన్నారు.

తమిళనాడు శాసనసభ ఆమోదించిన 10 బిల్లులలను ఆ రాష్ట్ర గవర్నరు ఆర్ఎన్‌రవి ఆమోదించకుండా తన వద్దే ఉంచుకోవడం సరికాదని ఈ యేడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రాష్ట్రాలు పంపే బిల్లులను రాష్ట్రపతి, గవర్నర్ గరిష్టంగా మూడు నెలల్లోగా ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని నిర్దేశించింది. ఈతీర్పు తర్వాత కూడా గవర్నర్లు బిల్లులపై జాప్యం చేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని నేరుగా ఆశ్రయించవచ్చని, గవర్నర్ల నిష్క్రియాపరత్వం న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని స్పష్టం చేసింది. రాజ్యాంగ అధికరణం 142 ద్వారా అటువంటి సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టు ఉందని జస్టిస్ జెబిపార్దీవాలా, జస్టిస్ ఆర్. మహదేవన్ ధర్మాసనం తేల్చి చెప్పింది.

గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ అంశంలో గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించడంపై భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందిస్తూ రాజ్యాంగంలో అలాంటి నిబంధనేదీ లేనప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ఎలా ఇచ్చిందని ప్రశ్నించారు. అనంతరం దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం గడువు విధించడంపై అభిప్రాయాలు తెలియచేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. ఇప్పటికే దీనిపై కేంద్రం స్పందించింది. ఒక రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులపై చర్యలు తీసుకోవడానికి రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించడం రాజ్యాంగపరమైన గందరగోళానికి దారి తీస్తుందని సుప్రీంకోర్టుకు తెలియచేసింది. అలాచేయడం ప్రభుత్వం తనకు రాజ్యాంగం ఇవ్వని అధికారాన్ని అందిపుచ్చుకుని చెల్లాయించినట్లువుతుందని పేర్కొంది.

## నెలాఖరులో ప్రధాని చైనా పర్యటన: దోవల్

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ నెలలో చైనాలో పర్యటించనున్నట్లు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ వెల్లడించారు. భారత్ పర్యటనలో ఉన్న చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో భేటీ సందర్భంగా దోవల్ ఈ విషయాన్ని ధృవీకరించారు. తియాంజిన్ నగరంలో ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనున్న షాంఘై సహకార సంస్థ సదస్సులో ప్రధాని మోడీ పాల్గొననున్నారని చెప్పారు. చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యీతో 24వ ప్రత్యేక ప్రతినిధుల స్థాయి చర్చలు ఢిల్లీలో జరిగాయి. ఈ సందర్భంగా అజిత్ దోడల్ మాట్లాడుతూ గడిచిన తొమ్మిది నెలల్లో సరిహద్దుల్లో పరిస్థితులు మెరుగుపడ్డాయని, ప్రస్తుతం అక్కడ ప్రశాంత వాతావరణం కొనసాగుతుందన్నారు. తాజా ద్వైపాక్షిక చర్చలకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్న ఆయన ఇరు దేశాధినేతలు కజాన్‌లో భేటీకావడం ఉద్రిక్తతలను తగ్గించిందన్నారు. చైనాలోజరిగే ఎస్‌సిఒసదస్సుకు ప్రధాని మోడీ హాజరవుతున్నారని అధికారికంగా ప్రకటించారు. వాంగ్ యీ మాట్లాడుతూ కొన్ని ఏళ్లుగా మనం ఎదుర్కొంటున్న సవాళ్లు మన ప్రయోజనాలకు అనుగుణంగా లేవు. మోడీ, జిన్‌పింగ్‌లు కజాన్‌లో భేటీ కావడం, ఆ తర్వాత సరిహద్దులోనూ పరిస్థితులు స్థిరంగాఉండటం సంతోషకరమైన విషయం. ఎస్‌సిఒ సదస్సుకు ప్రధాని మోడీ రాకను స్వాగతిస్తున్నాం. భారత్, చైనాల మధ్య ఆరోగ్యకరమైన సంబంధాలు దీర్ఘకాలిక ప్రయోజనాలకు దోహదం చేస్తాయని చరిత్ర, వాస్తవికత రుజువు చేస్తోంది అని చెప్పారు.

## ఇది పరిహాసమా.. ఒక జిల్లా మొత్తాన్ని రాసిస్తున్నారా?

### ఒక కంపెనీకి 992 ఎకరాల భూమిని కేటాయించడంపై గువాహతి హైకోర్టు సీరియస్!

**గువాహతి, ఆగస్టు 19:** రాష్ట్రంలోని డిమా హసావో జిల్లాలో మహాబల్‌సిమెంట్స్ అనే ప్రైవేట్ సిమెంట్ కంపెనీకి ఏకంగా 3,000 బీఘాల (దాదాపు 992ఎకరాలు) భూమిని కేటాయించడంపై గువాహతి హైకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వ నిర్ణయాన్ని అసాధారణమైనదిగా అభివర్ణించిన న్యాయస్థానం 'ఇది పరిహాసమా.. ఒక జిల్లా మొత్తాన్ని రాసిస్తున్నారా?' అంటూ సీరియస్‌గా ప్రశ్నించింది.

విచారణ సందర్భంగా జస్టిస్ సంజయ్ కుమార్ మేధి భూ కేటాయింపుల గురించి తెలుసుకుని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఒక ప్రైవేట్ కంపెనీకి 3000 బీఘాలా? అది బీడు భూమి అయినా ఇంత పెద్ద మొత్తంలో కేటాయించడం ఏమిటి? ఇక్కడ కంపెనీకి ఎంత భూమి అవసరం అన్నదికాదు, ప్రజా ప్రయోజనమే ముఖ్యం' అని వ్యాఖ్యానించారు. ఈ భారీ భూ కేటాయింపుకు సంబంధించిన అన్ని రికార్డులు, ప్రభుత్వ విధాన పత్రాలను తమముందు ఉంచాలని నార్త్ కచార్ హిల్స్ అటానమస్ కౌన్సిల్‌ని న్యాయస్థానం ఆదేశించింది. డిమా హసావో జిల్లా రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ పరిధిలోకి వస్తుందని, ఇక్కడి గిరిజన తెగల హక్కులు, ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోర్టు గుర్తుచేసింది. కంపెనీ తరఫు న్యాయవాది వాదిస్తూ అది పూర్తిగా బీడు భూమి అని ఫ్యాక్టరీ నిర్మాణానికి అంతభూమి అవసరమని చెప్పారు. టెండర్‌ద్వారా పొందిన మైనింగ్ లీజుకు కొనసాగింపుగానే ఈ కేటాయింపు జరిగిందని తెలిపారు.

## 75 వేల కిలోల రాకెట్‌ను సిద్ధం చేసిన ఇస్రో

### ఇప్పటిదాకా ఇదే 'పవర్‌ఫుల్'

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** భారతదేశ అంతరిక్ష లక్ష్యాలకు పెద్ద ముందడుగు వేస్తూ, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇప్పటివరకు అత్యంత శక్తివంతమైన రాకెట్‌పై పని చేస్తోంది. ఈ రాకెట్ 40 అంతస్తుల ఎత్తు ఉంటుంది. ఇది 75,000 కిలోల బరువు గల ఉపగ్రహాన్ని భూమికి దగ్గరి కక్ష్యలోకి తీసుకెళ్తుంది. ఈ ప్రాజెక్టును ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ మంగళవారం ఉస్మానియా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో ప్రకటించారు. 35 కిలోల నుండి 75,000 కిలోలకు ప్రయాణం ఇస్రో ప్రారంభ దశలను గుర్తు చేసుకుంటూ నారాయణన్ డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం ఆధ్వర్యంలో రూపొందించిన మొదటి రాకెట్ 17 టన్నుల బరువు ఉంటుందని, అది కేవలం 35 కిలోలను మాత్రమే భూమికి దగ్గరి కక్ష్యలో ఉంచగలదని చెప్పారు. 'ఈ రోజు, మేము 75,000 కిలోలను కక్ష్యలో ఉంచగల రాకెట్‌ను రూపొందిస్తున్నాము. ఈ రాకెట్ 40 అంతస్తుల భవనం ఎత్తు ఉంటుంది' అని ఆయన అన్నారు. ఇది భారతదేశ సాంకేతిక అభివృద్ధిలో ఒక మైలురాయి అని అభివర్ణించారు. 2025లో ఇస్రో కార్యక్రమాలు ఇస్రో చేపట్టనున్న కార్యక్రమాలు నావిక్ ఉపగ్రహాలు భారత స్వతంత్ర జీపీఎస్ వ్యవస్థను మెరుగుపరచడం.కొత్త ఎన్1 రాకెట్, ఇది భారీ ప్రయోగాలకు వెన్నెముకగా పనిచేస్తుందని భావిస్తున్నారు. 6,500 కిలోల అమెరికా కమ్యూనికేషన్ ఉపగ్రహ ప్రయోగం, ఇది భారతదేశ తక్కువ ధర ప్రయోగ వాహనాలపై ప్రపంచ దేశాలకు పెరుగుతున్న నమ్మకాన్ని సూచిస్తుంది.

**టెక్నాలజీ డెమోన్‌స్ట్రేషన్ శాటిలైట్ ప్రయోగం.**

భారత నావికాదళం కోసం ఒక సైనిక కమ్యూనికేషన్ ఉపగ్రహం జీశాట్7ఆర్ ప్రయోగం, ఇది పాతబడిపోయిన జీశాట్7 (రుక్మిణి) స్థానంలో వస్తుంది. భారతదేశ ఉపగ్రహాల సంఖ్యను పెంచడం ప్రస్తుతం, అంతరిక్షంలో భారతదేశానికి 55 ఉపగ్రహాలు పనిచేస్తున్నాయి. అవి నావిగేషన్, కమ్యూనికేషన్, రక్షణ, వాతావరణ శాస్త్రం, భూమి పరిశీలనలకు ఉపయోగపడుతున్నాయి.

ఈ సంఖ్య రాబోయే మూడు నుంచి నాలుగు సంవత్సరాలలో మూడు రెట్లు పెరుగుతుందని నారాయణన్ చెప్పారు. ప్రపంచ పరిస్థితి, ప్రాధాన్యత ఈ ప్రకటన భారతదేశాన్ని అమెరికా, చైనా, రష్యా వంటి అభివృద్ధి చెందిన అంతరిక్ష దేశాల సరసన నిలుపుతుంది. ఈ దేశాలు కూడా భారీ ప్రయోగ వాహనాలను రూపొందిస్తున్నాయి.

## మరో 15 యేళ్లలో చంద్రుడిపైకి భారత్ వ్యోమగామి



### 2027లో మానవసహిత గగన్‌యాన్

### శుభాంశు శుక్లా ఘనతపై లోక్‌సభ చర్చలో కేంద్రమంత్రి జితేంద్రసింగ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** వికసిత భారత్‌కు దూతగా 2040లో భారతీయ వ్యోమగామి చందమామపై అడుగుపెట్టనున్నాడని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. శుభాంశు శుక్లాను అభినందిస్తూ కేంద్రమంత్రి జితేంద్రసింగ్ సోమవారం లోక్‌సభలో చర్చను ప్రారంభించారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారేందుకు అంతరిక్ష కార్యక్రమంలో ఈ యాత్ర కీలక పాత్ర పోషిస్తుందని సింగ్ చెప్పారు. 'సంస్కరణల ద్వారా అంతరిక్ష రంగంలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని అనుమతించాక సంబంధిత వాణిజ్యం 800 కోట్ల డాలర్లకు చేరింది. వచ్చే దశాబ్ది నాటికి ఇది 4,500 కోట్ల డాలర్లకు చేరుతుంది. వ్యోమమిత్ర అనే రోబోను వచ్చే యేడాది అంతరిక్షంలోకి పంపించనున్నాం. 2027లో తొలిసారిగా మానవసహిత అంతరిక్ష యాత్ర చేపట్టనున్నాం. 2040లో చంద్రుడిపై భారత వ్యోమగామి పాదం మోపి.. త్రివర్ణ పతాకాన్ని ఎగరవేస్తారు. 2035కల్లా మనకూ సొంత అంతరిక్ష కేంద్రం ఉంటుంది' అని జితేంద్ర సింగ్ వివరించారు. బీహార్ ఓటరు జాబితాలో సవరణలను వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు లోక్‌సభలో నినాదాలు చేశాయి. జితేంద్ర సింగ్ ప్రసంగిస్తున్న సమయంలోనూ ఇవి కొనసాగాయి. వాకౌట్ చేసిన ప్రతిపక్షాల తీరును ఎన్డీయే నేతలు తప్పుబట్టారు. 'మీకు బిజెపిపై, ప్రభుత్వంపై కోపం ఉండవచ్చు. వ్యోమగామిపైనా మీరు కోపంగా ఉండటం ఆశ్చర్యకరం. ఆయనొక వ్యోమగామి మాత్రమే కాకుండా క్రమశిక్షణ గల వాయుసేన సైనికుడు. ఆయనకు ఏ పార్టీతో సంబంధం లేదు' అని జితేంద్ర చెప్పారు.

**ఇలాంటి వాటిపైనా రాజకీయాలా? : రక్షణమంత్రి రాజ్‌నాథ్**

దేశం అభివృద్ధి చెందడం ప్రతిపక్షాలకు ఇష్టంలేదని, వాటి తీరు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ విమర్శించారు. దేశానికి గర్వకారణమైన అంశాల్లోనైనా రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రశ్నోత్తరాల సమయానికి అడ్డుపడిన సభ్యులపై స్పీకర్ ఓంబిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతలు ప్రశ్నలడిగితే ప్రజలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. విపక్ష నిరసనలతో సభ వాయిదా పడినందువల్ల అసంపూర్తిగా మిగిలిన చర్చ మంగళవారం కొనసాగింది. ప్రతిపక్షాల ఆందోళనతో రాజ్యసభ కూడా వాయిదా పడింది. గందరగోళం మధ్యనే భారతీయ ఓడరేవుల బిల్లును సభ ఆమోదించింది. విపక్షాలు బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తూ అరాచకంగా వ్యవహరిస్తున్నాయని సభాపక్ష నేత జెపి నడ్డా విమర్శించారు.

## సంక్షిప్తంగా..

### నెహ్రూ దేశాన్ని రెండుసార్లు విభజించారు: ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ భారతదేశాన్ని రెండుసార్లు విభజించారని ప్రధాని నరేంద్రమోడీ ఆరోపించారు. ఒకసారి రాడ్‌క్లిఫ్ లైన్‌తో విభజిస్తే భారత్‌కు చెందిన సింధూ నదిని ముక్కలు చేసి మరోసారి విభజించారన్నారు. దీనివల్ల దేశంలో వ్యవసాయానికి గణనీయమైన నష్టం వాటిల్లిందన్నారు. కొంత కాలానికి పాకిస్తాన్‌తో తాను చేసుకున్న సింధూ నది ఒప్పందం వల్ల 80 శాతం నీరు ఆ దేశానికి వెళ్లాయని భారత్‌కు మాత్రం ఎలాంటి ప్రయోజనం లేదనే విషయాన్ని నెహ్రూనే స్వయంగా అంగీకరించారన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు వ్యతిరేకి అనే దానికి ఆయన తీసుకున్న నిర్ణయాలే నిదర్శనమన్నారు. రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును కాలరాసేందుకు నెహ్రూ హయాంలో రాజ్యాంగ సవరణ చేశారని మోడీ మండిపడ్డారు. ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల సంఖ్యను పెంచేశారని ఆరోపించారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేయలేదని, తమ ప్రభుత్వం అధికారం చేపట్టాకే వారి అభివృద్ధి మొదలయిందని, ఎన్డీఎ పాలనలో దేశం మూడో ఆర్థిక శక్తిగా ఎదిగే దిశగా అడుగులు వేస్తోందన్నారు.

### హద్దుమీరితే అరెస్టులే: అసోం సిఎం శర్మ

**గౌహతి, ఆగస్టు 19:** ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు తమ రాష్ట్రంలో పర్యటించడంపై అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 'కొత్త వ్యక్తులు' రాష్ట్రాన్ని సందర్శిస్తున్నారని, సున్నిత అంశాలపై రాజకీయం చేస్తే అరెస్టు చేస్తామని హెచ్చరించారు. కేరళ, ముంబయి, ఢిల్లీ ఇలా ఎక్కడివారైనా నిబంధనలకు లోబడి నడుచుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పర్యటించే కొందరిపై నిఘా ఉంచాం. ఎన్‌ఆర్‌సి అప్‌డేషన్ సమయంలోనూ కొందరు అలజడులు సృష్టించడానికి ప్రయత్నించారు. అప్పుడు వారిపై ప్రభుత్వం అంతగా దృష్టి పెట్టలేదు. కానీ ఇప్పుడు మాత్రం వారిపై కన్నేసి ఉంచాం. నిబంధనలు అతిక్రమించి హద్దులు దాటి ప్రవర్తిస్తే అరెస్టు చేస్తాం అని సిఎం హిమంత పేర్కొన్నారు. రాష్ట్రంలోని సున్నితమైన అంశాలపై రాజకీయం చేస్తే సహించే ప్రసక్తే లేదని అస్సాం ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కేరళ, ముంబయి లేదా ఢిల్లీ ఎక్కడి నుంచి వచ్చినా కొన్ని వర్గాల వారి కార్యకలాపాలను ప్రోత్సహించే ప్రయత్నాలను ఉపేక్షించమన్నారు.

### నేడు రాధాకృష్ణన్ నామినేషన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 19 :** ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ ఈనెల 20వ తేదీ ఉదయం 11 గంటలకు నామినేషన్ దాఖలు చేయనున్నారు. రాధాకృష్ణన్ నామినేషన్ పేపర్లపై ఎన్డీఎ పక్ష నేతలు సంతకాలు చేయనున్నారు. ఆయనకుమద్దతుగా 20 సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించనున్నారు. ఎన్నిక సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహంపై మంగళవారం ఉదయం ఎన్డీయే పక్ష నేతలు సమావేశం కాగా, సాయంత్రం 4.30 గంటలకు మరోసారి సమావేశమయ్యారు.

**ప్రతిపక్షాల మద్దతు కోరిన మోడీ**

కాగా, ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు ప్రతిపక్షాలు మద్దతివ్వాలని ప్రధానమంత్రి మోదీ కోరారు. ఏకగ్రీవంగా ఆయననుఎన్నుకునేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పార్లమెంటులోని బాలయోగి ఆడిటోరియం మంగళవారం ఉదయం ఎన్డీయే ఎంపీల సమావేశం జరిగింది. ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌ను ప్రధాని స్వయంగా ఎంపీలకు పరిచయం చేశారు. అనంతరం రాధాకృష్ణన్‌ను సన్మానించారు. కాగా, 20వ తేదీ ఉదయం 11 గంటలకు సీపీ రాధాకృష్ణన్ నామినేషన్ పత్రాలు దాఖలు చేస్తారని కిరణ్ రిజిజు చెప్పారు.

### అమెరికాలో మెలోనీ వీడియో వైరల్..

**వాషింగ్టన్, ఆగస్టు 19:** భారత ప్రధాని నరేంద్రమోడీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీల పేర్లు మరోసారి సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. వీరిమధ్య ఎలాంటి భేటీ జరగలేదు. అయితే, అమెరికాలోని వైట్‌హౌస్‌లో సమావేశంకోసం వచ్చినఆమె.. అక్కడిఅధికారులను భారతీయ సంప్రదాయంలో నమస్తే అంటూ పలకరించారు. దీనికి సంబంధించిన దృశ్యాలు నెట్టింట వైరల్‌గా మారగా.. మోడీ ఎఫెక్ట్ అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. రష్యాతో యుద్ధం ముగించే అంశంపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీఅయిన సంగతి తెలిసిందే. ఈ సమావేశానికి యూరోపియన్ నేతలు కూడా హాజరయ్యారు. అందులో ఇటలీ ప్రధాని మెలోనీకూడా ఉన్నారు. వైట్‌హౌస్‌కుచేరుకున్న ఆమెకు ట్రంప్ పరిపాలనాధికారులు స్వాగతం పలికారు. ముందుగా షేక్‌హ్యాండ్స్‌తో వారినిపలకరించిన మెలోనీ.. అనంతరం నమస్కారం చేశారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి.



మంగళవారం కడెం ప్రాజెక్టును సందర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

# వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

## మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్,ఆగస్టు19, ప్రభాతవార్త:** ఆదిలాబాద్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కడెం ప్రాజెక్టును ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం సందర్శించారు. ప్రాజెక్టులోకి వస్తున్న వరదనీటి ఇన్ఫ్లో,అవుట్‌ఫ్లోపై ఇంజనీరింగ్ అధికారుల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రాజెక్టు వద్ద ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా ఇప్పటికే 9 కోట్ల రూపాయల నిధులతో మరమ్మతు పనులు పూర్తిచేశామన్నారు. వర్షాల ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు, గ్రామాల్లో రహదారులు దెబ్బతిన్నాయని, రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భారీ వరదల కారణంగా పంట పొలాలు,నివాస గృహాలు,రహదారులు నష్టపోయాయని మంత్రి పేర్కొన్నారు. వర్షాలు తగ్గిన అనంతరం సంబంధిత శాఖలు సర్వే చేసి,నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వానికి నివేదిక పంపు తాయని, అనంతరం బాధితులకు ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. వరద నీటిలో కొట్టుకు పోయిన ఒక మత్స్యకారుని కోసం గాలింపు చర్యలు జరుగుతున్నాయని,ఆ కుటుం బాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని మంత్రి అన్నారు. కడెం ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధిపై దృష్టి పెట్టి,స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే చర్యలు చేపడతామని వెల్లడించారు. ప్రజలకు ఎలాంటిఇబ్బందులుతలెత్తకుండా ముందస్తు సమాచారం అందించాలని,అవసరమైన సహాయకచర్యలు వెంటనే చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వాగులు,నదులు,ప్రాజెక్టులోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకిషర్మిల, ఎమ్మెల్సీ దండేవిట్టల్,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్‌కుమార్,ఆర్డీఓ రత్నా కళ్యాణి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రత్యేక శ్రద్ధ

## ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా



**సికింద్రాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రులను కార్పరేట్ ఆస్పత్రుల కంటే మెరుగైన వైద్యం అందించే ఆస్పత్రులుగా తయారు చేయనున్నట్లు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు జరుపుతున్నట్లు వివరించారు. మంత్రి గాంధీ ఆస్పత్రిని సందర్శించి పేషెంట్లు, అటెండెంట్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆస్పత్రిలో డ్రైనేజ్ సమస్య, ఎలక్ట్రిసిటీ, ఫైర్ సర్వీసులు, నర్సింగ్ విభాగంలో కొరతలు ఉన్నాయని గుర్తించామని తెలిపారు. మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు అన్నీ ఒకే ఫ్లోర్లో ఉండాలనే అభిప్రాయాలు కూడా వచ్చినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆస్పత్రుల సంఖ్య పెరిగినా, పరికరాలు సరిపోవడం లేదని, క్రిటికల్ కేసుల్లో స్టాఫ్ కొరత ఎక్కువగా ఉన్నందున దీనిపై ప్రభుత్వం దృష్టి సారించిందని మంత్రి వెల్లడించారు. పేషెంట్ అటెండెంట్ల కోసం ప్రత్యేకంగా అకామిడేషన్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నామని, సీఎస్ఆర్ కింద శాశ్వత నిర్మాణం చేపట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

గాంధీ ఆస్పత్రిలో రెండు వేలకుపైగా బెడ్స్ ఉన్నందున వాటికి తగిన సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. పాత పరికరాలను తొలగించి, కొత్త పరికరాలతో భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఐవీఎఫ్ సెంటర్లలో నిబంధనలు అతిక్రమిస్తున్న కొన్ని క్లినిక్సుపై చర్యలు ప్రారంభమయ్యాయని, కొన్నిటిని ఇప్పటికే మూసివేశామని వెల్లడించారు. అలాగే పెట్లబురుజు, కొండాపూర్లో కొత్త ఐవీఎఫ్ సెంటర్ల ఏర్పాట్లు జరుగుతున్నాయని ఇప్పటికే కొన్ని చోట్ల పాజిటివ్ ఫలితాలు వచ్చాయని వివరించారు. హాస్టల్ నిర్మాణ పనులు కూడా కొనసాగుతున్నాయని, పరికరాల నిర్వహణ, స్టాఫ్ నియామకాలు వంటి అంశాలపై త్వరలోనే పూర్తి స్థాయి నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి దామో దర రాజనర్సింహా హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఈ సమస్యలను సీరియస్‌గా తీసుకుంటోంది త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన స్పష్టం చేశారు.

# నేటి నుంచి ఐ సెట్ కౌన్సెలింగ్ ప్రారంభం

## 28 వరకు ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవాలి

### సెప్టెంబర్ 2న సీట్ల కేటాయింపు

సాంకేతిక విద్య శాఖ కమిషనర్ శ్రీదేవసేన

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఆగస్టు 19:** రాష్ట్రంలోని ఎంబిఏ, ఎంసిఏ సీట్ల భర్తీ కోసం నిర్వహించిన ఐ సెట్-2025 కౌన్సెలింగ్ నేటి నుంచి ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను సాంకేతిక విద్య శాఖ కమిషనర్ శ్రీదేవసేన మంగళవారం విడుదల చేశారు. ఈ నెల 20నుంచి 28 వరకు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఈ నెల 22 నుంచి 29 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించడానికి షెడ్యూల్‌ను జారీ చేశారు. ఈ నెల 25 నుంచి 30 వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశమిచ్చారు. వెబ్‌ఆప్షన్లు ఇచ్చిన వారికి సెప్టెంబర్ 2న సీట్ల కేటాయింపు చేయనున్నారు.

# కేన్సర్ రహిత తెలంగాణగా ప్రభుత్వ ప్రయత్నం

## కేన్సర్ వైద్య నిపుణులు నోరి దత్తాత్రేయులుతో మంత్రి దామోదర సమావేశం

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఆగస్టు 19:** తెలంగాణ రాష్ట్రాన్ని క్యాన్సర్ రహిత రాష్ట్రంగా చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో ప్రముఖ క్యాన్సర్ నిపుణులు, రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ సలహాదారులు నోరి దత్తాత్రేయులుతో మంత్రి మంగళవారం సమావేశమయ్యారు. సమావేశంలో నోరి దత్తాత్రేయులు రాష్ట్రంలో క్యాన్సర్ నిర్మూలనపై రూపొందించిన పలు అంశాలను పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. ఐసిఎంఆర్ నివేదిక ప్రకారం రాష్ట్రంలో 2025 సంవత్సరానికి 55 వేల కేసులు నమోదు అయ్యే అవకాశం ఉందన్నారు. క్యాన్సర్ రహిత తెలంగాణగా తీర్చిదిద్దటానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన పలు అంశాలను మంత్రి దామోదర రాజనర్సింహాతో చర్చించారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతంలో క్యాన్సర్ కేసులు అధికంగా నమోదు అవుతున్నాయో వైద్య శాఖ అధికారులు నోటిఫై చేయాలని మంత్రి ఆదేశించారు. క్యాన్సర్ బాధితుల డేటాను నమోదు చేసుకోవాలన్నారు. క్యాన్సర్ నివారణపై పరిశోధనలు నిర్వహించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో క్యాన్సర్ బాధితులకు మెరుగైన వైద్య సాయంను రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా సేవలను అందించడాన్ని స్వాగతించారు. 90 శాతం క్యాన్సర్ రోగాలను రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సేవలలో కవర్ అవుతున్నాయన్నారు. నిమ్స్, ఎంఎన్‌జె క్యాన్సర్ అసుపత్రుల్లో మెరుగైన వైద్య సదుపాయాలున్నాయన్నారు. క్యాన్సర్‌ను తొలి దశలో గుర్తించేందుకు అన్ని జిల్లా ప్రభుత్వ అసుపత్రులలో క్యాన్సర్ లక్షణాలున్న వారిని గుర్తించిన వారికి క్యాన్సర్ స్క్రీనింగ్ చేయాలని సూచించారు. క్యాన్సర్ స్క్రీనింగ్ లో పాజిటివ్ వచ్చిన బాధితులను గుర్తించి వారిని సూపర్ స్పెషాలిటీ సేవలు అందించే అసుపత్రులకు రిఫర్ చేయాలని సూచించారు. జిల్లా ప్రభుత్వ అసుపత్రులలో క్యాన్సర్ బాధితుల కోసం డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేయాలని కోరారు. నిమ్స్‌లో క్యాన్సర్ చికిత్సలను అందిస్తున్న సమాచారం ప్రజలకు తెలిసేలా క్యాన్సర్ అవగాహన సదస్సులను నిర్వహించాలన్నారు. క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండేలా ప్రమోషన్ల కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. క్యాన్సర్ బాధితుల వైద్యం కోసం ప్రతి 100 కిలోమీటర్ల పరిధిలో చికిత్స అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ క్యాన్సర్ బాధితులకు అందిస్తున్న పలు సేవలను మంత్రి దామోదర రాజనర్సింహ డాక్టర్ నోరి దత్తాత్రేయులకు వివరించారు. క్యాన్సర్‌పై అవగాహన కోసం వర్క్ షాపులను ప్రతి మెడికల్ కాలేజీలో నిర్వహించాలని మంత్రి వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో క్యాన్సర్ స్క్రీనింగ్ కేంద్రాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నామన్నారు. క్యాన్సర్ లక్షణాలు ఉన్నవారిని రేగ్యూలర్‌గా క్యాన్సర్ స్క్రీనింగ్ చేయాలని మంత్రి అధికారులను అదేశించారు. తొలి దశలో క్యాన్సర్‌ను గుర్తించేందుకు వైద్యశాఖ సిబ్బంది అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని మంత్రి అధికారులను అదేశించారు.

# సిపిఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవ సభకు తెలంగాణ ఉద్యోగుల జెఎసి మద్దతు

**హైదరాబాద్,ఆగస్టు19,ప్రభాతవార్త:** సి.పి.ఎస్ విధానం రద్దుచేయాలని కోరుతూ తెలంగాణ సి.పి.ఎస్ ఉద్యోగుల సంఘం టిజిసిపిఎస్‌ఈయు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న సిపిఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవ సభకు తెలంగాణ ఉద్యోగుల జేఏసీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని గినిరితిది చైర్మన్ వి లచ్చి రెడ్డి తెలిపారు. భద్రత లేని సి.పి.ఎస్ విధానాన్ని రద్దుచేయాలని కోరుతూ దశాబ్దకాలంగా పోరాటం చేస్తున్న 2 లక్షల పై చిలుకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులసంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచొరవ తీసుకుని సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుదనదరించాలని విజ్ఞప్తిచేశారు. పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# సిఆర్‌పిఎఫ్‌ను హడలెత్తిస్తున్న నకిలీ యాప్

## కీలక సమాచారం విద్రోహులకు చేరవేసేందుకు సైబర్ నేరగాళ్ల కుట్ర

### జాగ్రత్తలు వహించాలని కేంద్ర హోం శాఖ హెచ్చరిక

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** కేంద్ర పారా మిలటరీ బలగాలలో అగ్రగామి అయిన సిఆర్‌పిఎఫ్ సిబ్బందిని నకిలీ యాప్ హడలెత్తిస్తోంది. సిఆర్‌పిఎఫ్ సిబ్బంది కోసం రూపొందించిన అసలు యాప్‌తో పోలివున్న ఈ నకిలీ యాప్ పేరు సంభవ్ అప్లికేషన్ రైటర్. ఈ యాప్ అసలు యాప్ ను పోలి వుండడంతో సిఆర్‌పిఎఫ్ సిబ్బంది తమ రోజువారి కార్యకలాపాల నిర్వహణ సమయంలో కొంతకాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నకిలీ యాప్‌ను సిఆర్‌పిఎఫ్ సిబ్బంది ఎవరైనా వాడేందుకు ప్రయత్నిస్తే వ్యక్తిగత సమాచారం అడుగుతోందని, దీనివల్ల భద్రతాపరమైన అంశాలు విద్రోహులకు చేరే వీలుందని సిఆర్‌పిఎఫ్ ఐటి విభాగం చెబుతోంది. కాగా ఈ నకిలీ యాప్ వాట్సాప్, యూట్యూబ్ వేదికలపై ప్రచారం అవుతుంద ని, దీనినే అధికారిక వెబ్‌సైట్‌గా నమ్మిస్తోందని సిఆర్‌పిఎఫ్ ఐటి విభాగం చెబుతోంది. సిఆర్‌పిఎఫ్ సిబ్బంది కొన్నేళ్లుగా నక్సల్స్ ఆపరేషన్లలో పాల్గొంటుండడంతో పాటు విమానాశ్రయాలు, జాతీయ సంస్థలు, ప్రముఖుల భద్రత పర్యవేక్షిస్తున్నాయి. ఈ క్రమంలో సిఆర్‌పిఎఫ్ సిబ్బంది రోజువారి అవసరాలకు అధికారిక వెబ్‌సైట్ సంభవ్ యాప్ ఎంతగానో దోహదం చేస్తోంది. కాగా అసలు యాప్‌ను రోజువారి కార్యకలాపాలకు వాడే సమయం లో సిఆర్‌పిఎఫ్ సిబ్బందికి వున్నట్లుండి కొన్నిసార్లు నకిలీ యాప్ ప్రత్యక్షమవుతోందని, దీనిని ఉపయోగించాలంటే సంబంధిత అధికారి లేదా సిబ్బంది వ్యక్తిగత ఐడితో పాటు ఏ యూనిట్‌లో పనిచేస్తున్నారనే వివరాలు కోరుతోందని, ఇతర సున్నితమైన వివరాలు అడుగుతోందని సిఆర్‌పిఎఫ్ ఐటి విభాగం చెబుతోంది. వాస్తవానికి ఇవన్నీ దేశ భద్రతకు సంబంధించిన కీలక అంశాలు కాగా వీటిని కొందరు సైబర్ నేరగాళ్లు దొంగిలించి విద్రోహుల కు అమ్మేందుకు యత్నిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ అనుమానిస్తోంది. సిఆర్‌పిఎఫ్ విభాగం కోసం సిఆర్‌పిఎఫ్ సంభవ్ యాప్ వుండగా సైబర్ నేర గాళ్లు సంభవ్ అప్లికేషన్ రైటర్ పేరిట నకిలీ యాప్‌ను వాడుకలో తెచ్చారు. ఈ నకిలీ యాప్ కూడా సిఆర్‌పిఎఫ్ అధికారిక యాప్‌లోని అనేక అంశాలను చూపుతోందని హోంశాఖ పరిశీలనలో వెల్లడయ్యింది. నకిలీ యాప్ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన కేంద్ర హోం శాఖ దీనిని వెంటనే గూగుల్ ప్లే స్టోర్ వంటి ప్లాట్ ఫామ్‌ల నుంచి తొలగించాలని సైబర్ భద్రతా సంస్థలను కోరింది. ఇదే సమయంలో సిఆర్‌పిఎఫ్‌కు సంబంధించిన అన్ని యూనిట్ల అధికారులకు నకిలీ యాప్ విషయంలో జాగ్రత్తలు వహించాలని ఆదేశించింది. తమ తమ యూనిట్లలోని అందరు అధికారులు, సిబ్బందికి నకిలీ యాప్ విషయంలో జాగ్రత్తలు వివరించి వాటిని పాటించేలా చూడాలని కేంద్ర హోం శాఖ కోరింది. నకిలీ యాప్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ ఎవరూ డౌన్ లోడ్ చేసుకోవద్దని, సైబర్ నేరగాళ్ల ఉచ్చులోపడి ఎలాంటి సమాచారం వెల్లడించవద్దని కేంద్రం ఆదేశించింది.

# కాంగ్రెస్‌ను అబాసుపాలు చేయడానికి కుట్ర

## రాష్ట్రానికి వెంటనే యూరియా కోటా విడుదల చేయాలి

### టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్,ఆగస్టు 19, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అబాసు పాలు చేయాలని బిజెపి,బిఆర్‌ఎస్ కలిసి కుట్రలు చేస్తున్నాయని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. బిజెపి,బిఆర్‌ఎస్ లోపాయికార ఒప్పందంతోనే యూరియాను అడ్డుకుంటున్నారని ప్రజా స్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదు అని ఆయన ఆవేదన చెందారు. తెలంగాణకు రావాల్సిన యూరియా వాటాను తక్షణమే కేంద్రం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మీద అక్కసుతో నే రాష్ట్రానికి రావాల్సిన వాటాను ఇవ్వట్లేదని అన్నారు. యూరియా కోసం ఇక్కడ రైతులు ఆందోళన చేస్తుంటే కిషన్ రెడ్డి ఢిల్లీలో పడుకుండని ఎద్దేవా చేశారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. ఇప్పటికే సిఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రానికి లేఖ రాశారని గుర్తుచేశారు.

# ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా బిసిని ఎందుకు ప్రకటించలేదు?

## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కాసం వెంకటేశ్వర్లు



**హైదరాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా కాంగ్రెస్‌పార్టీ బిసి వ్యక్తిని ఎందుకు ప్రకటించలేదని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కాసం వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మాట్లాడారు. ఇండియా కూటమి నేతల సమావేశంలో ఉప రాష్ట్రపతి అభ్యర్థిని ప్రకటించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి, తెలంగాణకు చెందిన రిటైర్డ్ సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును అభ్యర్థిగా ప్రకటించారు. ఏ రాజకీయ పార్టీకైనా, ఏ కూటమికైనా వారి ఇష్టానుసారం అభ్యర్థిని ప్రకటించుకోవచ్చు కానీ దీనిపై ఎవరికి అభ్యంతరం లేదు. అయితే, కాంగ్రెస్ పార్టీ చెప్పేది వేరు, చేసేది వేరుగా ఉందన్నారు. ఆచరణలో చెప్పింది కనిపించడం లేదు. సమతుల్యత ఏమీ పాటించడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశ రాజకీయాలు, రాహుల్ గాంధీ రాజకీయాలు, ప్రత్యేకంగా కాంగ్రెస్ రాజకీయాలు తెలంగాణ చుట్టే తిరుగుతున్నాయని, నిత్యం కాంగ్రెస్ పార్టీ బిసి జపమే చేస్తుంది. కానీ అభ్యర్థుల ఎంపికలో మాత్రం ఈ రాష్ట్రంలో గాని, దేశంలో గాని ఒక్క ఒబిసి అభ్యర్థి కూడా దొరకకపోవడం కాంగ్రెస్ పార్టీ దుస్థితిని బయటపెట్టిందన్నారు. రాహుల్ గాంధీ తానే ఒబిసిల ఉద్ధారకుడని చెప్పుకుంటున్నాడు. ఆయన తర్వాత రేవంత్ రెడ్డి తెలంగాణనే రోల్ మోడల్ అంటున్నాడు. కానీ వీరి మాటలు, మాయమాటలే తప్ప ఆచరణలో ఏదీ జరగడం లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బిసి రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, నిజానికి బిసి వ్యతిరేక ధోరణి ప్రదర్శిస్తుందన్నారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా కనీసం ఒక బిసి అభ్యర్థిని కూడా రెఫర్ చేయలేని దుస్థితిలో కాంగ్రెస్ పార్టీ పడిందన్నారు.

# బాలసదనాల్లో పెద్దఎత్తున ఖాళీలు

## పలు కేటగిరిల్లో 267 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు గుర్తింపు

### భర్తీకి ప్రతిపాదనలు రూపొందిస్తున్న మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులు

**హైదరాబాద్,ఆగస్టు18 ప్రభాతవార్త:** రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేకంగా ఏర్పాటైన బాలసదనాలు,జిల్లా స్థాయి శిశు సంరక్షణ యూనిట్లలో పలు కేటగిరీల్లో 267 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అధికారుల నివేదికలు చెబుతున్నాయి. నవజాత శిశువు మొదలు ఆదేళ్లలోపు ఉన్న చిన్నారుల సంరక్షణలో ఈ గృహాలు కీలక పాత్ర పోషిస్తాయి. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 17 శిశుగృహాలు,బాలసదనాలున్నాయి. వీటితో పాటు రాష్ట్రమహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ కమిషనరేట్ పరిధిలో శిశువిహార్‌ఉంది. మంజూరైన పోసుల్లో దాదాపు 60 శాతానికి పైబడి ఖాళీగా ఉన్నట్లు సమాచారం. పారామెడిఈ గృహాల్లో మొత్తం 32 మంది వైద్యులు పనిచేయాల్సి ఉండగా ప్రస్తుతం 8 మంది మాత్రమే కొనసాగుతున్నారు. నర్సుల కేటగిరిలో 70 శాతం మేర పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇవి కాకుండా సూపరింటెండెంట్, మ్యాట్రిన్స్,నైట్ వాచ్‌మెన్ పోస్టులు కూడా పెద్ద సంఖ్యలో ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లా స్థాయి శిశు కేంద్రాల్లో చాలా కేటగిరీల్లో వేకెన్సీ ఉంది. శిశు గృహాల్లో మొత్తం 267 పోస్టులు ఖాళీగా ఉండగా జిల్లా స్థాయి శిశు సంరక్షణ కేంద్రాల్లో 67 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు రాష్ట్ర మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధికారులు గణాంకాలు వెల్లడించారు. వీటి భర్తీకి సంబంధించి ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వ అనుమతి కోసం పంపాలని అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# గోబ్యాక్ నినాదాలతో అభివృద్ధి కుంటుపడుతోంది

## మాజీ పిసిసి చీఫ్ మాజీ ఎంపి హనుమంతరావు

**హైదరాబాద్,ఆగస్టు 19,ప్రభాతవార్త:** మార్వాడీ గో బ్యాక్ ఎక్కడి నినాదం ఇలాంటి నినాదాలలో అభివృద్ధి కుంటుపడుతుందని మాజీ పిసిసి చీఫ్ మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ నిజాంకాలం నుంచి మార్వాడీలు ఇక్కడ వ్యాపారాలు చేస్తున్నారని వారిని వెనక్కిపోవాలని అనకూడదని హితవు చెప్పారు. రిలయన్స్, డీమార్ట్ లాంటి బడాకంపెనీలలో అన్ని వస్తువులు దొరుకుతున్నాయి, మరి వాళ్ళను ఎందుకు గోబ్యాక్ అనడంలేదని ప్రశ్నించారు. తరతరాలుగా మార్వాడీలు తెలంగాణలో ఉంటున్నారనీ మార్వా డీలను గో బ్యాక్ అనడం ఏంటి అని ఆయన ఆవేదన చెందారు. తెలంగాణ అభివృద్ధి జరుగు తుందని దీంతో ఇతరరాష్ట్రాల నుంచి చాలా మంది వస్తున్నారని ఆయన భాష్యం చెప్పారు. ఈ విధమైన నినాదాలతో అభివృద్ధి కుంటుపడుతుంది. రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తే తప్పకుండా ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచి వేయాలని సూచించారు. ఇది సరైన పద్ధతి కాదని తెలిపారు.

# కేంద్రమంత్రి నడ్డాను కలిసిన గువ్వల బాలరాజు

**హైదరాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** బిజెపి జాతీయ అధ్యక్షులు, కేంద్ర మంత్రి జగత్ ప్రకాష్ నడ్డాను మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు మర్యాదపూర్వకంగా కలిసారు. మంగళవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవలే మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు బిజెపిలో చేరిన సంగతి తెలిసిందే. ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు పార్లమెంటరీ బోర్డు సభ్యులు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్‌సైతం నడ్డాను మర్యాదపూర్వకంగా కలిసారు.

# యూజీ కోర్సుల కౌన్సెలింగ్ ప్రారంభం



విద్యార్థులకు ప్రవేశ ధ్రువపత్రం అందజేస్తున్న రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్,డా.శరత్ చంద్ర,తదితరులు

**అత్తాపూర్ ఆగస్టు19,ప్రభాతవార్త :** 2025-26 విద్యా సంవత్సరానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, పీవీ నరసింహారావు వెటర్నరీ విశ్వవిద్యాలయం, శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలోని వివిధ యూజీ కోర్సులలో ప్రవేశాలకు మొదటి దశ కౌన్సిలింగ్ మంగళవారం ప్రారంభమైంది. రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరుగుతున్న ఈ కౌన్సిలింగ్‌కు పీజెటీఏయూ రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సీ హెచ్. విద్యాసాగర్ ముఖ్యఅతిథిగా హాజరై లాంచనంగా ప్రారంభించారు. తెలంగాణ ఈఎపీసెట్ 2025లో 221 ర్యాంకు సాధించిన పిడిశెట్టి వర్షితకు రాజేంద్రనగర్ లోని వెటర్నరీ కళాశాలలో బివిఎస్‌సీలో ప్రవేశం కల్పిస్తూ వెటర్నరీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ శరత్ చంద్రతో కలిసి ఆయన ధ్రువపత్రాన్ని అందజేశారు. 262వ ర్యాంకు పొందిన రిగ్వేద్ రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో ప్రవేశంపొందాడు. అలాగే 273ర్యాంకర్ సత్యనారాయణరెడ్డి, 276 ర్యాంకర్ మధుమిత, 316 ర్యాంకర్ ఆర్. మధుమిత, 362 ర్యాంకు పొందిన ఎస్. హరిచందన వరుసగా రాజేంద్రనగర్ లోని వెటర్నరీ కళాశాల మరియు రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలల్లో ప్రవేశం పొందారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ తాము ఈ మూడు విశ్వవిద్యాల యాల్లోని కోర్సుల్లో చివరి సీటు నిండే వరకు కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. వ్యవసాయ అనుబంధ కోర్సులలో ఎంత కష్టపడి చదివితే అంత ఫలితం ఉంటుందని చెప్పారు. గుర్తింపు ఉన్న విశ్వవిద్యాలయాలు, కళాశాలలోనే చేరి మీ డిగ్రీలకు విలువను జోడించుకోవాలని ఆయన సూచించారు. తెలంగాణలో కేవలం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి మాత్రమే ఐసీఎఆర్ గుర్తింపు ఉందని తెలిపారు.

ఈ సమావే శంలో వ్యవసాయ, ఉద్యాన, వెటర్నరీ విశ్వవి ద్యాలయాల అధికారులు డాక్టర్ ఈశ్వరి, డాక్టర్ ఝాన్సీ రాణి, డాక్టర్ రమణారావు, డాక్టర్ శ్రీనివాసన్, డాక్టర్ శరత్ చంద్ర, డాక్టర్ ఉదయ్ కుమార్, డాక్టర్ జయలక్ష్మితో పాటు వ్యవసాయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ మల్లారెడ్డి పాల్గొన్నారు.

# ఎస్సీ గురుకులాలను ఆకస్మిక తనిఖీ చేసిన అలగు వర్షిణి

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఆగస్టు 19:** రాష్ట్రంలోని పలు ఎస్సి గురుకుల విద్యాసంస్థలను సొసైటీ కార్యదర్శి, ఎస్సి సంక్షేమ శాఖ కమిషనర్ అలగు వర్షిణి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిగి, కొడంగల్, మద్దూరు, శంకర్‌పల్లి ప్రాంతాల్లోని గురుకులాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. తనిఖీల్లో స్పెషల్ ఆఫీసర్ వెంకట రెడ్డి, జాయింట్ సెక్రటరీ (అకడమిక్) సక్రూ నాయక్, డిప్యూటీ సెక్రెటరీ రజినీ, ఇంజనీర్లు పాల్గొన్నారు. పరిగి గర్ల్స్ జూనియర్ కాలేజీని సందర్శించి అక్కడ విద్యార్థులతో నేరుగా మాట్లాడి భోజనం, వసతి, బోధన విధానాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కామన్ మెనూ పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. రోజువారీగా అందిస్తున్న భోజనం రుచి, నాణ్యతపై ఎలాంటి సమస్యలూ లేవని విద్యార్థులు తెలిపారు. అంతేకాకుండా మైక్రో షెడ్యూల్ ( పాఠ్య ప్రణాళిక )వల్ల పోటీ పరీక్షలకు మరింత సమగ్రంగా సిద్ధమయ్యే అవకాశం కలుగుతోందని తమ ఆనందాన్ని సెక్రటరీతో పంచుకున్నారు. కొడంగల్ బాయ్స్ జూనియర్ కాలేజీని సందర్శించారు. కొడంగల్‌లో విద్యార్థుల క్రీడా ప్రతిభను పెంపొందించేందుకు స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని కార్యదర్శి ప్రకటించారు. శంకర్‌పల్లి (గౌలిదొడ్డి విస్తరణ)లో నడుస్తున్న ప్రత్యేక కోచింగ్ సెంటర్‌ను కూడా సెక్రటరీ అలగు వర్షిణి పరిశీలించారు.

# భారత్ ఐటీ, టెలికం రంగాల పితామహుడు రాజీవ్ గాంధీ


## రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఆగస్టు 19:** భారత ఐటీ, టెలికం రంగాల పితామహుడు మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఘనంగా నివాళులు అర్పించారు. భారత్‌లోకి టెక్నాలజీని తీసుకొచ్చిన రాజీవ్ గాంధీని కంప్యూటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా అని పిలుస్తారని అన్నారు. 21వ శతాబ్దిలో దేశాన్ని కొత్త దిశగా నడిపించి దిశానిర్దేశం చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ స్మరించుకున్నారు. ప్రపంచంతో ఇండియా పోటీపడేలా అడుగులు వేయించారని.. ఆచరణలో నేటి తరానికి మార్గదర్శిగా రాజీవ్‌గాంధీ నిలిచారని మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు.

# ఎసిబి వలలో తహశీల్దార్, సర్వేయర్

## పాసుబుక్కులో జెండర్ మార్పుకు లంచం డిమాండ్

### రూ.50 వేలు తీసుకొని మరో లక్ష డిమాండ్‌తో పట్టుబడ్డ అధికారులు



**ఆమనగల్లు, ఆగస్టు19, ప్రభాతవార్త:** ఆమనగల్లు తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఏసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. గంటల తరబడిగా చేపట్టిన సోదా, విచారణలో అధికారులు తహశీల్దార్ చింతకింది లలిత, సర్వేయర్ కోటరవిలు అవినీతికి పాల్పడినట్లు రుజువు కావడంతో ఏసిబి అధికారులు ఇద్దరిని అరెస్టు చేసినట్లు తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు తెలంగాణ ఏసిబి రేంజ్ సిటి2 యూనిట్ అధికారులు ఆమనగల్లు తహశీల్దార్ కార్యాలయంపై దాడులు చేశారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన దాడులు మధ్యాహ్నం 4గంటల వరకు కొనసాగించారు. ఏసిబి అధికారి తెలిపిన వివరాల ప్రకారం భూమిపాసుపుస్తకంలో జెండర్ సవరణ కొరకు రెండు వారాల క్రితం ఒకవ్యక్తి తహశీల్దార్ కార్యాలయానికి వచ్చారని, అందుకు గాను తహశీల్దార్ సిహెచ్ లలిత రూ.50 వేలు లంచం డిమాండ్ చేయడంతో సదరు వ్యక్తి ధరణి ఆపరేటర్ ద్వారా ముట్టజెప్పినట్లు తెలిపారు. అట్టి పని పూర్తి కాకపోవడంతో బాధితుడు తిరిగి వారంరోజుల తరువాత కార్యాలయానికి వచ్చి జెండర్ మార్పు గురించి మరోసారి తహశీల్దార్‌ను అడిగినట్లు ఏసిబి అధికారి తెలిపారు. దీంతో తహశీల్దార్ మీసేవలో దరఖాస్తు చేసుకోవాలని సదరు వ్యక్తికి సూచించారన్నారు. బాధితుడు మీసేవలో ప్రయత్నించగా సర్వర్ సమస్య వస్తుందన్న విషయాన్ని తహశీల్దార్‌కు వివరించాడు. దీంతో మీసేవతోపాటు జెండర్ ప్రక్రియ కూడా మేమే చేస్తామని చెప్పి తహశీల్దార్ లలిత, సర్వేయర్ కోటరవిలు కలిసి మరో లక్ష రూపాయలు అదనంగా డిమాండ్ చేశారన్నారు. దీంతో బాధితుడు రెండు వారాల క్రితం ఏసిబి సిటి2 యూనిట్ అవినీతి నిరోధకశాఖ అధికారులను ఆశ్రయించిన్నట్లు ఏసిబి అధికారి వివరించారు. దీంతో కేసు నమోదు చేసుకుని దాడులు చేసినట్లు ఆయన తెలిపారు. విచారణలో తహశీల్దార్ లలిత 50వేలు లంచం తీసుకున్నట్లు, మరో లక్ష అదనంగా డిమాండ్ చేసినట్లు నిర్ధారించుకుని ఇరువురిని అరెస్టు చేసినట్లు ఏసిబి అధికారి వెల్లడించారు.



ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

# ఫొటోలు కళాత్మకంగా తీయడం అంత సులభం కాదు: మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 19 ప్రభాతవార్త:** ఫోటోలు సందర్భాన్ని బట్టి కళాత్మకంగా తీయడం అంత సులభం కాదని, దీనికి మంచి నైపుణ్యం, తెలివైన గ్రహణ శక్తి ఉండాలని రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. తాను విద్యార్థి సంఘం నాయకుడిగా ఉన్నప్పుడు, తెలంగాణ ఉద్యమ సమయంలో, బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో చేసిన పోరా టాలకు సంబంధించిన చిత్రాలను ఇప్పుడు చూస్తుంటే గతాన్ని గుర్తు చేస్తున్నాయని, ఆవే మన జ్ఞాపకాలని మంత్రి అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ 186వ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 23వ రాష్ట్ర స్థాయి న్యూస్ ఫోటో కాంటెస్ట్ ఫోటో ఎగ్జిబిషన్‌ను మంత్రి ప్రారంభించి మాట్లాడారు. ఫోటోగ్రఫీ నైపుణ్యం అందరికి రాదని, మంచి నైపుణ్యం ఉండాలని, ఫోటో గ్రాఫర్స్‌లో ఉండే కళాత్మకత, క్షణాల్లో ఆలోచించే నైపుణ్యంతో కెమెరాలో బంధించే చిత్రం చిరస్థాయిగా మిగిపోతా యన్నారు. 1995 నుంచి మూడు దశాబ్దాలపాటు తాను వివిధ ఉద్యమాల్లో పాల్గొన్న చిత్రాలను ఫైల్ చేసుకుని ఆస్మృతులను సమీకరించు కుంటానని పొన్నం తెలిపారు. ఫోటో గ్రాఫర్‌ల సమస్యలను సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళతానని చెప్పారు.

ఈ కార్యక్ర మంలో తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్‌ఆలీ, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధర్, హరి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కబడ్డీ అసోసియేషన్‌కు హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్, అగస్టు 19, ప్రభాతవార్త:** స్పోర్ట్స్ కోడ్‌ను అమలు చేయకపోవడంపై వివరణ ఇవ్వాలని తెలంగాణ కబడ్డీ అసోసియేషన్‌కు హైకోర్టు ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. అసోసియేషన్ కార్యకలాపాలను పార్ట్‌టైం ఉద్యోగులు, సభ్యులతో కొనసాగిస్తున్నారనేదానిపై సవాలు చేస్తూ కబడ్డీ కోచ్ పవన్ కుమార్ యాదవ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్తో కూడిన బెంచ్ విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ అసోసియేషన్‌లో పార్ట్‌టైమ్ ఉద్యోగులు, సభ్యులు ఉన్నారని కోర్టుకు తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులు ఈ అసోసియేషన్‌లో సభ్యులుగా ఉండటం వల్ల క్రీడాభివృద్ధికి ఆటంకం కలుగుతోందని వాదించారు. తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ కార్యకలాపాలపై ఎంక్వైరీ జరిపించాలని కోరారు. తదుపరి అదనపు అడ్వకేట్ జనరల్ తన వాదనలు వినిపిస్తూ అసోసియేషన్ నిర్వహణలో ప్రభుత్వాల పాత్ర పరిమితమని కోర్టుకు విన్నవించారు. ఇరు పక్షాల వాదలు విన్న కోర్టు నేషనల్ స్పోర్ట్స్ కోడ్ 2011ను అమలు చేయకపోవడంపై వివరణ ఇవ్వాలని తెలంగాణ కబడ్డీ అసోసియేషన్‌కు నోటీసులు జారీ చేసింది. కేసులో తదుపరి విచారణను నాలుగు వారాలకు ధర్మాసనం వాయిదా వేసింది.

# సంక్షేమ గురుకులాల్లో మెరుగైన విద్య

## ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ వెంకటయ్య

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ సంక్షేమ గురుకులాల్లోని విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బి వెంకటయ్య సూచించారు. రాష్ట్రంలోని సంక్షే గురుకులాలను సందర్శిస్తున్న ఆయన వివిధ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. ఇందులో భాగంగా వెంకటయ్య బెల్లంపల్లిలోని సంక్షేమ గురుకుల బాలుర, బాలికల పాఠశా లను సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థులతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నభోజనం చేశారు. ఈ సందర్భంగా కమిషన్ ఛైర్మన్ మాట్లాడుతూ బాలికలహాస్టల్ ప్రహరీ సోలార్ ఫెన్సింగ్ అమర్చాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీగురుకుల విద్యా సంస్థలకు త్వరలోనే భవనాల నిర్మాణానికి నిధులు విడుదల అయ్యేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. గురుకుల పాఠశా లల్లో ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన ఫలితాలు రాబ ట్టాలని సూచించారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. నాణ్యతతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందిం చడంతో పాటు మెరుగైన విద్యను అందించాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో మనోజ్, ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, నీలాదేవి, ఎస్సీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**వినాయక మండపం ఏర్పాటుకు ఇబ్బందులు కలిగించొద్దు:** పట్టణంలోని బూడిదగడ్డ భక్తులు ఏర్పాటు చేసుకుం టున్న వినాయక మండపానికి అధికారులు ఎలాంటి ఇబ్బం దులు కలిగించవద్దని ఎస్సీ, ఎస్టీ కమిషన్ వెంకటయ్య సూచించారు. ఇటీవల రెవెన్యూ అధికారులు కూల్చిన వినా యక మండపాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ప్రభుత్వస్థలంలో ఏర్పాటు చేసుకున్న వినాయక మండపాన్ని భవిష్యత్‌లో ప్రభుత్వానికి అవసరం నిమిత్తం ఉపయోగించు కోవచ్చునన్నారు. వినాయక మండపం కూల్చి వేతపై బస్తీ లోని దళితులందరూ వినతిపత్రం అందజేయాలని తెలి పారు. అనంతరం పలు సమస్యలతో కూడిని వినతిపత్రాన్ని బస్తీ వాసులు అందజేశారు.

# పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి:డిజిపి

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని డిజిపి జితేందర్ తెలిపారు. డిజిపి కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో డిజిపి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ స ందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు శాఖలో అన్ని కేటగిరిల సిబ్బంది సమస్యలను ప్రాధాన్యతపరంగా తీసుకుని పరిష్కరిస్తానని తెలిపారు. పో లీసు సిబ్బంది పరిచేసే చోట అనువైన వాతావరణం కల్పించడంతో పాటు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం కీలకమని ఆయన తెలిపారు. ఇదే సమయంలో పోలీసులకు రావాల్సిన పదోన్నతులు ఇతర పరిపాలనా అంశాలను వేగ వంతంగా పరిష్కరించేందుకు చేస్తున్న కృషి సంఘం నా యకులకు తెలుసునని డిజిపి తెలి పారు. పోలీసు సిబ్బంది ఆరోగ్యం విషయంలో పోలీసు శాఖ అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందని ఆయన తెలిపారు . ఇందుకోసం అవసరమైన వైద్యులను నియమించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కాగా సమావేశంలో పోలీసు అధికారుల సంఘం నేతలు పోలీసులు ఎదుర్కొంటున్న సమస్యలను డిజిపి దృష్టికి తీసుకువచ్చారు. ఆరోగ్యంతో పాటు కుటుంబ సంక్షేమ చర్యలకు సంబంధిం చిన అం శాలను వారు డిజిపి వివరించారు. ఈ సమావేశంలో నిఘా విభాగం డిజి శివధర్ రెడ్డి, శాంతి భద్రత ల అదనపు డిజి మహేష్ భగవత్, పర్సనల్ విభాగం అదనపు డిజి అనిల్ కుమార్, పి అండ్ ఎల్ ఐజి రమేష్, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు గోపిరెడ్డి. సంక్షేమ అధికారి శ్రీ నివాస్ రెడ్డి, సిటీ అధ్యక్షుడు శంకర్ రెడ్డి, రాచకొండ విభాగం అధ్యక్షుడు భద్రా రెడ్డి, బెటాలియన్ ఉపాధ్యక్షుడు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారత్-చైనా సరిహద్దులు ప్రశాంతం

## జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్

**న్యూఢిల్లీ, ఆగస్టు 19**: భారత్ - చైనా దేశాల మధ్య సరిహద్దులు ప్రశాంతంగా ఉన్నాయని, భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ అన్నారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు సానుకూల దిశగా పయనిస్తున్నాయని చెప్పారు. గత ఏడాది అక్టోబర్‌లో సరిహద్దుల్లో సైనిక ప్రతిష్టంభన తొలగినప్పటి నుంచి రెండు దేశాల మధ్య శాంతియుత వాతావరణం నెలకొందని, దీనివల్ల రెండు దేశాలూ ప్రయోజనం పొందాయని దోవల్ పేర్కొన్నారు. సరిహద్దు వివాదంపై చర్చించేందుకు ఢిల్లీకి వచ్చిన చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో మంగళవారం అజిత్ దోవల్ భేటీ అయ్యారు. ఇద్దరూ ప్రత్యేక ప్రతినిధుల స్థాయిలో 24వ విడత చర్చలు జరిపారు. ప్రధాని నరేంద్ర మోదీ చైనా పర్యటనకు కొన్ని రోజుల ముందు ఈ భేటీ జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. చైనాలోని టియాన్జిన్‌లో ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సు జరగనుంది.

## సిపి రాధాకృష్ణన్‌కు ప్రతిపక్షాలు మద్దతు ఇవ్వాలి: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** వచ్చే నెల 9న జరిగే ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ఎన్‌డిఏ కూటమి తమ అభ్యర్థిని ప్రకటించిన విషయం తెలిసిందే. మహారాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్‌ను తమ అభ్యర్థిగా బరిలోకి దింపింది. ఈ నేపథ్యంలో ఎన్డీయె ఉపరాష్ట్రపతి అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని ప్రతిపక్షాలకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ విజ్ఞప్తి చేశారు.సిపి రాధాకృష్ణన్ వివాదాలు లేని జీవితాన్ని గడిపారని, ఆయన చాలా వినయపూర్వకమైన వ్యక్తి అని ప్రధాని మోడీ కొనియాడారు. ఈ మేరకు ఉపరాష్ట్రపతిగా సిపి రాధాకృష్ణన్‌కు ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు ప్రతిపక్షాలు సహాఅన్ని పార్టీలూ సహకరించాలని కోరారు.

# ప్రపంచమంతా ఇస్రో వైపు చూస్తోంది..

## ఉస్మానియా స్నాతకోత్సవంలో ఇస్రో ఛైర్మన్ డా.వి.నారాయణన్

### ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం



విద్యార్థినికి పట్టాను అందజేస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**హైదరాబాద్ (తార్నాక),ఆగస్టు 19 ప్రభాతవార్త :** భారత దేశం అన్ని రంగాల్లో ఎంతగానో అభివృద్ధి చెందిందని ఇస్రో ఛైర్మెన్ డాక్టర్ వి. నారాయణన్ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవం ఠాగూర్ ఆడిటోరియంలో మంగళ వారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వర్సిటీ చరిత్రలో తొలిసారిగా 1258 మంది పీహెచ్ డి పట్టాలు పొందారు. 2022-2023 విద్యాసంవత్సరానికి గాను 58 బంగారు పతకాలు, 2023-2024 విద్యాసంవత్సరానికి గాను 63 బంగారు పతకాలు, మొత్తం 121 బంగారు పతకాలను ప్రదానం చేశారు. ఇంగ్లీష్ లో ఉత్తమ పరిశోధక గ్రంథం సమర్పించిన గిరిజన విద్యార్థికి రాష్ట్ర గవర్నర్ పేరుతో ఒక బంగారు పతకం, ఐఏఎస్ అధికారిణి దేవసేన, తండ్రి పేరుపై ఎంబీఏ ఫైనాన్స్‌లో ఉత్తమ ప్రద ర్శన చేసిన వారికి ప్రొఫెసర్ సముద్రాల సత్యనారాయణ మూర్తి మెమోరియల్ బంగారు పతకాలను నూతనంగా ప్రదానం చేశారు. అనంతరం ప్రారంభమైన పట్టాల ప్రధాన కార్యక్రమానికి వర్సిటీ చాన్సలర్ హోదాలో రాష్ట్ర గవర్నర్ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్య అతిథిగా డాక్టర్ నారాయణన్ హాజరయ్యారు. వేదికపై ముఖ్యఅతిథితో పాటు గవర్నర్, ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలు, ఐఏఎస్ అధికారిణి దేవసేన, ఓఎస్డీ, డీన్లు ఆసీనులయ్యారు. అనంతరం వీసీ పట్టాలు, పతకాలు పొందనున్న విద్యార్థులచే వర్సిటీ సాంప్రదాయం ప్రకారం ప్రతిజ్ఞ చేయించారు. ముందుగా వర్సిటీ నివేదికను వీసీ చదివి వినిపించారు.అనంతరం గవర్నర్ చేతుల మీదుగా డాక్టర్ నారాయణను గౌరవ డాక్టరేట్ను ప్రదానం చేశారు. ఇస్రో ఛైర్మెన్ వి.నారాయణన్ మాట్లాడుతూ భారత అంతరిక్ష పరిశోధన ఎప్పటికప్పుడు నూతన ఆవిష్కరణలతో దూసుకెళుతూనే ఉంటుందన్నారు. భారత్ సాంకేతిక సత్తాను ప్రపంచానికి చాటుతూనే ఉంటుందన్నారు.ఏకంగా నలభై అంతస్థులంత ఎత్తైన భారీ రాకెట్ ను నిర్మించే పనిలో ఉన్నామని వెల్లడించారు. ఈ ఏడాది నావిక్ ఉపగ్రహం, ఎన్.1 రాకెట్ ప్రయోగం, అమెరికాకు చెందిన 6,500 కిలోల బరువైన కమ్యూనికేషన్, 2. కక్ష్యలోకి చేర్చడం వంటి ప్రాజెక్టులు తమ ముందున్న లక్ష్యమన్నారు.ప్రస్తుతం భారత్ కు కక్ష్యలో 55 ఉపగ్రహాలు ఉన్నాయని, వీటి సంఖ్యను మూడు లేదా నాలుగు రెట్లకు పెంచనున్నామని తెలిపారాయన. తనకు వచ్చిన గౌరవ డాక్టరేట్ దేశ అంతరిక్ష విభాగంలోని ఇరవై వేల మంది ఉద్యోగులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకుని భూమిపైకి తిరుగువచ్చిన తొలి భారతీయుడిగా శుక్లా నిలిచాడని గుర్తు చేశారు. కానీ దీనివెనుక ఎంతో మంది కష్టం దాగి ఉందని చెప్పారు. ఈ ఏడాది విజయవంతంగా 100వ ఉపగ్రహాన్ని శ్రీహరికోట నుంచి ప్రయోగించిందని పేర్కొన్నారు. అంతరిక్ష రంగంలో భారత దేశం ఉన్నత శిఖరాలను అధిరోహించిందన్నారు. ప్రపంచమంతా ఇస్రో వైపు చూస్తోందని చెప్పారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ ఓయూ కీర్తి ఎంతో గొప్పదని అన్నారు. ఎంతో మందిని ఓయూ తీర్చిదిద్దిందని చెప్పారు. దేశ విద్యారంగంలో జాతీయ విద్యా విధానం 2020 ఒక మైలురాయిగా అభివర్ణించారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి మాతృభాష ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు.

# భారీవర్షాలకు ఉధృతంగా పారుతున్న నదులు, వాగులు, వంకలు

## ఎస్సారెస్పీ స్పిల్‌వే నుంచి 3లక్షల 75వేల క్యూసెక్కుల నీరు విడుదల

**హైదరాబాద్,ఆగస్టు 19,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో వరుసగా నాలుగు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు నదులు, వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ములుగు,ఆదిలాబాద్, మెదక్,కుమురంభీమ్,జయశంకర్ జిల్లాల్లో మంగళవారం ఉదయం ఆరుగంటల వరకు అత్యధిక వర్షపాతంనమోదైంది. ములుగు జిల్లామంగపేటలో 18.7సెం.మి, ఏటూరునాగారం,16సెం.మి వెంకటాపూర్ 12సెం.మి జైనద్,వాంకిడి,సాత్నాలలో అత్యధిక వర్షం 11సెం.మి కురిసింది. మంగళవారం ఉదయం ఎనిమిదిన్నర నుంచి సాయంత్రం ఆరుగంటల వరకు భద్రాద్రికొత్తగూడెం పాల్వంచ మండలం సీతారామపట్నంలో 65సెం.మి వర్షం నమోదైంది. పెద్దపల్లి జిల్లా ధర్మారంలో 5సెం.మి, జగిత్యాలలో 4.9సెం.మి మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో 4.6సెం.మి జిల్లెలలో 4.4సెం.మి వర్షం కురిసింది. మహబూబ్‌నగర్ మూసాపేటమండలం జానంపేటలో అత్యల్ప వర్షం 2.9 నమోదైంది. ప్రాజెక్టులకు వరద పోటెత్తడంతో తెలంగాణలోని అనేక ప్రాజెక్టుల నుంచి గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల చేస్తున్నారు. మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎస్సారెస్పీ ప్రాజెక్టు గేట్లు39 ఎత్తి దిగువ ప్రాంతాలకు స్పిల్‌వే ద్వారా 3లక్షల 70వేల క్యూసెక్కుల నీటి విడుదల చేస్తున్నారు. మంగళవారం రాత్రి ఎనిమిదిగంటలకు ఎస్సారెస్పీకి ఎగువ నుంచి రెండులక్షల 78వేల క్యూసెక్కులనీరు ప్రాజెక్టులోకి వరదగా వస్తోంది.ఇందిరమ్మ వరదకాలువకు 20వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. కాకతీయ కెనాల్ నుంచిఐదువేల క్యూసెక్కులు, మిషన్‌భగీరథ,ఎస్కేప్ గేట్ నుంచి 8866 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నిజామాబాద్ జిల్లా నయాగార జలపాతంగా పిలుచుకొనే ఇందల్వాయి మండలంలోని సిర్నాపల్లి లోని శీలం జానకిబాయి చెరువు మత్తడి పోస్తుండటంతో అనేక మంది అక్కడకు వచ్చి సందడి చేస్తున్నారు. సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట, సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలాల సరిహద్దుల్లో నిర్మించిన అనంతగిరి జలాశయం నుంచి రంగనాయకసాగర్‌కి గోదావరి నీటిని నీటిపారుదలశాఖ అధికారులు సోమవారం పంపింగ్ చేశారు. అనంతగిరి జలాశయం సామర్థ్యం 3.5టీఎంసి లకుగాను 1.20 టిఎంసి నిల్వఉంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదనీటి వల్ల భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. గోదావరి నీటిమట్టం 41అడుగులకు చేరింది. సింగూరు ప్రాజెక్టు నుంచి నీటిని దిగువకు విడుదల చేయడంతో మంజీరా ఉగ్రరూపం దాల్చింది. వన దుర్గ ఆనకట్టపై 69,000 వేల క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. దీంతో ఏడుపాయల పుణ్యక్షేత్రం ఆరు రోజులుగా జలదిగ్బంధంలోనే ఉంది. గర్భగుడినీ మంజీరా ముంచెత్తింది. మరోవైపు సింగూరు ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఇన్‌ఫ్లో 39,009 క్యూసెక్కులు ఉండగా.. ఔట్ ఫ్లో 43,466 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 29.917 టిఎంసిలు కాగాప్రస్తుతం 19.534 టిఎంసిలుగా నమోదైంది. శ్రీశైలానికి నాలుగుల లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. ఈ మేరకు శ్రీశైలంలో 10 గేట్లు ఎత్తినారు. బయటకు 443004క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు.198 టిఎంసిల నీరు అందులో ఉంది. సాగర్‌లో 26 గేట్లు ఎత్తినట్లు అధికారులు ప్రకటించారు. 4,10,186 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నాగార్జునసాగర్‌కు ఉండగా అందులో నుంచి నాలుగులక్షల క్యూసెక్కులను బయటకు వదులుతున్నారు. మంచిర్యాల ఎల్లంపల్లి ప్రాజెక్టు 35 గేట్లు ఎత్తి, ఎల్లా 83 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. అలాగే నిర్మల్, కడెం ప్రాజెక్టు 2 గేట్లు ఎత్తి, 16 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. మహబూబ్ నగర్ పరిధిలోని జూరాల ప్రస్తుత నీటిమట్టం 317.370 మీటర్లకు చేరుకుంది నీటిపారుదలశాఖ గణాంకాలు తెలుపుతున్నాయి. పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 మీటర్లుగా ఉంది. దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ ప్రాజెక్టుకు వరద తగ్గింది. ఒక గేట్ ఎత్తి 750 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. పులిచింతల ప్రాజెక్టుకు కూడా భారీగా వరద ప్రవాహం ఉంది. 14 గేట్లు ఎత్తి దిగువకు 4,18,092 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. పూర్తిస్థాయి నీటి మట్టం 175 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 167.485 అడుగులుగా ఉందని నీటిపారుదలశాఖ లెక్కలు చూపుతున్నాయి సంగారెడ్డి సింగూరు ప్రాజెక్టుకి కూడా వరద కొనసాగుతుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 29.917 టీఎంసీలుగా ఉంది. ప్రస్తుతం 19.534 టీఎంసీలుగా నీటి నిల్వ ఉందని అధికారుల గణాంకాలు వివరిస్తున్నాయి.

# కేంద్ర మంత్రివర్గ కీలక నిర్ణయాలు

## రాజస్థాన్‌లోని కోటాకు గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు మంజూరు



**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** కేంద్రమంత్రివర్గం మంగళవారం కీలక నిర్ణయాలు తీసుకుంది. రాజస్థాన్ కోటాకు గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు మంజూరు చేయడం సహా మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. రాజస్థాన్‌లోని కోటాకు గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం మంజూరు. రూ. 1,507 కోట్లతో కోటాలో కొత్త విమానాశ్రయానికి ఆమోదం. కటక్-భువనేశ్వర్ మధ్య ఆరు లైన్ల రింగ్‌రోడ్డుకు ఆమోదం. రింగ్‌రోడ్డుకు రూ. 8,307 కోట్లు మంజూరు చేసూనత నిర్ణయం. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కేంద్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రాజస్థాన్‌లోని కోటా-బుండి వద్ద గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని రూ. 1,507 కోట్ల అంచనా వ్యయంతో అభవృద్ధి చేయడానికి ఎయిర్‌పోర్టు అధారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ) ఇచ్చిన ప్రతిపాదనను ఆమోదించింది. చంబల్ నది ఒడ్డున ఉన్న కోట.. రాజస్థాన్ పారిశ్రామిక రాజధానిగా గుర్తింపు పొందింది. అంతేకా కుండా, కోట నేషనల్ ఎడ్యుకేషన్ కోచింగ్ హబ్‌గానూ ప్రసిద్ధి చెందింది. అధికారిక ప్రకటన ప్రకారం రాజస్థాన్ ప్రభుత్వం ఎ-321 మోడల్ విమానాల నిర్వహణకు అనువైన గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ అభివృద్ధి కోసం 440.06 హెక్టార్ల భూమిని ఎఎఐకి బదలీ చేసింది. ఈ ప్రాజక్టులో భాగంగా 20 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో 1,000 పీక్ అవర్ ప్యాసింజర్లను (పిహెచ్‌పి) నిర్వహించగల సామర్థ్యం గల టెర్మినల్ భవనం నిర్మాణం, వార్షికంగా 2 మిలియన్‌ల మంది ప్రయాణికుల సామర్థ్యం, 3,200 మీటర్లు ఇంటూ 45 మీటర్ల రన్‌వే 11/29, ఎ-321 మోడల్ విమానాల కోసం 7 పార్కింగ్‌బేలతో కూడిన ఆప్రాన్, రెండు లింక్ టాక్సీవేలు, ఎటిసి కమ్ టెక్నికల్ బ్లాక్, ఫైర్ స్టేషన్, కార్ పార్కు, అనుబంధ పనులు చేపట్టనున్నారు.

# ఉద్యమానికి సిద్ధమవుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు

## 23న మహాధర్నాకి పిలుపునిచ్చిన యుఎస్‌పిసి

### సెప్టెంబర్ 1న విద్రోహ దినోత్సవం

### సెప్టెంబర్ 8న ఉద్యోగ జెఏసి బస్సు యాత్ర

### అక్టోబర్ 12న ఛలో హైదరాబాద్‌కి పిలుపునిచ్చిన ఎంప్లాయీస్ జెఏసి

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఆగస్టు 19:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమానికి సిద్ధమయ్యారు. ఇప్పటికే పలు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన, పోరాటాలకు పిలుపునివ్వగా.. మంగళవారం ఉద్యోగ, ఉపాధ్యాయ జెఏసి నేతలు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని అన్ని సంఘాలు కలిసి ఐక్యంగా ప్రభుత్వంపై జంగ్ చేయడానికి సిద్ధమయ్యాయి. ఉద్యోగుల జేఏసీ సెప్టెంబర్ 8 నుంచి బస్సు యాత్రను చేపట్టాలని నిర్ణయించగా.. అక్టోబర్ 12న లక్షలాది మందితో ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించింది. 14 ఉపాధ్యాయ సంఘాలు కలిపి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీగా ఏర్పడి ఈ నెల 23న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ దగ్గర తమ సమస్యల పరిష్కారానికి మహాధర్నా నిర్వహించాలని నిర్ణయించాయి. అలాగే ఉద్యోగ, ఉపాధ్యాయులు సిపిఎస్‌కి వ్యతిరేకంగా సెప్టెంబర్ 1న విద్రోహదినంగా నిరసన కార్యక్రమాలు చేయడానికి నిర్ణయించారు. తెలంగాణ ఉద్యోగుల జేఏసీ విస్తృతస్థాయి సమావేశం మంగళవారం హైదరాబాద్‌లోని టిఎన్‌జిఓ సెంట్రల్ ఆఫీస్‌లో ఛైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు అధ్వర్యంలో నిర్వహించగా 206 భాగస్వామ్య సంఘాలు పాల్గొన్నాయి. ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చూపుతున్న ఉదాసీన వైఖరికి నిరసనగా 63 డిమాండ్ల సాధన కోసం తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఉద్యమ కార్యచరణ ప్రకటించింది. సమావేశంలో ఎంప్లాయీస్ జేఏసి ఛైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, కోఛైర్మన్స్ చావా రవి, వంగా రవీందర్ రెడ్డి, జి. సదానందం గౌడ్, చకినల అనిల్ కుమార్, దాస్యా నాయక్, టి. లింగారెడ్డి, మధుసూధన్ రెడ్డి, ఎం. మణిపాల్ రెడ్డి, జి. శ్రీనివాస్ రెడ్డి, జి.దామోదర్ రెడ్డి, కె.లక్ష్మయ్య, పి.కృష్ణ మూర్తి, మారెడ్డి అంజి రెడ్డి, డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ ఎస్‌కె హుస్సేని (ముజీబ్), ఎ. సత్యనారాయణ, స్థిత ప్రజ్ఞ, వైస్ ఛైర్మన్స్ చంద్ర మోహన్, నూనే శ్రీధర్, డా. నరహరి, ఎం. చంద్రశేఖర్ గౌడ్, తిప్పర్తి యాదయ్య, ఎ.సత్యనారాయణ రెడ్డి, మోహన్ నారాయణ, జి. నరసయ్య, ఉమారెడ్డి, డి. సైదులు, రాజాగంగారెడ్డి, డా. కిరణ్ కుమార్, రవీంధర్ కుమార్, డా. మార్తా రమేష్, టి. కృష్ణ మోహన్, కస్తూరి వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ కార్యదర్శి బి. శ్యామ్, ప్రచార కార్యదర్శులు పద్మావతి, మహ్మద్ అబ్దుల్లా, వైద్యనాథ్, చక్రధర్, జి.గంగాధర్, డా. ఆర్.అజయ్ కుమార్, వి.మరియమ్మ, సెప్టెంబర్ 1న పాత పెన్షన్ సాధన సదస్సును హైదరా బాదులో తెలుగు లలిత కళాతోరణంలో నిర్వహించనుంది. 33 జిల్లాల కేంద్రాల్లో నిరసన ప్రదర్శన చేపట్టనుంది. సెప్టెంబర్ 8నుండి తెలంగాణ వ్యాప్తంగా ఉద్యోగుల చైతన్యం కోసం బస్సు యాత్రను చేపట్టాలని జేఏసి నిర్ణయించింది. సెప్టెంబర్ 8న వరంగల్ జిల్లా, 9న కరీంనగర్ జిల్లా. 10న ఆదిలాబాద్ జిల్లా, 11న నిజాంబాద్ జిల్లా, 12న సంగారెడ్డి మెదక్ జిల్లా, 15న వికారాబాద్ రంగారెడ్డి జిల్లాల్లో, 16న మహబూబ్నగర్ జిల్లా, 17న నల్లగొండ జిల్లా, 18న ఖమ్మం కొత్తగూడెం జిల్లాలో బస్సు యాత్రను నిర్వహించనున్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు నోటితో పలక రించి,నొసటితో వెక్కిరించినట్లుగా ఉందని జేఏసి విమర్శించింది.

## రేవంత్ రెడ్డిని కలిసిన సుకుమార్, దర్శకుడి కూతురును సన్మానించిన సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధిహైదరాబాద్,ఆగస్టు19:** ప్రముఖ సినీ దర్శకుడు సుకుమార్ కుటుంబ సమేతంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జాతీయ ఉత్తమ బాలనటిగా అవార్డు గెలుచుకున్న సుకుమార్ కుమార్తె సుకృతిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించి, సన్మానించారు. గాంధీ తాత చెటు చిత్రంలో ప్రదర్శించిన అద్భుత నటనకు గాను సుకృతి జాతీయ పురస్కారం అందుకుంది. ఈ నేపథ్యంలో సుకుమార్ తన భార్య, కుమార్తెతో పాటు ప్రముఖ నిర్మాత యలమంచిలి రవిశంకర్‌తో కలిసి హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లారు. చిన్న వయసులోనే జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న సుకృతి ప్రతిభను ముఖ్యమంత్రి ప్రశంసించారు. ఆమెను శాలువాతో సత్కరించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

నందమూరి కుటుంబంలో విషాదం

# ఎన్టీఆర్ పెద్ద కోడలు కన్నుమూత



పద్మజ భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎపి సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** నంద మూరి కుటుంబంలో తీవ్ర విషాదం చోటుచే సుకుంది. స్వర్గీయ నందమూరి తారకరామారావు పెద్ద కుమారుడు నందమూరి జయకృష్ణ భార్య పద్మజ (72)కన్నుమూశారు. కొంతకాలంగా అనా రోగ్యంతో బాధపడుతున్న ఆమె హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్ను మూశారు. ఎన్టీఆర్ పెద్ద అల్లుడు,మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావుకు పద్మజ స్వయాన సోదరి. మరణవార్త తెలియగానే నందమూరి, దగ్గుబాటి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. మరోవైపు నందమూరి కుటుంబ సభ్యులు, బం ధుమిత్రులు ఒక్కొక్కరుగా ఫిలింనగర్‌లోని జయ కృష్ణ నివాసానికి చేరుకుని పద్మజ భౌతికకా యానికి నివాళులు అర్పించారు. కాగా, హీరో నందమూరి చైతన్య కృష్ణ వాళ్ళ అమ్మనే ఈ పద్మజ

**చంద్రబాబు నివాళి:** నందమూరి పద్మజ భౌతికకాయానికి ఏపీ సీఎం చంద్ర బాబునాయుడు నివాళులర్పించారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని జయకృష్ణ నివాసానికి వెళ్లిన చంద్రబాబు పద్మజ కుటుంబ సభ్యులను పం ామర్శించారు. ఈ సందర్భంగా వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకు న్నారు."మా పెళ్లి విషయంలో జయకృష్ణ, పద్మజ పెద్ద దిక్కుగా ఉండి అన్నీ చూసుకున్నారు. ఇంట్లో అందరూ యంగ్‌స్టర్స్‌గా ఉంటే మా అత్తగారి తర్వాత ఆవిడే కుటుంబ పెద్దగా అందరితో కలుపుగోలుగా ఉండేవారు. నేను సినిమా టోగ్రఫీ మంత్రిగా ఉన్నప్పుడు ఎగ్జిబిటర్‌గా జయకృష్ణ నా దగ్గరికి వచ్చేవారు. ఆ తర్వాత ఎన్టీఆర్ గారిని కలవడం అవన్నీ జరిగాయి చంద్రబాబు తెలిపారు.

రెండు వారాల్లో పుతిన్ జెలెన్‌స్కీ భేటీ

# యుద్ధానికి తెరపడేనా?

**మాస్కో, ఆగస్టు 19:** రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో అలస్కా వేదికగా ట్రంప్ భేటీ అయిన విషయం తెలిసిందే. ఇక సోమవారం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో కూడా అమెరికా అధ్యక్షుడు సమావేశమయ్యారు. మరో రెండు వారాల్లో పుతిన్‌జెలెన్‌స్కీ భేటీ ఉండనున్నట్లు తాజా సమాచారం. చర్చల అనంతరం రష్యా అధినేతతో ట్రంప్ ఫోన్‌లో మాట్లాడినట్లు యూరోపియన్ నేతలు తెలి పారు. వచ్చే పక్షం రోజుల్లో జెలెన్‌స్కీతో భేటీ అయ్యేందుకు పుతిన్ అంగీక రించినట్లు తెలిపారు.కాగా, ఇరుదేశాల సంఘర్షణకు తెరదించేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, యూరోపియన్ నేతలు సోమవారం సమావేశం అయిన విషయం తెలిసిందే. సమావేశం అనంతరం వైట్‌హౌస్ వెలుపల జర్మన్ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ మాట్లాడుతూ జెలెన్‌స్కీతో సమావేశానికి పుతిన్ అంగీకరించినట్లు చెప్పారు. అయితే, ఆ భేటీ ఎక్కడ, ఎప్పుడు ఉంటుందన్నది ఇంకా ఖరారు కాలేదన్నారు. మరోవైపు త్రైపాక్షిక సమావేశానికి తాము సిద్ధంగా ఉన్నామని యూరోపియన్ నేతలు తెలిపారు. ఇదిలా ఉండగా జెలెన్‌స్కీ, యురోపియన్ దేశాల నేతలతో సమావేశం ముగిసిన అనంతరం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. త్వరలోనే రష్యా అధ్యక్షుడు పుతిన్, జెలెన్‌స్కీ మధ్య భేటీకి ఏర్పాట్లు జరుగుతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఇరువురు సమావేశమయ్యేందుకు అమెరికా ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటించారు. సుమారు నాలుగేళ్ల యుద్ధాన్ని ముగించేందుకు ఇది కీలక అడుగుగా అభివర్ణించారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ట్రూత్‌లో పోస్టు చేశారు. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా దాడి ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ యుద్ధానికి ముగింపు పలికేందుకు ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. పుతిన్‌జెలెన్‌స్కీ భేటీతోనైనా ఈ యుద్ధానికి ముగింపు పడుతుందో లేదో చూడాలి మరి.

# 'మురళీనాయక్' పాత్ర పోషించడం నా అదృష్టం



**తెలుగు** సైనికుడి మీద వస్తున్న ఫస్ట్ బయోపిక్ ఇది. ఈ సినిమాని తెలుగు తమిళ్ కన్నడ మలయాళం హిందీ భాషల్లో చిత్రీకరిస్తున్నాం. మాకు అవకాశం దొరికితే ఈ సినిమాని ఇంటర్నేషనల్ లెవెల్ లో తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఇది దేశం గర్వపడే సినిమా అవుతుందిఖి అన్నారు హీరో గౌతమ్ కృష్ణ. విషాన్ ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్ పై గౌతమ్ కృష్ణ కథానాయకుడిగా కే సురేష్ బాబు ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ఈ రోజు జరిగిన ప్రెస్ మీట్ లో ఈ సినిమాని అనౌన్స్ చేశారు.

ప్రెస్ మీట్ లో హీరో గౌతమ్ కృష్ణ మాట్లాడుతూ,జై భారత్ జై మురళి నాయక్. ఇది కేవలం ఒక సినిమా మాత్రమే కాదు. ఇది ఒక రియల్ హీరో కథ. ఇలాంటి కథలు చాలా అరుదుగా వస్తాయి. ఇప్పటివరకు ఒక్క తెలుగు సైనికుడు మీద కూడా బయోపిక్ రాలేదు. తెలుగు సైనికుడి మీద వస్తున్న ఫస్ట్ బయోపిక్ ఇది. ఈ సినిమాని తెలుగు తమిళ్ కన్నడ మలయాళం హిందీ భాషల్లో చిత్రీకరిస్తున్నాం. మాకు అవకాశం దొరికితే ఈ సినిమాని ఇంటర్నేషనల్ లెవెల్ లో తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నాం. నా గత సినిమా సోలో బాయ్ రిలీజ్ అయినప్పుడు మురళి నాయక్ ఫ్యామిలీని పిలిచి వారితో మాట్లాడడం జరిగింది. వారితో మాట్లాడుతున్నప్పుడు మురళి నాయక్ గురించి చాలా విషయాలు తెలుసుకున్నాను.

మురళి భారత సైన్యానికి సేవలందించాలనే కళ లక్ష్యంతో ఆర్మీలో చేరారు. మురళి నాయక్ లాంటి ఎంతోమంది సైనికులు బోర్డర్లో పోరాటం చేయడం వల్లే మనం ఇక్కడ మనం ఆనందంగా ఉండగలుగుతున్నాం. మురళి కథ ప్రపంచానికి తెలియాలి. ఆపరేషన్ సింధూరం మన దేశ చరిత్రలో ఒక ముఖ్య అధ్యాయం. అలాంటి ఒక వార్ లో పాల్గొని వీరమరణం పొందిన మురళి నాయక్ కథ ప్రపంచానికి తెలియాలి. ఇంత పవర్ఫుల్ సబ్జెక్టు నాకు చెప్పే అవకాశం రావడం నా అదృష్టం. మురళి పేరెంట్స్ ని కలిసాము. వారు ఏమి ఆలోచించకుండానే కచ్చితంగా మీరు ఈ కథని చెయ్యండి అని చెప్పారు. మాకు ఎలాంటి ఆశ లేదు. మా అబ్బాయి జీవితాన్ని ఉన్నది ఉన్నట్లుగా చూపించండి. ఈ దేశానికి పరిచయం చేయించండని చెప్పారు. మురళి గురించి తెలిసింది ఒక్క శాతమే. ఆయన కథను చెబుతుంటే నాకు కన్నీళ్లు ఆగలేదు. అలాంటి గ్రేట్ స్టోరీ ని ప్రజెంట్ చేయాలని మేము అనుకుంటున్నామ. దానికి మీ ప్రతి ఒక్కరు సపోర్టు కావాలి. ఇది నార్మల్ సబ్జెక్ట్ కాదు. మురళి నాయక్ రియల్ హీరో ఈ సినిమాని గ్రాండ్ స్కేల్లో తీయడానికి ముఖ్య కారణం నిర్మాత కె సురేష్ బాబు . మురళి నాయక్ నార్మల్ పర్సన్ కాదు. ఆయన సినిమా కూడా మామూలుగా ఉండకూడదు.

చాలా అద్భుతంగా ఈ సినిమాని పాన్ ఇండియా స్థాయిలో తీయడానికి పూర్తి సహకారం ఉంటుందని సురేష్ బాబు గారు ముందుకు వచ్చారు. అందుకు ఆయనకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ సినిమాలు చాలా బిగ్ అండ్ గ్రాండ్ స్కేల్లో నిర్మిస్తున్నారు. మురళి నాయక్ పేరెంట్స్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇది ఒక కేవలం సినిమా మాత్రమే కాదు. దేశం గర్వపడే ఒక ఎమోషన్.

నిర్మాత కే సురేష్ బాబు మాట్లాడుతూ,అందరికీ నమస్కారం. ఇది సినిమా కంటే ఇండియన్ ఎమోషన్. మురళి నాయక్ జీవితం అందరికీ ఇన్స్పిరేషన్. ఆయన దేశం కోసం ప్రాణాలు అర్పించారు. ఈ కథ, ఈ సినిమా అందరూ గర్వపడేలా ఉంటుంది. మురళి నాయక్ జీవితాన్ని తనపైకి అద్భుతంగా తీసుకురావడానికి మేము ప్రయత్నిస్తున్నాం. పాన్ ఇండియా లెవెల్ లో ఈ సినిమాని నిర్మిస్తున్నాం.మురళి నాయక్ తండ్రి మాట్లాడుతూ, భారత్ మాతాకీ జై, మురళి ఆపరేషన్ సింధూర్లో వీరోచితంగా పోరాడారు. గౌతమ్ బాబు మురళి గురించి మంచి మూవీ తీయాలి. భారతీయులందరికీ గుండెల్లో నిలిచిపోవాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా తీయడానికి మురళి నాయక్ తల్లిదండ్రులుగా మేము అంగీకరిస్తున్నాము. మురళి పాత్రలో గౌతం బాబుని చూడడం మురళి తల్లిదండ్రులుగా మేము చాలా సంతోషపడుతున్నాం.

ఈ సినిమా పెద్ద విజయం కావాలని కోరుకుంటున్నాను. జైహింద్ మురళి నాయక్ తల్లి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మురళి ఆర్మీలో జాయిన్ కావాలని కలలు కన్నాడు. భారత్ కి సేవ చేయాలని వెళ్ళాడు. చచ్చినా బ్రతికిన అక్కడే అనుకున్నాడు. తల్లిదండ్రులుగా మేము కూడా తనకి సపోర్ట్ చేశాము. గౌతమ్ కూడా నాకు కొడుకు లాంటి వాడే. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను.

# కొత్త లుక్ లో మెస్మరైజ్ చేయబోతున్న గ్లోబల్ స్టార్ రామ్ చరణ్



**ప్రతిష్టాత్మక** పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'లో ఎన్నడూ చూడని కొత్త లుక్ లో మెస్మరైజ్ చేయబోతున్న గ్లోబల్ స్టార్ రామ్ చరణ్

నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ పాన్ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే సినిమా ఫస్ట్ షాట్ గ్లింప్స్ తో దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. రామ్ చరణ్ పెద్దిలో నెవర్ బిఫోర్ లుక్‌తో మెస్మరైజ్ చేయడానికి రెడీ అయ్యారు. టాప్ సెలబ్రిటీ స్టైలిస్ట్ ఆలీం హాకీం, రామ్ చరణ్ కోసం స్పెషల్ కేర్ తీసుకొని సరికొత్త లుక్ లో ప్రెజంట్ చేయబోతున్నారు. రామ్ చరణ్ స్టైల్, స్వాగ్‌లో కొత్త బెంచ్‌మార్క్‌ను క్రియేట్ చేయనున్నారు.

రీసెంట్ గా స్టైలిస్ట్ ఆలీం హాకీం, రామ్ చరణ్ తో కలిసి దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రామ్ చరణ్ పుట్టిన రోజు మార్చి 27న విడుదల కానున్న పెద్ది, తన కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులలో ఒకటిగా ఇప్పటికే సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ చిత్రం నుంచి కన్నడ సూపర్‌స్టార్ శివ రాజ్‌కుమార్ ఫస్ట్ లుక్ కూడా ఇటీవల అతని పుట్టినరోజున విడుదలైంది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ కథానాయికగా నటించగా, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రఖ్యాత సినిమాటోగ్రాఫర్ ఆర్ రత్నవేలు డీవోపీగా పని చేస్తున్నారు. ఆస్కార్ అవార్డు గ్రహీత మాస్ట్రో ఎ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్. రామ్ చరణ్ పుట్టినరోజు మార్చి 27, 2026న ఈ చిత్రం విడుదల కానుంది.

# యూనివర్సిటీ పేపర్ లీక్ 22న రిలీజ్



**ఆగస్టు 22** న రిలీజ్ అవుతోన్న ఆర్ నారాయణ మూర్తి యూనివర్సిటీ పేపర్ లీక్ సినిమాలో అద్భుతమైన ఎమోషన్స్ వున్నాయి.. ప్రముఖ హాస్య నటులు పద్మశ్రీ బ్రహ్మానందంహాయిగా తలరా స్నానంచేసి నేత చీర కట్టుకున్న స్త్రీలా ఉన్న సినిమా యూనివర్సిటీ పేపర్ లీకేజ్.. అందరం చూడాల్సిన సినిమా.. ప్రముఖ హాస్య నటులుపద్మశ్రీ బ్రహ్మానందం మాట్లాడుతూ, నలభై సంవత్సరాలనుండి నాకు తెలిసిన నారాయణ మూర్తి నిరంతరం ప్రజలు, ప్రజలు అందునా పేదవాళ్లు పేదవాళ్లు.వారు పడుతున్న కష్టాలు వారు పడుతున్న భాధలు.. నటుడుగా నటించడం కాకుండా ఒక మెసేజ్ అనేది ప్రపంచానికి ఇవ్వాలి అనేటటువంటి వ్యక్తి నారాయణ మూర్తి. నేను థియేటర్ లో ప్రివ్యూ లు చూసి చాలాకాలం అయ్యింది. ఈ సినిమా ఎందుకు చూడాలి అనుకున్నాను అంటేదర్శకుడు వేరు నిర్మాతవేరు టెక్నీషియన్స్ వేరు. ఆ 24శాఖల పని అంతా అవన్నికూడా ఒక్కడే కాడి మోసి తాను చెప్పాలనుకున్నది అద్భుతంగా సినిమా తీసి చూపించాలనుకుంటాడు ఎందుకు అంటే అది మీకోసం ప్రజలకోసం పేద ప్రజలకోసం . ఈ సినిమా చూస్తున్నంతసేపు నాకు అనిపించింది ఇందులో అద్భుతమైన ఎమోషన్ వుంది. తండ్రి కొడుకు, తండ్రి కూతురు.. ఆ తండ్రి చదివించి చదివించి ఆ తండ్రి చేసిన త్యాగం, అలాగే ఆ కొడుకు తండ్రి కోసం చేసిన త్యాగం ఇలాంటి ఎమోషన్స్ అన్నిటినీ ఒకచోటకు తీసుకొచ్చి, ఎంత దారుణంగా హ్యూమన్ ఎమోషన్ తో ఈ సొసైటీ ఆడుకుంటుందో చెప్పే ప్రయత్నం నారాయణ మూర్తి చేశారు.అవినీతి బంధుప్రీతి అలుముకున్న చీకటి బజారు అలుముకున్న ఈదేశం ఎటు దిగజారు అన్నాడు శ్రీ శ్రీ. 50 ఏళ్ల కిందట మాట అది. దాన్ని ఈరోజు మాములు మనుషులకు కూడా అందుబాటులో ఉండాలి అని కష్టపడి కష్టపడి సినిమా తీసాడు తనకోసం కాదు మీకోసం. తన ఈ చొక్కా ఈ ప్యాంట్ అదే అతని జీవితం. అది మీకు అంకితం..ఆర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ:తెలుగు చలన చిత్ర పరిసరాల్లో ఒక కస్తూరి శివరావు గారు ఎరా చూసాము రమణారెడ్డి గారు రేలంగి ఎరా చూసాము అల్లు రామలింగయ్య ఎరా చూసాము పద్మనాభం, రాజబాబు గార్ల ఎరా చూసాము ఇపుడు బ్రహ్మానందం ఎరా చూస్తున్నాము. ఆయన మహానటుడు మహా జ్ఞాని. అన్నింటిని మించి మాస్టరు. అందుకే నా పేపర్ లీకేజ్ సినిమా లోగోను ఆయనచే ఆవిష్కరింపచేసుకొని సినిమా రెడీ అయిన తరువాత ఆయనను కలసి ఈ సినిమా చూసి నాలుగు మాటలు చెప్పాలని విజ్ఞప్తి చేశాను. ఇంత బిజీలో కూడా యూనివర్సిటీ సినిమా చూసి నన్ను ఆశీర్వదించి నాపై ప్రేమను చూపిస్తున్న బ్రహ్మానందంకి మీ అందరి సమక్షంలో శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. యూనివర్సిటీ పేపర్ లీక్ సినిమా ఆగస్టు 22 న రిలీజ్ చేస్తున్నాను మీరు చూడండి ఏమాత్రం బాగున్నా ఆదరించండి. మరిన్ని సినిమాలు తీసే శక్తిని ప్రసాదించండి అని అన్నారు.

నటీనటులు : ఆర్. నారాయణ మూర్తి, వైఎస్ కృష్ణేశ్వర్ రావు, తిరుపతి నాయుడు, విజయ్ కుమార్, పాటలు గద్దర్ జలదంకి సుధాకర్, వేల్పుల నారాయణ.మోటపలుకులు రమేష్,ఎడిటింగ్ మాలిక్‌కెమెరా బాబూరావు దాస్‌కథస్క్రీన్ ప్లే మాటలు సంగీతం దర్శకత్వం నిర్మాత ఆర్. నారాయణ మూర్తి

# 'అర్జున్‌చక్రవర్తి'లాంటి సినిమా ఇంతవరకు రాలేదు



సినిమా ఖచ్చితంగా అందరికీ కనెక్ట్ అవుతుంది: నిర్మాత శ్రీని గుబ్బల విజయ రామరాజు టైటిల్ రోల్ పోషించిన స్పోర్ట్స్ డ్రామా 'అర్జున్ చక్రవర్తి'. విక్రాంత్ రుద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమాని నిర్మాత శ్రీని గుబ్బల నిర్మించారు. ఇప్పటికే ఈ సినిమాకు 46 ఇంటర్నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ వచ్చాయి. ఇటివలే రిలీజైన టీజర్, సాంగ్స్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్మాత శ్రీని గుబ్బల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**మీ నేపథ్యం గురించి?**

మాది వెస్ట్ గోదావరి తణుకు. మా నాన్న గుబ్బల రామారావు సోషల్ వర్కర్. నేను యుఎస్ వెళ్లి 18 ఏళ్ళు అవుతుంది. నాకు మొదటి నుంచి క్రియేటివిటీ పై ఆసక్తి ఉంది. మేం సాఫ్ట్వేర్ లో కూడా క్రియేటివ్ వర్క్ చేస్తుంటాం. క్రియేటివిటీ మీద ఇష్టం డెవలప్ అవుతూ అలా సినిమాల్లోకి రావడం జరిగింది.

**ఈ ప్రాజెక్టు ఎలా స్టార్ట్ అయింది?**

మా కజిన్ ద్వారా డైరెక్టర్ విక్రాంత్ పరిచయమయ్యారు. ఆయన చెప్పిన కథ చాలా నచ్చింది. ఒక ఆరు నెలలు ట్రావెల్ అయిన తర్వాత ప్రాజెక్ట్ ని స్టార్ట్ చేయాలనుకుని నిర్ణయించుకున్నాం. డైరెక్టర్ కి క్రియేటివ్ సైడ్ పూర్తిగా ఫ్రీహ్యాండ్ ఇచ్చాం.

**మీ తొలి సినిమాని స్పోర్ట్స్ డ్రామాగా తీసుకోవడానికి కారణం?**

క్రియేటివ్‌గా ఏదైనా కొత్తగా చేస్తున్నప్పుడు ఆ ఆనందం వేరుగా ఉంటుంది. కబడ్డీ బ్యాక్ డ్రాప్ లో ఇప్పటివరకు కొన్ని కథలు వచ్చాయి. అయితే ఈ సినిమాలో చూపిస్తున్నంత సీరియస్ గా ఇప్పటివరకు సినిమా రాలేదు. కచ్చితంగా ఒక బెంచ్ మార్క్ మూవీ అవుతుందని చాలెంజ్‌గా తీసుకుని సినిమా చేశాం.

**అర్జున్ చక్రవర్తి కథ గురించి చెప్పండి?**

నల్గొండలో కబడ్డీ ప్లేయర్ నాగులయ్య. అతనిని అర్జున్ అని కూడా పిలుస్తారు. ఆయన అద్భుతమైన ప్లేయర్. ఆయన జీవితంలో ట్రూ ఈవెంట్స్ 60, 40 ఫిక్షన్ తో ఈ కథని చేయడం జరిగింది.

# 'లవ్‌యూ రా' ఘనంగా ఆడియో లాంచ్



**సముద్రాల** సినీ క్రియేషన్స్ బ్యానర్ మీద చిన్ను హీరోగా, గీతికా రతన్ హీరోయిన్‌గా సముద్రాల మంత్రయ్య బాబు, కొన్నిపాటి శ్రీనాథ్ ప్రజాపతి నిర్మాతలుగా రానున్న చిత్రం లవ్ యూ రా. ఈ మూవీకి ప్రసాద్ ఏలూరి దర్శకత్వం వహించారు. ఈ మూవీని సెప్టెంబర్ 5న విడుదల చేయబోతోన్నారు. ఈ క్రమంలో సినిమాకు సంబంధించిన ఈవెంట్‌ను సోమవారం (ఆగస్ట్ 18) నాడు నిర్వహించారు. ఈ క్రమంలో 'ఏ మాయ చేశావే పిల్లా' 'వాట్సప్ బేబీ'యూత్ అబ్బా మేమ్ము,'దైవాన్నే అడగాల్తా అనే పాటలను లాంచ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన ప్రెస్ మీట్‌లోహీరో చిన్ను మాట్లాడుతూ,లవ్ యూ రానాకు మొదటి చిత్రం. నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. ఈ ప్రయాణంలో మా వెన్నంటే నిలిచిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ప్రసాద్ ిా నన్ను నమ్మి ఈ పాత్రను ఇచ్చారు. 'లవ్‌యూ ర్గా ఆద్యంతం అందరినీ కడుపుబ్బా నవ్వించేలా ఉంటుంది. గీతిక పాత్రకు ప్రాణం పోశారు. కృష్ణ సాయి కారెక్టర్ అందరినీ నవ్విస్తుంది. చంద్ర శేఖర్ పాత్ర చాలా బాగా వచ్చింది. మా చిత్రంలో హారర్, కామెడీ, లవ్ ఇలా అన్ని అంశాలుంటాయి. ఈశ్వర్‌మాకు మంచి పాటలు ఇచ్చారు. సెప్టెంబర్ 5న మా చిత్రం రాబోతోంది. మీడియా సపోర్ట్ ఉంటేనే మాలాంటి వాళ్లు ఆడియెన్స్ వరకు చేరుకుంటాం. మా మూవీని అందరూ చూసి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను అని అన్నారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ,లవ్ యూ రా చిత్రం సెప్టెంబర్ 5న రాబోతోంది. ఈ చిత్రం పెద్ద విజయం సాధించాలి. శ్రీనాథ్ చెప్పినట్టుగా ఈ మూవీ వందకు రెండొందల శాతం సక్సెస్ అవుతుంది. టీం అందరికీ ఆల్ ది బెస్ట్ అని అన్నారు. హీరోయిన్ గీతిక మాట్లాడుతూ,లవ్‌యూ రా టీం అంతా కలిసి ఎంతో సరదాగా షూటింగ్ చేశాం. సినిమా అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను. మా మూవీకి పని చేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదములు. సెప్టెంబర్ 5న మా చిత్రం రాబోతోంది. అందరూ చూసి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను అని అన్నారు. నిర్మాత శ్రీనాథ్ ప్రజాపతి మాట్లాడుతూ, లవ్ యూ రా సినిమాను నేను చూశాను. నాకు చాలా నచ్చింది. అందుకే ఈ మూవీతో అసోసియేట్ అయ్యాను. ఎక్కడా కూడా కొత్త వాళ్లు ఈ మూవీని చేసినట్టుగా అనిపించదు. ఈ మూవీ కచ్చితంగా అందరినీ ఆకట్టుకుంటుంది. నేచర్‌లో తీసిన నేచురల్ మూవీ అని అన్నారు.

దర్శకుడు ప్రసాద్ ఏలూరి మాట్లాడుతూ, 'లవ్ యూ రా ' మా మూవీని చూసి మెచ్చుకున్న డిస్ట్రిబ్యూటర్ దయానంద్‌కి థాంక్స్. సెప్టెంబర్ 5న మా చిత్రం రాబోతోంది. నాకు రాజమౌళి, సందీప్ రెడ్డి వంగా స్ఫూర్తి. చిన్న చిత్రాల్ని కూడా మీడియా ఎంకరేజ్ చేస్తూనే ఉంటుంది. మా మూవీని మీడియా ప్రమోట్ చేయాలని, ఆడియెన్స్ వరకు రీచ్ చేయాలని కోరుకుంటున్నాను అని అన్నారు.నటుడు కృష్ణ సాయి మాట్లాడుతూ,'లవ్ యూ రా'చిత్రం అందరినీ నవ్వించేలా ఉంటుంది. మా దర్శకుడు ఈ చిత్రం గురించి చాలా కష్టపడ్డారు. మా హీరో చిన్ను, హీరోయిన్ గీతిక చక్కగా నటించారు. మా సినిమాను సక్సెస్ చేయాలని ఆడియెన్స్‌ను కోరుకుంటున్నాను అని అన్నారు.

# అక్టోబర్10న శశివదనే : విడుదల



**రక్షిత్ అట్లూరి,** కోమలి ప్రసాద్ జంటగా గౌరీ నాయుడు సమర్పణలో ఏజీ ఫిల్మ్ కంపెనీ, ఎస్‌వీఎస్ స్టూడియోస్ బ్యానర్ల మీద అహితేజ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి గోదాల నిర్మించినచిత్రం'శశివదన్నే . ఈమూవీకి సాయి మోహన్ ఉబ్బనదర్శకత్వం వహించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన గ్లింప్స్, టీజర్ ఆడియెన్స్‌ను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఫీల్ గుడ్ వింటేజ్ విలేజ్ లవ్ స్టోరీగా తెరకెక్కించిన 'శశివదనే' చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను మేకర్లు సోమవారం నాడు ప్రకటించారు.'శశివదనే' చిత్రాన్ని దసరా సీజన్‌లో అక్టోబర్ 10న భారీ ఎత్తున విడుదల చేయబోతోన్నట్టుగా నిర్మాతలు ప్రకటించారు. ఓ అందమైన ప్రేమ కథా చిత్రానికి విజువల్స్, మ్యూజిక్ ఎంత ప్రాముఖ్యం అన్నది ప్రత్యేకంగా చెప్పాల్సినపని లేదు. శశివదనే మూవీని మేకర్స్ ఓ దృశ్యకావ్యంగా మలిచారు. ఈ సినిమాకు అనుదీప్ దేవ్ అందించిన నేపథ్య సంగీతం మేజర్ అస్సెట్ కానుంది. రక్షిత్ అట్లూరి, కోమలి ప్రసాద్ జంటగా నటించిన ఈ చిత్రంలో శ్రీమాన్, దీపక్ ప్రిన్స్, జబర్దస్త్ బాబీ తదితరులు నటించారు. అక్టోబర్ 10న ఈ చిత్రం భారీ ఎత్తున విడుదల కాబోతోంది. నటీనటులు : రక్షిత్ అట్లూరి, కోమలి ప్రసాద్, శ్రీమాన్, దీపక్ ప్రిన్స్, జబర్దస్త్ బాబీ తదితరులు. సాంకేతిక బృందంబ్యానర్ : ఏజీ ఫిల్మ్ కంపెనీ, ఎస్‌వీఎస్ స్టూడియోస్, సమర్పణ : గౌరీ నాయుడు, నిర్మాతలు : అహితేజ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి గోదాల, దర్శకుడు : సాయి మోహన్ ఉబ్బన, సంగీత దర్శకుడు : శరవణ వాసుదేవన్, నేపథ్య సంగీతం :అనుదీప్ దేవ్, కెమెరామెన్ :శ్రీ సాయికుమార్ దారా, ఎడిటర్ : గ్యారీ బీహెచ్, కాస్ట్యూమ్ డిజైనర్ :గౌరీ నాయుడు, పీఆర్వో : ఫణి, నాయుడు (బియాండ్ మీడియా) మార్కెటింగ్ : విష్ణు తేజ పుట్టా (క్రాస్ క్లిక్ మార్కెటింగ్ .

# లిటిల్ హార్ట్స్' ఈవెంట్‌లో అనిల్ రావిపూడి



.టీనేజ్ లైఫ్ లోని పన్నీ ఇన్సిడెంట్స్‌ను"లిటిల్ హార్ట్స్" మూవీలో లైవ్‌లీగా చూపించారు టీజర్ రిలీజ్ ఈవెంట్ లో బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి..90 మిడిల్‌క్లాస్ బయోపిక్ ఫేమ్ మోళి తనుజ్, అంబాజీపేట మ్యారేజి బ్యాండు మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం లీడ్ రోల్స్ లో నటిస్తున్న మూవీ "లిటిల్ హార్ట్స్". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. 90 మిడిల్ క్లాస్ బయోపిక్ ఫేమ్ డైరెక్టర్ ఆదిత్యహాసన్"లిటిల్ హార్ట్స్"మూవీకి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమా కంటెంట్ నచ్చి నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి సెప్టెంబర్ 12న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నారు. ఈ రోజు ఈ చిత్ర టీజర్ ను బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈటీవీ విన్ నుంచి నితిన్ మాట్లాడుతూ అనగనగా, ఎయిర్, కనకమహాలక్ష్మి హ్యాట్రిక్ సక్సెస్ తర్వాత ఈటీవీ విన్ నుంచి వస్తున్నచిత్రమిది. థియేటర్స్‌లోమీరుఫ్యామిలీతో కలిసి ఎంజాయ్ చేసేలా సినిమా ఉంటుంది. థియేటర్స్ లో ఒకసారి చూస్తే మళ్లీ చూడాలని అనుకుంటారు. "లిటిల్ హార్ట్స్" ను థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్న బన్నీవాస్, వంశీ నందిపాటి కి థ్యాంక్స్ అన్నారు.మ్యూజిక్ డైరెక్టర్ సింజిత్ యెర్రమల్లి మాట్లాడుతూ "లిటిల్ హార్ట్స్" టీమ్ అందరికీ బెస్ట్ విశెస్ అందిస్తున్నా. ఒక మంచి మూవీ చేశామనే నమ్మకంతో మేమంతా ఉన్నాం. ఈ సినిమాను థియేటర్స్ లో చూసి ఆదరించండి అన్నారు. డైరెక్టర్ సాయి మార్తాండ్ మాట్లాడుతూ 2గంటల 3 నిమిషాల సినిమా చాలా బాగా వచ్చింది. థియేటర్స్ లో బాగా ఎంజాయ్ చేస్తారు. మంచి ప్రయత్నం చేశామని నమ్మకంతో మేమంతా ఉన్నాం. అన్నారు.నటుడు రాజీవ్ కనకాల మాట్లాడుతూ "లిటిల్ హార్ట్స్"" ఈ సినిమాలో నాకొక కొత్త తరహా క్యారెక్టర్ లో నటించే అవకాశం దక్కింది. థియేటర్స్‌లో ఈ సినిమాను తప్పకుండా చూడాలని కోరుతున్నాననిఅన్నారు. ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి మాట్లాడుతూ, మా "లిటిల్ హార్ట్స్" సినిమా టీజర్ లాంఛ్ చేసేందుకు వచ్చిన బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడికి థ్యాంక్స్. ఆయన మంచి సినిమాలు చేయడమే కాదు.అందరికీ రీచ్ అయ్యోలా ఎలా ప్రమోట్ చేయాలో చేసి చూపించారు."లిటిల్ హార్ట్స్" సినిమా చూసి మీరంతా థియేటర్స్ లో కడుపునొప్పి పుట్టేలా నవ్వితే వాళ్లకు కడుపునొప్పి తగ్గేందుకు మెడిసిన్స్ ఫ్రీగా ఇస్తాం. సెప్టెంబర్ 12న మా మూవీని థియేటర్స్ లో తప్పకుండా చూడండి. అన్నారు. ప్రేక్షకులు తప్పకుండా ఆదరణ చూపిస్తారు. శివానీ బిజీ హీరోయిన్ అవుతోంది. రాజీవ్ ఈ అల్లరి కొడుకును భరించే తండ్రిగా ఆకట్టుకునేలా నటించారు. ఈటీవీ విన్ సాయి, నితిన్‌కు నాఅభినందనలు, మంచి కంటెంట్ తీసుకొస్తున్నారు.మంచి కంటెంట్ థియేటర్స్ లోకి రావాల్సిన అవసరం ఉంది. మీరు వీలైనన్ని ఎక్కువ మూవీస్ థియేటర్స్ కు తీసుకురావాలని కోరుతున్నా. వంశీ కి, బన్నీవాస్ కి కంగ్రాట్స్ చెబుతున్నా, వాళ్లు ఈ మూవీతో హిట్ కొట్టినట్లే. అన్నారు.

నటీనటులు మోళి తనూజ్, శివానీ నాగరం, రాజీవ్ కనకాల, ఎస్ ఎస్ కాంచి, అనిత చౌదరి, సత్య కృష్ణన్, తదితరులు.

# ఎప్పటికి గుర్తుండి పోతుంది

నిర్మాత విజయ్ దొంకాడ



'పరదా' ఎప్పటికి గుర్తుండిపోయే సినిమా అవుతుంది. ఆడియన్స్‌కు డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తుంది: నిర్మాత విజయ్ డొంకాడ సినిమా బండి ఫేమ్ డైరెక్టర్ ప్రవీణ్ కాండ్రేగుల 'పరద్దా అనే మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌తో వస్తున్నారు. ది ఫ్యామిలీ మ్యాన్ సిరీస్ మేకర్స్ రాజ్, డికె మద్దతు ఇస్తున్నారు.

అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా, దర్శన రాజేంద్రన్‌తో పాటు, సంగీత ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆనంద మీడియా బ్యానర్‌పై శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకడ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ ట్రైలర్ పాటలు మంచి బజ్ క్రియేట్ చేశాయి.

'పరదా' ఆగస్ట్ 22న థియేటర్స్‌లో రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా నిర్మాత విజయ్ డొంకాడ విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఎఈ కథని టేకాఫ్ చేయడానికి కారణం?**

డైరెక్టర్ ప్రవీణ్ నాకు సినిమాబండి నుంచి తెలుసు. ఆనంద మీడియా బ్యానర్ పెట్టిన తర్వాత మేము దుల్కర్ సల్మాన్‌తో కలిసి ఒక సినిమా చేయాలనుకున్నాం. కానీ కొన్ని కారణాల వలన అది కుదరలేదు. అయితే ఈ బ్యానర్‌లో తొలి సినిమాగా ఒక గుర్తుండిపోయే కథ చెప్పాలని భావించాము. అప్పుడు ప్రవీణ్ పరదా ఐడియా చెప్పారు. చాలా నచ్చింది. తప్పకుండా ఇది గుర్తుండిపోయే సినిమా అవుతుంది. కమర్షియల్‌గా ఎంత చేస్తుందనేది ఆడియన్స్ డిసైడ్ చేస్తారు. కథగా మాత్రం నాకు చాలా బాగా నచ్చింది. తెలుగులో చాలా కొత్త అటెంప్ట్ అవుతుంది.

**ఇది నిజంగా జరిగిన కథ?**

కాదండి. పరదా ఫిక్షనల్ స్టోరీ. అయితే ఈ కథ మొదలవడానికి ఒక ట్రూ ఇన్స్పిరేషన్ ఉంది. అయితే అది ఏంటి అనేది ఇప్పుడే రివిల్ చేయడం లేదు. మీరు సినిమాలో చూసినప్పుడు తెలుస్తుంది.

**ఈ కథలో అనుపమని తీసుకోవాలని ఆలోచన ఎవరిది?**

నేను, డైరెక్టర్ కలిసి తీసుకున్న నిర్ణయం.ఈ కథ అనుకున్నప్పుడే అనుపమ పర్ఫెక్ట్ ఆప్ట్‌గా ఉంటుందని మేమిద్దరం అనుకున్నాం. అనుపమ కథ విన్న వెంటనే ఓకే చెప్పారు. కథ వినగానే చాలా కనెక్ట్ అయ్యారు. ఫస్ట్ కాపీ చూసి ఈ సినిమా తన కెరీర్‌లో బెస్ట్ సినిమా అవుతుందని చాలా ఎమోషనల్ అయ్యారు. చాలా ఓన్ చేసుకొని ప్రమోషన్స్ చేశారు. అలాగే దర్శన, సంగీత పాత్రలు కూడా అద్భుతంగా వుంటాయి. సంగీత చాలా మంచి సపోర్ట్ ఇచ్చారు.

# మిస్ యూనివర్స్ ఇండియా 'మణిక'



ఈ ఏడాది మిస్ యూనివర్స్ ఇండియా కిరీటాన్ని మణిక విశ్వకర్మ సొంతం చేసుకున్నారు. జైపూర్ వేదికగా ఆగస్టు 18న జరిగిన 'మిస్ యూనివర్స్ 2025 (మిస్ యూనివర్స్ ఇండియా 2025) పోటీల్లో ఆమె గెలుపొందారు. 2024 మిస్ యూనివర్స్ ఇండియా రియా సింఘా.. మణికకు కిరీటాన్ని అలంకరించారు. ఈ ఏడాది నవంబర్‌లో థాయ్‌లాండ్‌లో జరగనున్న 74వ మిస్ యూనివర్స్ పోటీల్లో భారత్ తరఫున మణిక ప్రాతినిధ్యం వహించనున్నారు. ఇక ఈ పోటీల్లో ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన తాన్య శర్మ ఫస్ట్ రన్నరప్‌గా, మోహక్ ధింగ్రా సెకండ్ రన్నరప్‌గా నిలిచారు. హరియాణా అమ్మాయి కౌశిక్ మూడో స్థానాన్ని సొంతం చేసుకున్నారు. మిస్ యూనివర్స్ ఇండియా 2025'గా నిలవడంతో మణిక గురించి నెటిజన్‌లు తెగ వెతికేస్తున్నారు. రాజస్థాన్‌లో పుట్టిన ఆమె ప్రస్తుతం ఢిల్లీలో చేరారు. పొలిటికల్ సైన్స్‌లో డిగ్రీ ఫైనల్ ఇయర్. చదువుతున్నారు. క్లాసికల్ డ్యాన్సర్. జాతీయ స్థాయిలో ఎన్నో



ప్రదర్శనలు ఇచ్చి గుర్తింపు సొంతం చేసుకున్నారు. చిత్రలేఖనంలోనూ ప్రావీణ్యం ఉంది. మిస్ యూనివర్స్ రాజస్థాన్ 2024 టైటిల్‌ను కూడా కైవసం చేసుకున్నారు. మణికకు సమాజ సేవ కూడా ఎక్కువే. న్యూరోనోవా అనే సంస్థను స్థాపించారు. న్యూరోలాజికల్ సమస్యలతో బాధపడే వారికి సేవలు అందిస్తారు. మిస్ యూనివర్స్ ఇండియా కిరీటాన్ని సొంతం చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. మణిక. "నా ప్రయాణం నా స్వస్థలం గంగానగర్ నుంచి వచ్చింది. అక్కడినుంచి ఢిల్లీకి వచ్చి ఈ పోటీకి సిద్ధమయ్యాను. మనపై మనం నమ్మకంతో, ఆత్మవిశ్వాసంతో ఉంటే ఏదైనా సాధ్యమవుతుంది. నా విజయం వెనక ఎంతోమంది ఉన్నారు. నాకు సాయం చేస్తూ నన్ను ప్రోత్సహించిన అందరికీ పేరునా కృతజ్ఞతలు" అని తెలిపారు.

# సాధికారతకు సవ్యసాచులు !

స్వయం సహాయక బృంద సభ్యులుగా.. స్థిరమైన ఉపాధి పొందుతూ, తమ జీవన ప్రమాణాల్ని మెరుగుపరచు కోవడం ద్వారా స్ఫూర్తిగా నిలిచిన మహిళ (లఖ్‌పతి దీదీ)లను ఢిల్లీలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆహ్వానించింది కేంద్ర ప్రభుత్వం. కామారెడ్డి జిల్లాకు చెందిన ఈ ముగ్గురూ ఆ జాబితాలో ఉన్నారు. వీళ్ల ప్రత్యేకత ఏంటంటే..



సవిత, సులోచన, గోదావరి

### రూ.40 కోట్ల రుణాలు! -గడ్డం సులోచన

మాది లింగంపేట మండలం మోతె గ్రామం. ఓం సాయిరాం సంఘంలో 25 ఏళ్ల క్రితం సభ్యత్వం తీసుకున్నాను. చిన్న మొత్తాలతో పొదుపు ప్రారంభించా. స్త్రీనిధి ద్వారా రుణం తీసుకుని వ్యవసాయం అభివృద్ధి చేసుకోవడంతో పాటు పిల్లలను బాగా చదివాను. వాళ్లు సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడ్డారు. నేను సంఘానికి నాయకురాలుగా పనిచేస్తూ పొదుపు విలువను అందరికీ వివరించా. రుణాలను సకాలంలో చెల్లించేలా అవగాహన కల్పించా. గ్రామ, మండల సమాఖ్యల అధ్యక్షురాలుగా పనిచేశాను. మండలంలో 22 కేంద్రాలద్వారా 1.30 లక్షల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయడంతో రూ.41 లక్షల కమీషన్ వచ్చింది. ఈ ఏడాది మండలంలో 756 సంఘాలకు 38.99 కోట్ల రుణాలు ఇప్పించాం. స్వతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరు కావడం చాలా ఆనందంగా ఉంది.

### నాయకత్వ లక్షణాలతో ముందుకు - గరిగే గోదావరి

మాది కామారెడ్డి మండలం శాబ్దిపూర్. 1999లో సంఘ సభ్యురాలిగా చేరాను. మొదట్లో చిన్న మొత్తానికీ కష్టమైనా జాగ్రత్తగా పొదుపు చేసుకుంటూ వచ్చా. ఆ తర్వాత బ్యాంకు లింకేజీ నుంచి రుణాలు తీసుకుని వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకున్నాను. వచ్చిన లాభాలతో మూడెకరాల భూమి కొనుగోలు చేశాం. పిల్లల్ని చదివించుకుంటున్నాం. 'అమ్మ ఆదర్శ పాఠశాల' చైర్మన్‌గా పనిచేసి మౌలిక సదుపాయాలు కల్పించాను. పాఠశాల విద్యార్థుల యూనిఫాంలు కుట్టేందుకు గ్రామంలో మహిళా కుట్టు కేంద్రాలు ఏర్పాటు చేశారు. వారి కొనుగోలు కేంద్రాలనూ ఏర్పాటు చేయించారు. ఈ ఏడాది ఆరు కేంద్రాల ద్వారా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయించారు. ఒకప్పటితో పోల్చితే మేమంతా మెరుగైన స్థితిలో ఉన్నాం. ఢిల్లీ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నాక నా బాధ్యత మరింత పెరిగిందనిపిస్తోంది.

### 50 మందికి ఉపాధి చూపుతోంది! -బొందుగుల సవిత

బీర్కూర్‌లోని లక్ష్మీ గణపతి మహిళా సంఘం మాది. 2014లో సభ్యత్వం తీసుకున్నా. టైలరింగ్ చేస్తూ వచ్చిన మొత్తంలోంచి కొద్దికొద్దిగా జమ చేసుకున్నా. ఆ తర్వాత బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి ద్వారా రుణాలు తీసుకున్నా. టైలరింగ్ కేంద్రం, నా భర్త వడ్రంగి దుకాణం పెట్టడానికి రుణాన్ని సద్వినియోగం చేసుకున్నాను. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాం కుట్టిచ్చే పనిని స్వయం సహాయక సంఘాలకు అప్పగించారు. మా మండలంలో ఆ పని నాకు వచ్చింది. 50 మందికి ఉచితంగా ఉపాధి దుస్తులు కుట్టడం నేర్పించి వారికి చూపించాను. ఆ తర్వాత మండలం మొత్తం పాఠశాలల్లో దుస్తులు కాంట్రాక్ట్ నాకే ఇచ్చారు. ఒక్కో డ్రెస్సుకు ప్రభుత్వం రూ.75 వరకు ఇస్తుంది. అయితే ఈ యూనిఫాం కుట్టడాన్ని లాభాపేక్షతో కాకుండా సేవాభావంతో చేస్తున్నా. నా పొదుపు అలవాటు ఢిల్లీ వరకూ తీసుకువెళ్తుందని ఎప్పుడూ ఊహించలేదు.

# సరైన పద్ధతిలో పండ్ల శుభ్రత

వీటిని సరైన పద్ధతిలో శుభ్రం చేయాలి.. ఆరోగ్యానికి పండ్లు ఎంతో మంచిది. పుచ్చకాయ నుంచి మామిడి వరకూ ఎన్నో పండ్లను తింటుంటాం. త్వరగా పక్వానికి రావాలని కొన్ని రకాల మందులు వాటిపై చల్లుతుంటారు. ఒకసారి నీటితో శుభ్రం చేస్తే చాలు తినేయొచ్చు అనుకుంటాం. కానీ వాటిపై ఉండే రసాయనాలు అంత తొందరగా పోవు. కాబట్టి వీటిని సరైన పద్ధతిలో శుభ్రం చేసి తినాలని నిపుణులు సూచిస్తున్నారు. అదెలాగో చూసేద్దాం. పండ్లు శుభ్రం చేస్తున్నారా.. ఒక గిన్నెలో నీళ్లు తీసుకొని అందులో స్పూన్ బేకింగ్ సోడా వేసి పండ్లను 15 నిమిషాలు నానబెట్టాలి. తరవాత వాటిని మంచి నీటితో శుభ్రం చేసుకుంటే క్రిములన్నీ తొలగిపోతాయి.

మూడు వంతుల నీటికి ఒక వంతు వైట్ వినెగర్ కలపాలి. పండ్లను ఆ మిశ్రమంలో పది నిమిషాలు ఉంచి ఆపై చేత్తో రుద్ది కడిగితే రసాయనాలు తొలగిపోతాయి. స్పూన్ ఉప్పు, చిటికెడు పసుపు కలిపిన నీటిలో పండ్లు వేసి అరగంట పాటు నానబెట్టాలి. ఆపై నీటితో చక్కగా శుభ్రం చేస్తే చాలు. వాటిపై ఉండే బ్యాక్టీరియా తొలగి పోతుంది. పైవన్నీ చేయలేమనుకుంటే కనీసం మార్కెట్ నుంచి తెచ్చిన పండ్లను వెంటనే నీటిలో ఒక పది నిమిషాల పాటు ఉంచాలి. తరవాత మళ్లీ వేరే నీటితో శుభ్రం చేసుకుని తిన్నా మంచిదే.



### చెలి చిట్కా

గులాబ్ జామ్ చేసినప్పుడు చక్కెర ఎక్కువగా మిగిలితే అందులో వేయించిన గోధుమరవ్వ వేసి వుడికించి హల్వా చేసుకో వచ్చు.

# ఆఫీసులో ఐకమత్యం ఉందా !



ఐకమత్యమే మహా బలం.. చిన్నపన్పుడు ఈ మాట చాలాసార్లే వినుంటాం కదా! పిల్లలకీ కథలుగానూ చెప్పుంటాం. మరి ఆఫీసులో ఈ సూత్రాన్ని పాటిస్తున్నారా? కొందరి తీరు నచ్చదు. ఇంకొన్నిసార్లున మనం బాధపడుతోంటే చూసి ఆనందించేవారూ కనిపిస్తారు. స్నేహితులున్నా.. కనిపించని పోటీ. నేనూ మెప్పు పొందాలనే తత్వం.. తరచి చూస్తే పనిచేసే చోట ఎన్నో రకాల మనస్తత్వాల వారు కనిపిస్తారు. ఎలాగున్నా మాన ముఖం అనుకుంటేనే విజయం. అందుకు ఎద్దులు, సింహాల కథే రుజువు. నాలుగు ఎద్దులూ కల్గి ఉన్నప్పుడు సింహాన్నే ఎదిరిస్తాయి. వాటి మధ్య పొరపొచ్చాలు వచ్చి వేటికవే అయిపోయినప్పుడు అన్నీ అదే సింహానికి ఆహారవుతాయి. ఆఫీసులోనూ అంతే! కలిసి పనిచేయడం, ఒకరిపై మరొకకరికి నమ్మకం తప్పనిసరి. అప్పుడే ఎంతటి కష్టమైన పనైనా సులువుగా పూర్తవుతుంది. పైఎత్తులు వేస్తూ, నేను, నా పని అన్నట్లుగా సాగితే ఆపద వేళలో తోడుండేవారీ ఉండరు. ఇల్లంతా ఒకతాటిపై నడిచేలా చేసేవాళ్లం మనం. పనిచేసే చోటూ అలాగే భావించి చూడండి. సమష్టి విజయాల్లో ఉన్న ఆనందం తెలుస్తుంది.

# హాయిగా నవ్వేస్తే పోలా?

నవ్వు నాలుగు విధాల చేటు అంటూ ఆడపిల్లల నవ్వులపైనా ఆంక్షలు విధించే ఆనాటి రోజులు కావివి. నవ్వడమే యోగం, భోగం అంటూ వైద్యులు సూచిస్తోన్న సందర్భాలే ఇప్పుడన్నీ. ఇదే విషయాన్ని జర్నల్ ఆఫ్ క్లినికల్ సైకాలజీలో ప్రచురితమైన అధ్యయనంతో పాటు మేరీ ల్యాండ్, ఇల్లినాయిస్ విశ్వవిద్యాలయాలు చేసిన పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. ఈ వివరాల ప్రకారం నవ్వు మవ్వు మహిళల్లో కార్టిసాల్ (ఒత్తిడి హార్మోన్), ఎపినెఫ్రైన్ (ఆందోళన హార్మోన్) స్థాయిలను తగ్గిస్తుంది. హృదయ నాళాల



పనితీరునీ మెరుగుపరుస్తుంది. ఒంట్లో ఇమ్యునోగ్లోబులిన్ ఎ(ఐజిఎ) స్థాయిలను పెంచి అంటువ్యాధులతో పోరాడే శక్తినిస్తుంది. డిప్రెషన్‌తో బాధపడుతున్న మహిళల్లో ఆ లక్షణాలనూ తగ్గించ గలదట. నిద్రలేమితో బాధపడుతున్న స్త్రీలతో గాఢనిద్రకు సాయపడుతుందట. అంతేకాదు, నవ్వు థెరపీలా పనిచేసి మెనోపాజ్ లక్షణాలనూ తగ్గిస్తుందట. మరి ఇన్ని ప్రయోజనాలున్నాయని తెలిశాక నవ్వకపోతే ఎలా?

# తెల్లజుట్టును దాచేద్దాం !

తెల్లజుట్టు.. ఈ రోజుల్లో వయసుతో సంబంధం లేకుండా చాలామంది ఎదుర్కొంటున్న సమస్య ఇది. అయితే నెరిసిన జుట్టు కనిపించకుండా హెయిర్ డై వేసుకోవడం, హెన్నా పెట్టుకోవడం.. వంటి తాత్కాలిక చిట్కాలు పాటిస్తారు కొందరు. నిజానికి ఈ పద్ధతిని అనుసరించడానికి కాస్త సమయం పడుతుంది. మరి, తక్షణమే తెల్లజుట్టును దాచేసి నల్లగా కనిపించేలా చేయాలంటే.. ఈ సింపుల్ చిట్కాలు మేలు చేస్తాయంటున్నారు నిపుణులు.

- తెల్ల జుట్టును తక్షణమే నల్లగా మార్చుకోవాలంటే. రూట్ టచప్ స్ప్రేలు/ పౌడర్లు ప్రస్తుతం మార్కెట్లో దొరుకు తున్నాయి. వాటిని కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసుకుంటే సరిపోతుంది. క్షణాల్లో జుట్టు నల్లబడుతుంది. జుట్టు రంగును బట్టి వివిధ షేడ్స్‌లో లభించే ఇవి. తలస్నానం చేసే వరకు రంగు వెలిసిపోకుండా కాపాడతాయ!
- బయట దొరికే హెయిర్ మస్కారా, కన్సీలర్ స్టిక్స్‌తో సైతం నెరిసిన జుట్టును తిరిగి నల్లగా మార్చుకోవచ్చంటున్నారు నిపుణులు. ..



- కొంతమందికి అప్పుడప్పుడే జుట్టు నెరిసిపోవడం మొదలవుతుంది. అలాంటి వారిలో ఈ మార్పు కుదుళ్ల వద్ద ఎక్కువగా గమనించవచ్చు. ఇలాంటి వారు సహజసిద్ధంగా తెల్లజుట్టును దాచుకోవాలంటే. వివిధ హెయిర్‌స్టైల్స్ ప్రయత్నించవచ్చు నిపుణులు. ముఖ్యంగా మెస్సీ బన్స్, బ్రెయిడ్ బ్రెస్, టెక్చర్డ్ స్టైల్స్.. కట్టు వేసుకుంటే కుదుళ్లు, ఆ భాగంలో నెరిసిన జుట్టు తక్కువగా బయటికి కనిపించే ఆస్కారం ఉంటుందట!
- జుట్టుకు అదనపు హంగులద్దేందుకు ప్రస్తుతం వివిధ రకాల హెయిర్ ఫ్లెయిర్స్ దొరుకుతున్నాయి. ఆర్టిఫిషియల్ పువ్వులు, తీగలు, ముత్యాలు.. సాధారణంగా వీటిని ఉపయోగిస్తే ఇవి హెయిర్ బ్యాండ్‌గా, ఫ్లక్కర్ మాదిరిగా, బాన్ చుట్టూ, వదులైన హెయిర్‌స్టైల్ వేసుకున్నప్పుడు అక్కడ అమర్చుకునేలా.. ఇలా ఎలాగైనా జుట్టును స్టైలింగ్ చేసుకోవచ్చు. అందు అందాన్ని ఇనుమడింపజేసుకోవడంతో పాటు వీటి మాటున తెల్లజుట్టునూ దాచేయచ్చు.
- ఐషాడో, ఐబ్రో పౌడర్‌తో కూడా నెరిసిన జుట్టును దాచేయచ్చంటున్నారు నిపుణులు. జుట్టు రంగులో కలిసిపోయే షేడ్ని ఏంచుకొని.. బ్రష్ సహాయంతో కుదుళ్లు, జుట్టుపై అప్లై చేసినా ఫలితం ఉంటుంది.
- జుట్టు రంగుల్ని బట్టి ఆయా షేడ్స్‌లోనూ హెయిర్ స్ప్రేలు ప్రస్తుతం మార్కెట్లో దొరుకుతున్నాయి. వాటిని ఉపయోగించినా తక్షణమే తెల్లజుట్టును దాచేయచ్చు. తదుపరి షాంపూ చేసుకునే వరకు ఈ రంగు నిలిచి ఉంటుందంటున్నారు నిపుణులు.

# పోషకాలు పోని మైనం కాగితాలు

వంటంతా అయిపోయిన తర్వాత వాటిని వేరే పాత్రల్లోకి మార్చి.. వేడి చల్లారకుండా ఉండేందుకు పైన మూతలు పెడతాం. ఫ్రిజ్‌లో దాచాలంటే కవర్లలో చుడతాం. ఈ మధ్యకాలంలో సిల్వర్‌ఫాయిల్ కాగితాలని ఎక్కువగా వినియోగిస్తున్నారు. ఇలా చేయడం వల్ల పదార్థాలకు గాలి ఆడక రుచినీ, పోషకాలనీ కోల్పోతాయి. బదులుగా ఫ్రిజ్‌లో కాయగూరలని కూరగిన్నెలని ఉంచడానికి మైనం కాగితాలు బీక్స్ వాక్స్



పేపర్స్ అందుబాటు లోకి వచ్చాయి. ఈ కాగితాల వల్ల పదార్థాలు తాజాదనం కోల్పోకుండా ఉంటాయి. ఈ కాగితాలని శుభ్రం చేసి మళ్లీమళ్లీ వాడుకోవచ్చు. సిల్వర్ ఫాయిల్‌లా కాకుండా ఇవి త్వరగా నేలలో కలిసిపోయి పర్యావరణ చిక్కులు లేకుండా చేస్తాయి.



# వార్డ్‌రోబ్ సువాసనభరితంగా !

దుస్తులు అమర్చే వార్డ్‌బోబ్ ఎప్పుడూ మూసే ఉండడం వల్ల ఒక్కోసారి అందులో నుంచి అదో రకమైన వాసన వస్తుంటుంది. అలా జరగకుండా ఉండాలంటే ఈ చిట్కాలు ప్రయత్నించమచ్చుంటున్నారు నిపుణులు.

- వార్డ్‌రోబ్ ఎప్పుడూ తాజాగా, పరిమళభరితంగా ఉండాలంటే లావెండర్, జెరానియం.. వంటి అత్యవసర నూనెలినఓన అరల మూలల్లో ఖాళీల్లో స్ప్రే చేయాలి.
- ఓ చిన్న గంధపు చెక్కను వార్డ్‌రోబ్ మూలలో ఉంచడం వల్ల కూడా అందులోంచి పరిమళాలు వెదజల్లేలా చేయచ్చు.



- సహజ పదార్థాలతో తయారు చేసిన సబ్బుల్ని ఒక సన్నటి కటన్ క్లాత్‌లో చుట్టి వార్డ్‌రోబ్ మూలల్లో అమర్చాలి. తద్వారా ఈ సబ్బుల నుంచి వెదజల్లే పరిమళాలు అల్మరా అంతా పరచుకుంటాయి.
- చిన్న చిన్న రంధ్రాలున్న ఒక జార్‌లో కొన్ని కాఫీ గింజల్ని పోసి.. ఆ జార్‌ని వార్డ్‌రోబ్ లో అమర్చినా అందులోని దుర్వాసనలు తొలగిపోయి.. క్లోజెట్ పరిమళభరితంగా మారుతుంది.
- అలాగే సహజ పదార్థాలతో మూలికలతో తయారు చేసిన పరిమళభరిత శాషేలను కూడా వార్డ్‌రోబ్‌లో ఉంచవచ్చు.

# కైకేయికి సుమంత్రుడి హితబోధ

ఆధ్యాత్మికం



శ్రీరాముడి వనవాసం, భరతుడి పట్టాభిషేకం-అనే వరాలను కోరింది కైకేయి. అవి తప్ప మరేదైనా కోరమని దశరథుడు ప్రాధేయపడినా పట్టు వీడలేదామె. అప్పుడు దశరథుని రథసారథి సుమంత్రుడు కలగజేసుకుని- అమ్మా! దశరథుడు మీకు పతీశ్వరుడే కాదు, మా అందరికీ ఆయన ప్రభువు. ఆయనను లక్ష్యపెట్టక.. అలాంటి వరాలను దక్కించుకువాలన్న మొండి పట్టుదల సబబు కాదమ్మా. ఇక్ష్వాకు వంశ సంప్రదాయం ప్రకారం రాజపుత్రుల్లో మొదటివారికే పట్టాభిషేకం జరగాలి. కానీ మీరు ఆ ఆచారాన్ని పట్టించుకోవడంలేదు. రాముణ్ణి అడవులకు పంపడం సరికాదు తల్లీ! మీకింలాంటి పంతం, పట్టుదల మీ మాతృమూర్తి నుంచే వచ్చిందని నా అనుభవం చెబుతోంది. ఒక గంధర్వ యోగి మీ తండ్రికి ఇచ్చిన వర ప్రభావం వల్ల కేకయ మహారాజు ఏ ప్రాణుల అరుపులు విన్నా.. వాటికి అర్థం ఏమిటో తెలుసుకోగలడు. ఒకసారి ఆయన శయన మందిరంలో ఉండగా..పక్షుల కువకువల్లోని భావం గ్రహించి నవ్వుకున్నారాయన. అది చూసిన మీ మాతృమూర్తి తననే గేలిచేస్తున్నాడను కుని, కారణం అడగ్గా.. ఇదొక రహస్యం. ఎవరికీ చెప్పకూడదు. చెబితే మరణిస్తానన్న షరతు ఉంది అంటూ బదులిచ్చారు. ఆమె మరింత అసహనంతో తమరైమై తేనేం.. అదేంటో తెలియాల్సిందే అంది. దాంతో కేకయ మహారాజు తనకు వరమిచ్చిన గంధర్వ యోగిని సలహా అడిగాడు. చెబితే చనిపోతావని బదులివ్వడంతో, ఆ రహస్యాన్ని తనలోనే దాచుకున్నాడు. తర్వాత కూడా ఆయన హాయిగా జీవించాడు., కానీ మీ మాతృమూర్తికి మాత్రం అంత్యకాలం సమీపించింది. మీరు కూడా అలాంటి తప్పే చేస్తున్నారు. పుత్రులకు తండ్రుల లక్షణాలు, కుమార్తెలకి తల్లుల లక్షణాలు అబ్బుతాయన్నది లోకోక్తి. మీ విషయంలో అదే జరిగినట్లుంది. దయచేసి అలా కోరకండి, విజ్ఞతతో వ్యవహరించండి. మహారాజు చెప్పిన మాటను పాటించి..రాజ్యానికి, ప్రజలకు మేలు చేయండి అంటూ హితబోధ చేశాడు. కానీ కైకేయి వినలేదు. తన పంతమే నెగ్గించుకుంది.

# ఆరోగ్యానికి మునగ చపాతి

ఆరోగ్యానికి మంచిదని మునక్కాడలు లేదా మునగాకుతో చారు చేస్తే.. పిల్లలు ససేమిరా తినరు. ఆ ఆకును పిండిలో కలిపి..చపాతి చేశారనుకోండి. వంక పెట్టకుండా తినేస్తారు. మునగ చపాతి ఎలా చేయాలంటే.. మునక్కాడలను ముక్కలు కోసం, ఉడికించి, పప్పుగుత్తితో మెత్తగా మెదపాలి. గుజ్జును ఉంచి, పిప్పిని తీసేయాలి. ఇందులో కప్పు గోధుమపిండి, అరకప్పు వేయించిన మునగాకు, రెండు చెంచాల కొత్తిమీర, చెంచా నూనె వేసి బాగా కలపాలి. దానికి కారం, ఉప్పు, పసుపు, జీలకర్ర పొడి, ధనియాల పొడి, వేయించిన నువ్వులు జతచేయాలి. గుజ్జులో ఉన్న తడి సరిపోలేదంటే.. కొన్ని నీళ్లు చిలకరిస్తూ కలిపి పక్కన ఉంచాలి. అరగంట నాననిచ్చి చపాతీలు ఒత్తుకుని పెనం మీద నూనె లేదా నెయ్యితో కాల్చుకోవాలి. అంతే.. నోరూరించే మునగ చపాతీలు రెడీ. మునగలో ఐరన్, పొటాషియం, జింక్.. ఇలా శరీరానికి అవసరమైన పోషకాలు అనేకం ఉన్నాయి. ఇది రక్తహీనతను తగ్గిస్తుంది. ఊబకాయం రానివ్వదు. రుచి మాత్రమే కాదు..కాకుండా ఇంత మేలు చేస్తుంది కనుక. మీరూ ప్రయత్నించండి.



ఆట

# సింక్‌ఫీల్డ్ కప్ విజేతగా ప్రజ్ఞానంద



**న్యూఢిల్లీ:** గ్రాండ్ చెస్ టూర్, సింక్‌ఫీల్డ్ కప్–2025 విజేతగా భారత్ గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద రమేష్‌బాబు నిలిచాడు, ఈ విజయం ప్రజ్ఞానందను ప్రపంచ ర్యాకింగ్స్‌లో 3వ స్థానానికి చేర్చింది. అంతేకాకుండా ప్రత్యక్ష రేటింగ్‌లో అమెరికన్ గ్రాండ్ మాస్టర్ ఫాబియానో కరువానాను కూడా అధిగమించాడు. మిస్సోరీలోని సెయింట్ లూయిస్‌లో మంగళవారం సింక్‌ఫీల్డ్ కప్ ప్రారంభ రౌండ్‌లో ప్రజ్ఞానంద ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ గుకేష్ దొమ్మరాజును ఓడించాడు. తెల్లటి పావులతో ఆడుతున్న ప్రజ్ఞానంద, గుకేష్‌పై ఆధిపత్యాన్ని సంపాదించి అతడిని ఓడించాడు. ఈ నేపథ్యంలో 36 కదలికలలో ప్రపంచ ఛాంపియన్ పదవి నుంచి రాజీనామా చేయవలసి వచ్చింది. ఆట ప్రారంభంలో గుకేష్ స్వల్ప పొరపాటు చేసి, అభివృద్ధిలో వెనుకబడ్డాడు. ప్రజ్ఞానంద ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. గుకేష్ పోరాటాన్ని ప్రదర్శించినప్పటికీ, సింక్‌ఫీల్డ్ కప్‌లో తన కెరీర్‌లో తొలి విజయం కోసం ప్రజ్ఞానంద ఆధిక్యాన్ని కోల్పోకుండా చూసుకున్నాడు. ఈ విజయం మూడు సంవత్సరాలలో క్లాసికల్ చెస్‌లో గుకేష్‌పై ప్రజ్ఞానంద సాధించిన తొలి విజయాన్ని కూడా సూచిస్తుంది. అతను చివరిసారిగా 2022లో గుకేష్‌ను ఓడించాడు. అంతేకాకుండా, ఈ విజయం ప్రజ్ఞానందను లైవ్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో ముందుకు తీసుకెళ్లింది. అతను ఇప్పుడు 2784 లి।జుని రేటింగ్‌తో ప్రపంచంలో 3వ స్థానంలో ఉన్నాడు, 2783.2తో మూడవ స్థానంలో ఉన్న ఫాబియానో కరువానాను అధిగమించాడు.

## ఆసియా కప్ కోసం టీమిండియా
# కెప్టెన్‌గా సూర్య
### గిల్‌కు వైస్, బుమ్రా, సంజుకు చోటు



**న్యూఢిల్లీ:** ఆసియా కప్ కోసం ఖరారు చేసిన 15 మంది సభ్యులతో కూడిన జట్టులో శుభ్‌మాన్ గిల్, జస్‌ప్రీత్ బుమ్రా, సంజు సామ్సన్‌లు ఎంపికయ్యారు. మంగళవారం మధ్యాహ్నం ప్రకటించిన ఈ జట్టుకు సూర్యకుమార్ యాదవ్ నాయకత్వం వహిస్తారు మరియు గిల్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ లను నియమించబడిన స్పిన్నర్లుగా ప్రకటించారు. పేస్ అటాక్‌లో ముగ్గురు స్పెషలిస్ట్‌లు మాత్రమే ఉన్నారు. బుమ్రా, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్–సీమ్–బౌలింగ్ ఎంపిక కాగా, హార్దిక్, శివమ్ చోటు దక్కించుకున్నారు. ఆసియా కప్ కోసం ఖరారు చేసిన టీమిండియా పూర్తి జట్టులో సూర్యకుమారన యాదవ్ (కెప్టెన్), శుభమన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్థిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, సంజు శాంసన్ (వికెట్ కీపర్), హర్షిత్ సింగ్ రాణా ఉండగా, ఐదు స్టాండ్ బైలుకు సంబంధించి ప్రసిద్ధ్ కృష్ణ, వాషింగ్టన్ సుందర్, రియాన్ పరాగ్, ధ్రువ్ జురెల్, యశస్వి జైస్వాల్ ఉన్నారు.

# వన్డే ర్యాంకింగ్స్‌లో భారత్‌కు ప్లేస్ నిల్
### ఆల్‌రౌండర్లలో దక్కని స్థానం.. అఫ్గానిస్థాన్ ప్లేయర్లదే హవా




**న్యూఢిల్లీ:** ఐసీసీ వన్డే ఆల్‌రౌండర్ ర్యాంకింగ్స్‌లో ఆసియా ఆటగాళ్ల ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రపంచ క్రికెట్‌లో ఆటగాళ్ల ర్యాంకింగ్స్‌ను నిర్ణయించే ఐసీసీ తాజాగా వన్డే ఆల్ రౌండర్ల ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఈసారి ర్యాంకింగ్స్‌లో ఆసియా క్రికెటర్లు ఆధిపత్యం చెలాయించారు. ముఖ్యంగా ఆఫ్ఘనిస్తాన్ ఆటగాళ్లు అద్భుత ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించారు. అయితే, ఈ ర్యాంకింగ్స్‌లో ఆశ్చర్యపరిచే విషయం ఏమిటంటే టాప్5లో ఒక్క భారత ఆటగాడికి కూడా చోటు దక్కలేదు.

ముఖ్యంగా, అఫ్గానిస్తాన్ క్రికెటర్లు అద్భుతమైన ప్రదర్శనతో టాప్ 2 స్థానాలను కైవసం చేసుకున్నారు. జింబాబ్వే, బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌కు చెందిన స్టార్ ఆటగాళ్లు కూడా టాప్ 5లో చోటు దక్కించుకున్నారు. ఈ తాజా ర్యాంకింగ్స్‌లో టాప్5లో అఫ్ఘనిస్తాన్ యువ ఆల్‌రౌండర్ అజ్మతుల్లా ఒమర్‌జాయ్ 296 రేటింగ్‌తో మొదటి స్థానంలో నిలిచాడు. 2025లో లాహోర్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో అతను అద్భుత ప్రదర్శన చేసి, తన కెరీర్‌లో అత్యుత్తమ రేటింగ్ సాధించాడు. అలాగే సీనియర్ ప్లేయర్, అఫ్ఘనిస్తాన్ మాజీ కెప్టెన్ మహ్మద్ నబీ 292 రేటింగ్‌తో రెండో స్థానంలో ఉన్నారు. నబీ చాలా కాలంగా అఫ్ఘన్ జట్టుకు వెన్నెముకగా నిలిచారు.

2017లో గ్రేటర్ నోయిడాలో ఐర్లాండ్‌పై అతను తన కెరీర్ బెస్ట్ 350 రేటింగ్ సాధించారు. ఇక జింబాబ్వే స్టార్ ఆల్ రౌండర్ సికిందర్ రజా 290 రేటింగ్ పాయింట్‌లతో మూడో స్థానంలో ఉన్నారు. అతను తన జట్టు కోసం బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ నిలకడగా రాణిస్తున్నాడు. 2024లో పాకిస్తాన్‌పై అతను 299 రేటింగ్ సాధించారు. బంగ్లాదేశ్ ఆల్ రౌండర్ మెహదీ హసన్ మిరాజ్ 249 రేటింగ్‌తో నాలుగో స్థానంలో ఉన్నారు. 2022లో మీర్‌పూర్‌లో భారత్‌పై అతను కెరీర్ బెస్ట్ 295 రేటింగ్ సాధించారు. టాప్ 5లో న్యూజిలాండ్ స్థానం సంపాదించింది. న్యూజిలాండ్ ఆల్ రౌండర్ మైఖేల్ బ్రేస్‌వెల్ 246 రేటింగ్ పాయింట్‌లతో ఐదో స్థానంలో ఉన్నారు. 2025లో బే ఓవల్‌లో పాకిస్తాన్‌పై అతను తన కెరీర్ బెస్ట్ రేటింగ్ నమోదు చేశారు.



## యూరప్ స్మాష్‌లో..
# శ్రీజ, ఠక్కర్ సంచలన విజయం
### 3-2 తేడాతో మనికా ఓటమి

**న్యూఢిల్లీ:** యూరోప్ స్మాష్‌లో తెలంగాణ ప్లేయర్ అకుల శ్రీజ మానికా బాత్రాను ఓడించగా, పురుషుల విభాగంలో మానవ్ ఠక్కర్ ప్రపంచ 23వ ర్యాంక్‌ను ఓడించాడు. స్వీడన్‌లో జరిగిన డబ్ల్యూటిటి యూరప్ స్మాష్‌లో నిర్వహించిన అఖిల భారత మహిళల సింగిల్స్ పోరులో శ్రీజ అకుల మణికా బాత్రాపై విజయం సాధించింది. ప్రపంచంలోనే అత్యధిక ర్యాంక్ పొందిన భారత మహిళల సింగిల్స్ ప్యాడ్లర్ అయిన అకుల, 2025 సీజన్‌లో పేలవమైన ఫామ్‌తో మరింతగా విస్తరించిన అనుభవజ్ఞురాలైన బాత్రాపై 3–2 తేడాతో సంచలన విజయం సాధించి తన సత్తా చాటింది. తొలి గేమ్‌ను 5–11 తేడాతో ఓడించిన అకులకు అంతగా మంచి ఆరంభం లభించలేదు, కానీ ఆ తర్వాతి రెండు గేమ్‌లను 11–9, 15–13 తేడాతో గెలిచింది.

బాత్రా పుష్‌ఓవర్ ద్వారా నాల్గవ గేమ్‌ను 12–10 తేడాతో ఆధిక్యం సాధించినా, ఐదవ గేమ్‌లో అకుల 11–8 తేడాతో గెలిచి, 45 నిమిషాల్లోనే మ్యాచ్‌ను ముగించింది. ఇక పురుషుల సింగిల్స్ మొదటి రౌండ్‌లో మానవ్ ఠక్కర్ జపాన్‌కు చెందిన ప్రపంచ 23వ ర్యాంకర్ హిరోటో షినోజుకాపై సంచలన విజయం సాధించాడు. భారత పురుషుల సింగిల్స్ ప్యాడ్లర్‌లో అత్యున్నత ర్యాంక్ పొందిన థక్కర్, షినోజుకాపై ఆధిపత్యం సంపాదించాడు.

భారత ఆటగాడు కేవలం 30 నిమిషాలకు పైగా జరిగిన ఈ పోటీలో 12 -10, 11–5, 5–11, 11–8 తేడాతో గెలిచి రెండవ రౌండ్‌లోకి అడుగుపెట్టాడు. పురుషుల డబుల్స్ భారత్ జోడీ థక్కర్ మనుష్ షా, మిక్స్‌డ్ డబుల్స్ జత షాదియా చిటాలే మొదటి రౌండ్ బైలు పొందారు.

## షూటింగ్ ఛాంపియన్‌షిప్..
# కపిల్‌కు స్వర్ణం
### మనుకు డబుల్ కాంస్య పతకాలు






**న్యూఢిల్లీ:** 16వ ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్ రైఫిల్/పిస్టల్/షాట్‌గన్‌లో భారత్ ఖాతాలో తొలి స్వర్ణం నమోదైంది. ఎయిల్ పిస్టల్ విభాగంలో కపిల్ బైన్సా స్వర్ణ పతకం, వ్యక్తిగత విభాగంలో డబుల్ మెడలిస్ట్ మను భాకర్ ఒక కాంస్య పతకాన్ని సాధించారు. అంతేకాకుండా జట్టు విభాగంలో ఒలింపిక్ మను భాకర్, సురుచి సింగ్, పాలక్ గులియాతో కూడిన భారత్ బృందం కాంస్య మరో పతకం సాధించింది. కజకిస్తాన్‌లోని షిమ్‌కెంట్‌లో మంగళవారం జరిగిన 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ పురుషుల జూనియర్ ఫైనల్‌లో భారత్ షూటర్ కపిల్ బైన్స్లా 243.0 పాయింట్లు సాధించి అగ్రస్థానంలో నిలిచాడు. కపిల్ క్వాలిఫికేషన్‌లో 579 పాయింట్లు సాధించి 4వ స్థానంలో నిలిచాడు. ఫైనల్‌లో బ్లాక్‌ల వెలుపల అత్యంత వేగంగా ఆడిన ఆటగాడు ఇల్ఖోంబెక్‌ను కపిల్ 15వ షాట్ తర్వాత మొదటిసారి దాటాడు. 20వ షాట్ తర్వాత ఉజ్బెక్ చివరి రెండు షాట్‌లకు కపిల్ కంటే ముందున్నాడు. అయితే ఆ తర్వాత కపిల్ 10.8 మరియు 10.6తో ముగించగా, ఇల్ఖోంబెక్ తన 23వ రేసులో 10.4తో దూసుకెళ్లి 9.4తో ముగించి కపిల్‌కు టైటిల్‌ను అందించాడు. కాగా రెండవ రోజు రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత మను భాకర్ రెండు కాంస్య పతకాలతో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది. 23 ఏళ్ల మను 219.7 పాయింట్లు సాధించింది. మను భాకర్, సురుచి ఫోగట్ మరియు పాలక్ గులియాలతో కూడిన భారత త్రయం 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ జట్టు విభాగంలో 1730 స్కోరుతో కాంస్యం గెలుచుకుంది. వ్యక్తిగతంగా అర్హత రౌండ్‌లో, మను చివరి షాట్‌లలో పరిపూర్ణ 100 పరుగులు సాధించి, 583 పాయింట్లతో రెండవ స్థానంలో నిలిచింది. ఫైనల్లో మను మొదటి ఐదు షాట్ల తర్వాత 50.3 పాయింట్లతో ఐదవ స్థానంలో నిలిచింది. తదుపరి క్రమంగా పాయింట్లను పెంచుకునే యత్నం చేయడంతో పదకొండవ షాట్‌లో బలమైన 10.5 స్కోరుతో ఆమె రెండవ స్థానానికి ఎగబాకింది.

## వాణిజ్యం



# నాల్గో రోజూ లాభాల్లో సూచీలు
### రూ.25 వేలకు చేరువలో నిఫ్టీ

**హైదరాబాద్,ఆగస్టు19, ప్రభాతవార్త:** జీఎస్టీ విషయంలో కేంద్రం తలపెట్టిన సంస్కరణలు, రష్యా ఉక్రెయిన్ మధ్య శాంతి చర్చల్లో పురోగతి కారణంగా దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగోరోజూ లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ సూచీలను ముందుండి నడిపించాయి. ఇతర ఆటోమొబైల్ షేర్లు కూడా రాణించడం సూచీలకు కలిసొచ్చింది. గడిచిన నాలుగు సెషన్లలో సెన్సెక్స్ 1400 పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ మళ్లీ 25 వేల స్థాయికి చేరువైంది. సెన్సెక్స్ ఉదయం 81,319.11 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,273.75) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లో కొనసాగిన సూచీ.. ఇంట్రాడేలో 81,755.88 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 370.64 పాయింట్ల వద్ద 81,644.39 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 103.70 పాయింట్ల లాభంతో 24,980.65 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.95గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్, రిలయన్స్, ఎటెర్నెల్, టెక్ మహీంద్రా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. బజాజ్ ఫినసర్వ్, పవర్గ్రిడ్ కార్పొరేషన్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్సీఎల్ టెక్నాలజీస్, బీఈఎల్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 65.81 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3343 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. ఆసికా మార్కెట్లు చాలావరకు నష్టాల్లో ముగియగా ఐరోపా మార్కెట్లు లాభాలతో ట్రేడింగ్ ఆరంభించాయి.

# అమెజాన్‌లో కొలువుల జాతర
### పండుగ సీజన్‌లో 1.50 లక్షల జాబ్స్
### భర్తీకి 400కుపైగా నగరాల్లో రిక్రూట్‌మెంట్!
### వరంగల్, గుంటూరు, రాజమండ్రి తదితర నగరాల్లోనూ ఉద్యోగ అవకాశాలు




**హైదరాబాద్,ఆగస్టు 19, ప్రభాతవార్త:** పండుగ సీజన్‌లో ఏకంగా 1.50 లక్షల మందికిపైగా ఉద్యోగులను భర్తీ చేసేందుకు ఈకామర్స్ దిగ్గజం అమెజాన్ రెడీ అవుతోంది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం లాంటి పెద్ద నగరాలతో పాటు వరంగల్, గుంటూరు, రాజమండ్రి లాంటి చిన్న నగరాల్లోనూ జాబ్ రిక్రూట్‌మెంట్లు చేయబోతోంది. పండుగల సీజన్ వస్తోంది. ఆగస్టు 26న వినాయక చవితి, సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2 వరకు నవరాత్రులు, అక్టోబరు 2న దసరా, అక్టోబరు 21న దీపావళి పండుగలు ఉన్నాయి. ఏటా ఈ ఫెస్టివల్ సీజన్‌లో అమెజాన్‌కు ఆర్డర్లు వెల్లువెత్తుతుంటాయి. వాటిని కస్టమర్లకు సకాలంలో డెలివరీ చేయడానికి అమెజాన్‌కు అదనపు మానవ వనరులు అవసరం. అందుకోసమే ఏటా పండుగల సీజన్‌లో ఉద్యోగాలను భర్తీ చేస్తుంటుంది. ఈ ఉద్యోగాల్లో భర్తీ అయ్యేవారు అమెజాన్‌కు చెందిన ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లు, సార్టేషన్ హాబ్‌లు, డెలివరీ స్టేషన్లలో వివిధ విధులను నిర్వర్తిస్తారు. అమెజాన్ ఏటా పండుగల సీజన్‌లో ఉద్యోగాలను భర్తీ చేస్తుంటుంది. అయితే మునుపటి కంటే అత్యధికంగా ఈదఫా 1.50 లక్షల మందికిపైగా యువతకు ఉద్యోగాలను ఇవ్వబోతోంది. ఇప్పటివరకు అమెజాన్ నిర్వహించిన అతిపెద్ద సీజనల్ ఉద్యోగ నియామక డ్రైవ్ ఇదేనని అంటున్నారు. ఈసారి దేశంలోని చిన్న నగరాలు, పట్టణాలను కూడా ఈ డ్రైవ్‌లో భాగం చేశారు. దీనివల్ల దాదాపు 400కుపైగా నగరాల్లోని యువతకు ఉద్యోగ అవకాశాలు లభించబోతున్నాయి. వారంతా తమతమ ఇళ్లకు సమీపంలోనే ఉంటూ, అమెజాన్‌లో ఉద్యోగాలు చేసుకోవచ్చు. అమెజాన్‌కు చెందిన ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లు, సార్టేషన్ హాబ్‌లు, డెలివరీ స్టేషన్లలో ఉండే ఖాళీలను అమెజాన్ భర్తీ చేయబోతోంది. ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్ల ద్వారా ఆర్డర్ల స్వీకరణ, నిల్వ, ప్యాకింగ్, పంపిణీ వంటి పనులన్నీ జరుగుతాయి. అమెజాన్ ఆర్డర్ల ప్యాకేజ్‌లు నేరుగా సార్టేషన్ హాబ్‌లకు చేరుకుంటాయి. వాటిని అక్కడ వివిధ ఏరియాల వారీగా వేరు చేస్తారు. అనంతరం వాటిని కస్టమర్ అడ్రస్‌కు డెలివరీ చేస్తారు. ఇక డెలివరీ స్టేషన్లలో అమెజాన్ ఆర్డర్ల ప్యాకేజ్‌లను పంపిణీ కోసం సరిగ్గా, సవ్యంగా సిద్ధం చేస్తారు. అమెజాన్‌లో అసోసియేట్‌లుగా ఉద్యోగాలు పొందేవారు కస్టమర్ల ఆర్డర్లను స్వీకరించడం, ప్యాకింగ్, సార్టింగ్, లాస్ట్ మైల్ డెలివరీ వంటి పనులు చేయాల్సి ఉంటుంది. అమెజాన్ ఇచ్చేవి సీజనల్ ఉద్యోగాలే అయినప్పటికీ, కొందరు పండుగ సీజన్ తర్వాత కూడా కంటిన్యూ అవుతుంటారు. ఇంకొందరు ఏటా పండుగల సీజన్‌లలో అమెజాన్ కోసం సేవలు అందిస్తుంటారు. లాజిస్టిక్స్, ఈ కామర్స్‌లో అనుభవం పొందాలని భావించే యువతకు ఈ ఉద్యోగాలు మంచి అవకాశం. అమెజాన్‌లో ఉద్యోగాలు పొందే వారికి నెలవారీ వేతనంతో పాటు మరిన్ని సౌకర్యాలు, ప్రయోజనాలు లభిస్తాయి. ఆఫీసుల్లో స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రమైన వాష్‌రూమ్‌లతో పాటు గోదాంలలో విశ్రాంతి గదులు ఉంటాయి. పెద్ద అమెజాన్ కేంద్రాలలో ఏసీ టిఫిన్ సెంటర్లు కూడా ఉంటాయి. ఉద్యోగులకు వైద్యసాయం అందించేందుకు శిక్షణ పొందిన నర్సులతో, యామాకేర్ ప్రథమ చికిత్స కేంద్రాలను నిర్వహిస్తారు. మెరుగైన వైద్యం అవసరమైతే ఉద్యోగులను ఇతర ఆస్పత్రులకు సిఫార్సు చేస్తారు. తీవ్రమైన ఎండలు, వర్షాలు ఉన్నప్పుడు, అందుకు అనుగుణంగా ఉద్యోగాల డ్యూటీ టైంలను సర్దుబాటు చేస్తారు. అమెజాన్ ఉద్యోగులు ముందస్తు చెల్లింపు కార్యక్రమంతో ప్రయోజనాన్ని పొందొచ్చు. ఇందులో భాగంగా వారు శాలరీ పడే తేదీ కంటే ముందే వేతనంలో 80 శాతం భాగాన్ని తీసుకోవచ్చు. ఈ ఫీచర్ వారికి అత్యవసరాల్లో చేదోడుగా నిలుస్తుంది. అమెజాన్ అసోసియేట్‌లకు ప్రతినెలా రెండు వీక్లీ ఆఫ్‌లు, వార్షిక సెలవులు, అనారోగ్య సెలవులు లభిస్తాయి. ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్), గ్రాట్యుటీ, ఈఎస్ఐసీ బీమా కవరేజ్ వంటి సామాజిక భద్రతా ప్రయోజనాలు సైతం ఉద్యోగులు పొందొచ్చు. మొత్తం మీద ఈ ఉద్యోగం వల్ల ఆర్థిక స్థిరత్వం, సామాజిక భద్రత లభిస్తాయి. అమెజాన్ ఈ సంవత్సరంలో ఇప్పటివరకు వేలాది మంది భారతీయ మహిళలకు అసోసియేట్‌లుగా ఉద్యోగాలు ఇచ్చింది. అమెజాన్ ఉద్యోగుల్లో దాదాపు 2,000 మందికిపైగా దివ్యాంగులు సైతం ఉన్నారు. అన్ని వర్గాలకు ఉద్యోగాల భర్తీలో అమెజాన్ ప్రాధాన్యత ఇస్తోంది. ప్రతి ఒక్కరికీ సురక్షితమైన, గౌరవప్రదమైన పని వాతావరణాన్ని కల్పిస్తోంది.




# చాట్ జిపిటి గో రూ.399కే

**హైదరాబాద్,ఆగస్టు19, ప్రభాతవార్త:** భారత్లో లో చాట్ జీపీటీ గో పేరుతో ఓపెన్ ఏఐ కొత్త సేవలను ప్రకటించింది. రూ.399కే ఈ ప్లాన్ అందుబాటులో ఉండనున్నట్లు తెలిపింది. మెసేజ్‌లు, ఇమేజ్ జనరేషన్, ఫైల్ అప్లోడ్ల సంఖ్యను భారీగా అనుమతించనుంది. ఇండిక్ లాంగ్వేజీ సపోర్టుతోపాటు యూపీఐతోనూ చెల్లింపులు చేసే సౌలభ్యాన్ని తీసుకొచ్చినట్లు తెలిపింది. ఉచిత ప్లాన్‌తో పోలిస్తే జీపీటీ గో లో మెసేజ్ లిమిట్, ఇమేజ్ జనరేషన్, ఫైల్ లేదా ఇమేజ్ అప్లోడ్లు 10 రెట్లు ఎక్కువగా ఉండనున్నాయి. మెమొరీ కూడా ఉచిత ప్లాన్లో పోలిస్తే రెండింతలు ఎక్కువగా ఉండనుంది. భారత్‌లో ఓపెన్ ఏఐ టూల్స్‌కు భారీగా పెరుగుతున్న ఆదరణ దృష్ట్యా ఈ అధునాతన కృత్రిమ మేధ టూల్స్‌ను అందుబాటులో ధరల్లో అందించేందుకు చాటీజీపీటీ గో పేరుతో కొత్త ప్లాన్లను ప్రవేశపెడుతున్నాం" అని తాజా ప్రకటనలో వెల్లడించింది. ఇదివరకే అందుబాటులో ఉన్న రూ.1999 చాట్ పీటీ ప్లస్ ప్లాను అదనంగా ఇది ఉండనుంది. దీంతోపాటు నిపుణులు. సంస్థల కోసం ఇప్పటికే ప్రో ప్లాన్‌కు రూ.19,900తో అడ్వాన్స్డ్ ఫీచర్లను అందిస్తోన్న విషయం తెలిసిందే. ఇదే విషయాన్ని చాటే జీపీటీ వైస్ ప్రెసిడెంట్ అండ్ హెడ్ నిక్ టర్లీ పేర్కొంటూ. భారత్‌లో లెర్నింగ్, వర్క్, క్రియేటివిటీ, ప్రాబ్లమ్‌సాల్వింగ్ కోసం నిత్యం లక్షలాది మంది యూజర్లు చాటిజీపీటీని ఎలా ఉపయోగిస్తున్నారనే విషయం నుంచి ఓపెన్ ఏఐ ప్రేరణ పొందుతోందన్నారు. ఈ నేపథ్యంలో యుపిఐ ద్వారా ఈ సేవలను అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు చాట్‌జిపిటీ లోగోను ప్రవేశపెడుతున్నామన్నారు. ధరలు కూడా భారత్ కరెన్సీలోనే కనిపించనున్నాయని ఆయన ఇతర దేశాలకు విస్తరించే ముందు భారత్‌లో వచ్చే ఫీడ్‌బ్యాక్‌ను పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఓపెన్ ఏఐ అత్యంత ఆడ్వాన్స్‌డు ఏఐ మోడల్ చాట్‌జిపిటీ 5ను ఇటీవల పరిచయం చేసింది. ఈ సందర్భంగా ఓపెన్ ఏఐ సీఈవో శామ్ ఆల్టమన్ మాట్లాడుతూ చాట్‌జిపిటిని మార్కెట్‌లలో రెండో స్థానంలో ఉన్న భారత్ త్వరలోనే అతిపెద్ద మార్కెట్‌గా అవతరించే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు నిపుణులు ,డెవలపర్లు క్రియేటర్లు, సంస్థలకు చెందిన లక్షలాది మంది యూజర్లతో వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఓపెన్ ఏఐ ఇప్పటివరనకు తయారు చేసిన అత్యంత శక్తివంతమైన మేడల్‌గా దీన్ని పేర్కొంది.




# 1జిబి ప్లాన్‌కు మంగళం!

**హైదరాబాద్,ఆగస్టు19, ప్రభాతవార్త:** ప్రముఖ టెలికాం సంస్థ ఎయిర్టెల్ కూడా వినియోగదారులకు షాకిచ్చింది. ఎంట్రీలెవల్ ప్రీపెయిడ్ ప్లాన్ రూ.249కు మంగళం పాడేసింది. బుధవారం (ఆగస్టు 20) నుంచి ఈ ప్రీపెయిడ్ ప్లాన్ యూజర్లకు అందుబాటులో ఉండదు.

1జీబీ డేటా ప్లాన్ను జియో తొలగించిన కొన్ని గంటల్లోనే ఎయిర్టెల్ నుంచి ఈ నిర్ణయం వెలువడింది. వొడాఫోన్ ఐడియా నుంచి ఇదే తరహా నిర్ణయం వెలువడే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. 24 రోజులకు 1 జీబీ డేటా, అపరిమిత కాల్స్తో ప్రస్తుతం ఎయిర్టెల్ ఈ ప్యాక్ అందిస్తోంది. ఇకపై ప్రతి యూజర్ కనీస రీఛార్జి రూ.319 చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ప్యాక్ నెలరోజుల వ్యాలిడిటీతో వస్తోంది.

ప్రస్తుతం వొడాఫోన్ ఐడియా రూ.299కు 1జీబీ/డే ప్లాన్ను అందిస్తోంది. తొలుత జియో..: 28 రోజులకు రోజుకు 1 జీబీ డేటా అందించే ప్లాన్ ను జియో నిలిపివేసింది. ఇకపై రోజుకు 15 జీబీ ప్లాన్లే ఆప్షన్గా అందుబాటులో ఉంటాయి. ఇప్పటికే ఈ మార్పు అమల్లోకి వచ్చింది. జియో వెబ్సైట్లో 1జీబీ ఎంట్రీ లెవల్ ప్లాన్ కనుమరుగైంది. ప్రస్తుతం 28 రోజులకు రూ.299తో 1.5 జీబీ/డే, రూ.349తో 2 జీబీ/డే ప్లాన్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. తిళిశిగీ పెంచుకునేందుకే ఎంట్రీ లెవల్ ప్లాన్లు సవరించడం వల్ల యూజర్లు కనీసం రోజుకు 1.5జీబీ అందించే ప్లాన్కు మారాల్సి ఉంటుంది. దీంతో యూజర్ నుంచి వచ్చే సగటు ఆదాయాలు (తిళిశిగీ) ఆ మేర పెరగనున్నాయి. జియో యూజర్లలో 20 25 శాతం మంది 1జీబీ ప్లాన్ వాడే వాళ్లుంటారని అంచనా ఎయిర్టెల్ యూజర్లలో 1820 శాతం మంది ఎంట్రీ లెవల్ ప్లాన్ యూజర్లు ఉంటారు. ఈ ప్లాన్ల తొలగింపు వల్ల ఆయా టెలికాం సంస్థల ఆదాయాలు 47 శాతం, సగటు ఆదాయం రూ.1013 మేర పెరుగుతుందని బ్రోకరేజీ సంస్థలు అంచనా.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.